ఆదివారం
నీకు అండగా ఉన్నా
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

10-9-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 223 పేజీలు: 10+4 వెల: 6.50

సికింద్రాబాద్ నుంచి మరో వందేభారత్ రైలు 2లో

వినాయక నిమజ్జనంలో అపశ్రుతి: ఇద్దరుమృతి 3లో




# భారీ వర్షసూచన

## 47కు పెరిగిన వరద మృతులు

## 3.5 లక్షల హెక్టార్లలో పంట నష్టం

**విజయవాడ సెప్టెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రమంతటిని వర్షాలు వెన్నంటుతున్నాయి. భారీ వానలు జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. మరో పక్క బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడినట్లు వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం అది పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కళింగపట్నానికి 240 కిలోమీటర్లు, గోపాలపూర్‌కు 180 కి.మీ. పారదీప్ కు 190కిమీ దిఘాకు 350 కి.మీ.దూరంలో కేంద్రీకృతమైఉంది. ఈరోజు ఉదయం ఇది ఒడిశా, పశ్చిమ బంగ తీరాల్లో తీవ్ర వాయుగుండంగా బలపడింది.. అనంతరం పశ్చిమ, వాయువ్య దిశగా ప్రయాణిస్తూ మధ్యాహ్నానికి ఒడిశాలోని పూరీ సమీపంలో తీరం దాటే అవకాశముందని వాతావరణ శాఖ ప్రకటించింది. రెండు రోజుల్లో ఒడిశా, చత్తీస్‌గడ్ వైపు ప్రయాణించనుంది. దీని ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో కొస్తా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం ముఖ్య అధికారిణి స్టెల్లా తెలిపారు. సోమవారం శ్రీకాకుళం, విజయ >>2

# నేనున్నది ప్రజలకోసమే



**● ప్రాణాలకోసం భయపడే ప్రసక్తి లేదు ● బురదజల్లేవారు జనంలోకి వస్తే కష్టాలు తెలుస్తాయి ● గత ప్రభుత్వ పాపాలు ప్రజలకు శాపాలుగా మారాయి ● వరద ప్రాంతాల్లో కొనసాగిన సిఎం చంద్రబాబు పర్యటన**

**విజయవాడ సెప్టెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల కోసం నా జీవితాన్ని అంకితం చేస్తాను, ప్రాణాలకు భయపడనంటూ సిఎం చంద్రబాబు ఉద్వేగభరితంగా మాట్లాడారు. కచ్చితంగా గత సెప్టెంబరు 9న తనను ఏ ఆధారాలు లేకుండా అక్రమ కేసులో ఇరికించి అరెస్ చేసారన్నారు. ఆ రోజు ప్రజలంతా తన వెంటనే మన, తన అనేది లేకుండా నడిచారన్నారు. అప్పటి ప్రభుత్వ ఘాతుక చర్యను ఖండించారన్నారు. వారిని ఎప్పటికి మరిచిపోను. నాకు జరిగిన అన్యాయానికి చలించారు. మౌనంగానే నియంతలను గద్దెదించారన్నారు. ఆ రోజు ఈ రోజున బస్సులోనే ఉన్నానన్నారు. సోమవారం మీడియా సమావేశంలో తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సిఎం చంద్రబాబునాయుడు సుడిగాలి పర్యటన కొనసాగుతుంది. వెళ్లేందుకు పూర్తి స్థాయి అవకాశాలు లేని ముంపు ప్రాంతాలకు చంద్రబాబు వెళ్లి బాధితులకు సహాయక చర్యలపై భరోసా ఇస్తున్నారు. వారి సమస్యలు తెలుసుకుని అప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. గత ప్రభుత్వ పాపాలు ఇప్పుడు శాపాలుగా మారాయన్నారు. బుడమేరు నీరు కొల్లేరు వెళ్లకుండా అడ్డుకున్నారన్నారు. ఏటిని కబ్జా చేసి భవనాలు నిర్మాణానికి అప్పటి పాలక పార్టీ నేతలు ప్రయత్నించారన్నారు. ఇప్పుడు ఈ రోజు 9వ రోజున ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. వరద సహాయకచర్యలను పరిశీలించారు. అక్కడ చేపడుతున్న సహాయక చర్యలు పరిశీలించారు.

ఈ క్రమంలోనే మీడియాతో మాట్లాడారు. బెంగళూరులో కూర్చుని ఇక్కడి పరిస్థితులపై బురద జల్లుతున్నారు. ఆపద వస్తే ప్రజల మధ్యకు రారు, మాపై విమర్శలు చేస్తారన్నారు. వరద ప్రాంతాల్లో తిరిగితే ప్రజల కష్టాలు తెలుస్తాయి. రూ.10.50 లక్షల కోట్లు అప్పులు చేసి జగన్ గద్దె దిగాడు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. అయినా ప్రకృతి విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కొంటున్నామన్నారు. అంతకు ముందు భారీ వర్షాలు ఉన్న ఉత్తరాంధ్ర గోదావరి జిల్లాల్లో పరిస్థితులపై కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సిఎం చంద్రబాబు నాయుడు ఏజెన్సీ ప్రాంతాల్లో భారీవర్షాలు వరదలపై మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. బుడమేరు వరద నీటి ప్రభావం కొంత మేరకు తగ్గింది.

ఈ రోజు సాయంత్రానికి దాదాపు అన్ని ప్రాంతాలు నీటి నుంచి బయట పడతాయి, వాహనాలు వ్యక్తులు వెళ్లలేని ప్రాంతాల్లో డ్రోన్స్‌ను ఉపయోగించండని ఆదేశించారు. విజయవాడలో కొన్ని ఇళ్లు మినహా విద్యుత్ పునరుద్ధరణ పూర్తి అయ్యిందని అధికారులు ఆయనకు తెలి >>2

## వరదనష్టం అంచనాకు ప్రత్యేక బృందాలు

### ప్రత్యేక యాప్ కూడా ఏర్పాటు

### -మంత్రి కొలను పార్థసారథి



**విజయవాడ సెప్టెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** వరదల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవలంభిస్తున్న విధానాలు, వ్యవహరిస్తున్న తీరును ప్రశంసిస్తూ జాతీయస్థాయిలో చర్చ జరుగుతోందని రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. సోమవారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కలెక్టరేట్ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ గత 9 రోజులుగా విజయవాడ చరిత్రలో ఎన్నడూ చూడని ఉపద్రవం ముంచుకొచ్చిందన్నారు. ప్రకాశం బ్యారేజీ నిర్మాణం తర్వాత రికార్డు స్థాయిలో వరదలు రావడం జరిగిందని, ఇలాంటి విపత్కర పరిస్థితు >>2



## 'ప్రకాశం'గేట్ల ధ్వంసం కేసు

# ఇద్దరి అరెస్టు

### ఒకరు తలశిల రాఘురామకు బంధువు

### 14 రోజులు రిమాండ్

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 9,ప్రభాతవార్త:** ప్రకాశం బ్యారేజీకి చెందిన గేట్లను పడవలు ఢీ కొట్టి ధ్వంసం చేసిన ఘటనపై విజయవాడ, ఒన్‌టౌన్ పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గొల్లపూడికి చెందిన వక్కలగడ్డ ఉషాద్రి, సూరయ్యపాలెంకు చెందిన కోమటిరెడ్డి రామ్మోహన్‌లను అరెస్ట్ చేశారు. ఈ నెల 1న ప్రకాశం బ్యారేజీ కౌంటర్ వెయిట్లను 4 పడవలు ఢీ కొట్టిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ ఘటనలో 67,69,70 గేట్ల వద్ద సుమారు 17 టన్నుల కౌంటర్ వెయిట్లు ధ్వంసమయ్యాయి. పడవలు కొట్టుకురావడంలో యజమానుల నిర్లక్ష్యం ఉందని, పడవలకు వైఎస్సార్సీ రంగులుండటంతో, దీనిలో ఏదైనా కుట్ర దాగి ఉందా అనే అనుమానంతో ఈ ఘటనపై విచారణ జరపాలని కోరుతూ ఇరిగేషన్ అధికారులు ఒన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో భాగంగా ఒన్‌టౌన్ సిఐ గురుప్రకాష్ గొల్లపూడికి చెందిన వి.ఉషాద్రి, సూరయ్యపాలెంకు చెందిన కోమటిరెడ్డి రామ్మోహనరావులను అరెస్ట్ చేశారు. మొదటి నిందితుడైన ఉషాద్రి క్రేన్‌లను ఆపరేట్ చేయడంతో పాటు బోట్లను కూడ తిప్పుతాడని దర్యాప్తులో వెల్లడైంది. ఇక రెండవ నిందితుడైన కోమటి రామ్మోహనరావు వైఎస్సార్సీ నాయకుడు తలశిల రఘురాంకు బంధువు అవుతాడని, ఇతనికి సదరు బోట్లలో పార్ట్‌నర్ షిప్ ఉందని, ఇసుక ర్యాంపు కూడ ఉందని, వైఎస్సార్సీ పార్టీకి చెందినవాడని తేలింది. వీరిద్దరిని అరెస్ట్ చేసి సోమవారం విజయవాడ కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి వీరిద్దరికి 14 రోజుల పాటు రిమాందును విధించారు. దర్యాప్తు నిమిత్తం వీరిని కస్టడీకి కోరే అవకాశం ఉందని సమాచారం.

**బ్యారేజీ వద్ద పూర్తి కావొచ్చిన మరమ్మత్తులు**

ప్రకాశంబ్యారేజీ వద్ద గేట్ల మరమ్మతు పనులు చివరి దశకు చేరుకున్నాయి. నేటికి సాయంత్రానికి ఈ పనులు దాదాపు పూర్తి కావొచ్చని అధికారులు తెలిపారు. చిన్నపాటి పనులు తప్ప అన్ని పనులు పూర్తయయ్యాని అధికారులు తెలిపారు. ఈ పనులు నాలుగు రోజులుగా ఇంజినీర్లు యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నారు. ఇటీవల బ్యారేజీని బోట్లు ఢీకొట్టడంతో 3 గేట్ల వద్ద కౌంటర్ వెయిట్లు దెబ్బతిన్నాయి. ఇప్పటికే 67,69 గేట్లకు కౌంటర్ వెయిట్లను ఏర్పాటు చేశారు. 67,69 కౌంటర్ వెయిట్లలో కాంక్రీట్ నింపే పనులు 90 శాతం పూర్తయ్యాయి. 70వ గేటు వద్ద దెబ్బతిన్న కౌంటర్ వెయిట్‌ను సిబ్బంది తొలగిస్తున్నారు. కాసేపట్లో భారీ క్రేన్లతో దీన్ని తొలగించనున్నారు. కొత్త కౌంటర్ వెయిట్ 17 టన్నుల బరువు వచ్చేట్టు కాంక్రీట్‌తో నింపనున్నారు. సోమవారం సాయంత్రానికి మూడు గేట్ల మరమ్మతులు పూర్తి చేసేలా అధి కారులు శ్రమిస్తున్నారు.

**దర్యాప్తు ముమ్మరం: మంత్రి నిమ్మల రామానాయుడు**

ప్రకాశం బ్యారేజీని అయిదు పడవలు ఢీకొన్న ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోందని అందరికీ అన్నంపెట్టే అన్నదాతలకు నష్టం చేకూర్చడానికి ప్రయత్నించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హెచ్చరించారు. సోమవారం మంత్రి ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లో మీడియాతో మాట్లాడారు. 1854 నుంచి 1952 వరకు దాదాపు సంవత్సరాలపాటు ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాలకు సేవలందించిందని 1952లో వచ్చిన వరద >>2



సోమవారం ఏలేరు ముంపు ప్రభావిత ప్రాంతాల బాధితులతో మాట్లాడుతున్న డి.సిఎం పవన్ కల్యాణ్

## సురక్షిత ప్రాంతాలకు ఏలేరు ముంపువాసులు

### బాధితులతో మాట్లాడిన డి. సిఎం పవన్ కల్యాణ్

### అందరినీ ఆదుకుంటామని హామీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** సోమవారం మధ్యాహ్నం కాకినాడ జిల్లాలోని ఏలేరు రిజర్వాయర్ వరద ప్రాంతాల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటించారు. పిఠాపురం నియోజక వర్గం గొల్లప్రోలులోని జగనన్న కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై ఎప్పటికప్పుడు కాకినాడ కలెక్టర్ షణ్మోహన్ సగిలితో మాట్లాడుతూనే ఉన్నానని, ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సుద్ధగడ్డ వాగు సమస్యకు ఇక్కడి ఎమ్మెల్యేగా పూర్తిస్థాయి పరిష్కారం చూపుతానని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం జగనన్న కాలనీలు పేరుతో చేసిన తప్పులకు ప్రజలు నష్టపోయారని, ఆ తప్పులను కూటమి ప్రభుత్వంలో మేము సరిచేయాల్సిన అవసరం ఏర్పడిందని చెప్పారు. >>2

## జగన్ పాస్‌పోర్టు కేసులో తీర్పు రిజర్వు

**విజయవాడ,సెప్టెంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి, వైకాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి పాస్‌పోర్టు కేసులో తీర్పును ఏపీ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఈ నెల11వ తేదిన హైకోర్టు తీర్పును వెలువరించనున్నది, సార్వత్రిక ఎన్నికల్లో జగన్ అధికారం కోల్పోవడంతో ఆయన డిప్లొమేటిక్ పాస్‌పోర్టు రద్దయింది. దీంతో ఆయన జనరల్ పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేసుకున్నారు. కోర్టు నుంచి ఎన్‌వోసీ కావాలని పాస్‌పోర్టు కార్యాలయం అడిగింది. దీంతో జగన్ విజయవాడ ప్రజాప్రతినిధు కోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. ఏడాదికి పాస్‌పోర్టు ఇవ్వాలని ప్రజాప్రతినిధుల కోర్టు ఆదేశాలు జారీ చేసింది. తనకు అయిదేళ్ళపాస్‌పోర్టు కావాలంటూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ విచారణ జరిపిన న్యాయస్దానం సుదీర్ఘవాదనలు విన్న అనంతరం తీర్పును వాయిదా వేసింది.

## జీఎస్టీ సమావేశంలో 8 ప్రతిపాదనలు

**విజయవాడ.సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ నేతృత్వంలో 54వ జీఎస్టీ మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొని 8 అంశాలపై ప్రతిపాదనలు చేసారు. పేదలకు, కీలక రంగాలకు ఊరటనిచ్చేలా జీఎస్టీ వెసులుబాటు కోరుతూ ప్రతిపాదనలు చేసారు. ఏపీకి ప్రయోజనం కలిగే విధంగా కొన్ని అంశాలపై జీఎస్టీ మినహాయింపు కోరారు. వచ్చే జీఎస్టీ సమావేశం ఏపీలో పెట్టాలని నిర్వహకులకు పయ్యావుల ఆహ్వానించారు. జౌట్ సోర్సింగ్ ఉద్యోగుల కార్పోరేషన్ సేవలకు జీఎస్టీ మినహాయింపు కల్పించాలని విజ్ఞప్తి చేసారు.



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయిన అబూదాబి యువరాజు

# బంధం బలోపేతం

### అబుదాబి యువరాజుతో ప్రధాని మోడీ భేటీ

### పరస్పర సహకారంపై విస్తృత చర్చలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ప్రధాని నరేంద్రమోడీ మూడోసారి పాలన పగ్గాలుచేపట్టినతర్వాత మొట్టమొదటిసారిగా అబూదాబి యువరాజు భారత పర్యటనకు వచ్చారు, రెండుదేశాలమధ్య ఉన్న వ్యూహాత్మకసంబంధాలను మరింతగా బలోపేతం చేసుకునేందుకుగాను ఈపర్యటన చేస్తున్నారు. ముందురోజే ఢిల్లీకిచేరుకున్న అబూదాబి యువరాజు షేక్ ఖాలేద్ బియన్ మహ్మద్ బిన్ జాయేద్ అల్‌నహ్యాన్‌కు కేంద్ర మంత్రి పియూష్‌గోయల్, విదేశాంగశాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్‌లు సాదర స్వాగతం పలికారు. అలాగే హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని నరేంద్రమోడీ యువరాజుతో భేటీ అయ్యారు. ఆత్మీయ ఆలింగనంతో ప్రధాని యువరాజుకు స్వాగతం పలికారు. వీరిరువురిమధ్య జరిగిన చర్చల్లో అనేక ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలు, వాణిజ్యప్రతిపాదనలు చర్చకువచ్చాయి. భారత్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో ఉన్న ద్వైపాక్షిక సంబంధాలు, విభిన్న రంగాల్లో రెండుదేశాలమధ్య పరస్పర సహకారం అన్న అంశాలుఏ చర్చకువచ్చాయి.

ప్రధాని మోడీ 2015 ఆగస్టులో యుఎఇ పర్యటనకువెళ్లారు. రెండుదేశాలమధ్య అప్పటి నుంచి సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం విస్తృతంగా పెరిగింది. రెండుదేశాలు కూడా 2022 ఫిబ్రవరిలో సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందంపై సంతకాలుచేసాయి. అలాగే స్థానిక కరెన్సీ సెటిల్‌మెంట్ వ్యవస్థపైనా 2023 జులైలో ఒప్పందం జరిగింది. యునైటడ్ అరబ్ ఎమిరేట్స్ దిర్హాంతో పాటు భారతరూపాయి చెలామణిని కూడా అనుమతించారు. రెండుదేశాలమధ్య వాణిజ్య పరంగా చూస్తే 85 బిలియన్ డాలర్లమేర జరుగుతున్నట్లు విదేశాంగప్రతినిధి జైస్వాల్ ప్రక >>2

# బుడమేరు ప్రాంతాల్లో రెడ్ అలర్ట్

**విజయవాడ సెప్టెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎగువ ప్రాంతాల్లో వాతావరణ ప్రభావంతో వర్షాలు అధికంగా పడుతున్న నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా మైలవరం, నూజివీడు ప్రాంతాల్లో కొన్ని వాగులకు వరద నీరు పెరుగుతుంది. అయితే ఈ నీరు బుడమేరులో కలిసే అవకాశంఉన్నందున ఆ యేరు పరివాహక ప్రాంతాల్లోని లోతట్టు ప్రదేశాల్లో నివసిస్తున్న ప్రజలు వెంటనే సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం ఉదయం ఆదేశాలు జారీ చేశారు. పరివాహక ప్రాంతంలో నిరంతరం భారీ వర్షాలు కురుస్తున్నాయన్నారు. దీంతో బుడమేరుకు ఏ క్షణమైనా ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందనిచెప్పారు. గుణదల, సింగ్‌నగర్ పరిసర ప్రాంతాల ప్రజలందరై వెంటనే సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలని ధ్యానచంద్ర ఆదేశించారు. ఈ ప్రాంతాల్లో పునారవాస కేంద్రాలకు బాధితులను తరలించేందుకువీలుగా సహాయక సిబ్బందిని అధికార యంత్రాంగం సంసిద్ధం చేసింది.

**బుడమేరు కుట్రకోణంపై దర్యాప్తు: మంత్రి కొల్లు రవీంద్ర**

ఎపి ప్రజలకు 2024 సెప్టెంబరు 9 నిజమైన దీపావళి అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కలెక్టరేట్‌లో సోమవారం మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడారు. గత ఏడాది ఇదే సెప్టెంబరు 9 సమయానికి చంద్రబాబును జైల్లో పెట్టి ఇబ్బందులకు గురి చేశారు. కానీ ప్రజలు పట్టిన బ్రహ్మరథంతో నేడు వారి కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. పండగ రోజుల్లో కూడా రాష్ట్ర ప్రజల కోసం పరితపిస్తున్న వ్యక్తి సిఎం చంద్రబాబు. 9 రోజులుగా విజయవాడలోనే ప్రభుత్వ యంత్రాంగం. యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే విజయవాడలో ప్రస్తుత పరిస్థితులు, బ్యారేజీని డ్యామేజ్ చేయాలని చూశారు. దీనిపై సమగ్ర >>2



వలసగడ్డ వాగువద్ద కొటుకోనిపోయిన రోడ్డు

# పొంగిపొర్లుతున్న ఎగువ ప్రాజెక్టులు

### గేట్లు ఎత్తడంతో చింతూరు వద్ద శబరి ఉగ్రరూపం

### వాయుగుండం అల్లూరి జిల్లాకు గండం

### విరిగిపడ్డ కొండచరియలు-మునిగిన జాతీయ రహదారులు

### ఒకరు మృతి-ముగ్గురికిగాయాలు-జనజీవనం అతలాకుతలం

**చింతూరు సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** తుఫాను ప్రభావంతో ఛత్తీస్‌ఘడ్ -ఒరిస్సాతో పాటు అల్లూరి జిల్లాలో గత 36 గంటలుగా కుంభ వృష్టి కురుస్తోంది. వర్షం ధాటికి చింతూరు వద్ద శబరి నది ఉగ్రరూపం దాల్చి లోతట్టు ప్రాంతాలను ముంచెత్తింది. భద్రాచలం-విశాఖ రహదారిపై మొత్తం 12 చోట్ల ఘాట్ రోడ్డుపై కొండచరియలు విరిగిపడి రహదారి సౌకర్యం లేకుండా పోయింది. అనేక చోట్ల రోడ్లు తెగిపోయి రకపోకలు నిలిచిపోయాయి. అల్లూరి జిల్లా డొంకరాయి డ్యాంకు ప్రధాన నీటి వనరు అయిన వలసగడ్డ వాగుకు ఆదివారం అర్ధరాత్రి నుండి రికార్డు సాయిలో వరదరావటంతో వంతెన పైనుండి డొంకరాయి డ్యామ్‌లోకి భారీ వృక్షాలు కొట్టుకొచ్చాయి. వంతెన అప్రోచ్ కొట్టుకోనిపోయింది. డొంకరాయి నుంచి సీలేరుకు రహదారి సౌకర్యం లేకుండా పోయింది. డొంకరాయి డ్యామ్ నుండి 7గేట్లను ఎత్తి 110000క్యూసెక్కుల వరద నీటిని సీలేరు నదిలోకి విడుదల చేయటంతో శబరినది చింతూరు వద్ద ఉగ్రరూపం దాల్చింది. 1986లో మాత్రమే ఇటువంటి పరిస్థితి వచ్చిందని, తాజా వరదలతో మోతుగూడెం-పొల్లూరు మధ్య రహదారి మునిగిపోయింది. సీలేరు నది ప్రవాహవేగాన్ని, చింతూరు వద్ద శబరి నది వేగాన్ని చూస్తె వోళ్లు జలదరించేలా ఉంది పరిస్థితి. చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం సోమవారం ఉదయం 29 అడుగులు ఉండగా సాయంత్రానికి 40అడుగులు దాటింది అంటె పరిస్థితి ఎంత భయానకంగా ఉందో అర్ధం చేసుకోవచ్చు.

ఎపి నుంచి ఒరిస్సాలను కలిపే జాతీయ రహదారి యన్.హెచ్.326 నీటమునిగిపోయింది. చింతూరు మండలం చట్టి, వీరాపురం వద్ద జాతీయ రహదారి యన్.హెచ్.30 వరద నీటిలో మునిగి పోయింది. వేలాది ఎకరాల్లో వరినాట్లు మునిగిపోయాయి. ఒరిస్సాలోని శబరి నది ఎగువ ప్రాంతాల్లో ఉన్న అన్ని ప్రాజెక్టులు నిండుకుండలా మారటంతో గేట్లను ఎత్తి వరదనీటిని దిగువకు >>2


సోమవారం ముంబయిలో గణేశ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, సిఎం ఫడ్నవిస్ తదితరులు

# సికింద్రాబాద్ నుంచి మరో వందే భారత్ రైలు

## 15న లాంఛనంగా ప్రారంభించనున్న ప్రధాని మోదీ

**హైదరాబాద్ (తార్నాక), సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** భారతీయ రైల్వేలు ప్రవేశపెట్టిన వందే భారత్ రైళ్లకు ప్రయాణికుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. ఈ నేపథ్యంలో రైల్వే శాఖ కొత్తగా మరికొన్ని రూట్లలో వందే భారత్ రైళ్లను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకోస్తోంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో పలు వందేభారత్ రైళ్లు నడుస్తున్న సంగతి తెలిసిందే. సికింద్రాబాద్-తిరుపతి, సికింద్రాబాద్-విశాఖపట్నం, విజయవాడ-చెన్నై, కాచిగూడ-బెంగళూరు మధ్య ఈ రైళ్లు ప్రయాణి స్తున్నాయి. ఇప్పుడు మరో వందే భారత్ రైలు అందుబాటులోకి రానుంది. సికింద్రాబాద్ నుంచి మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు కొత్తగా వందేభారత్ రైలు నడవనుంది. ఈ రెండు నగరాల మధ్య 578 కి.మీ దూరం ఉండగా కేవలం 7 గంటల 20 నిమిషాలల్లోనే గమ్యస్థానాలకు చేర్చనుంది. ఈ రైలు ఉదయం 5గంటలకు నాగ్‌పూర్ నుంచి బయలు దేరి అదే రోజు మధ్నాహ్నం 12.15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరగి మధ్నాహ్నం ఒంటి గంటకు సికింద్రాబాద్ నుంచి బయలు దేరి రాత్రి 8.20 గంటలకు గమ్యస్థానానికి చేరుకుంటుంది. ఈ రైలు సేవాగ్రామ్, చంద్రాపూర్, రామ గుండం, కాజీపేట్ స్టేషన్లలో మాత్రమే ఆగనుం దని అధికారులు వెల్లడించారు. ఈ రైలును సెప్టెంబర్ 15న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించనున్నారు.ఇప్పటికే నాగ్‌పూర్ నుంచి రెండు వందేభారత్ రైళ్లు నడుస్తుండగా ఇప్పుడు నాగ్‌పూర్....సికింద్రాబాద్ రైలుతో పాటు నాగ్‌పూర్....పూణె రైలు కూడా సెప్టెంబర్‌న ప్రారంభం కానుంది.

## మహిళలు ఇంటికేపరిమితం కావాలని భావించే ఆర్ఎస్ఎస్

### టెక్సాస్ వర్సిటీ సదస్సులో రాహుల్ గాంధీ

**డల్లాస్(యుస్), సెప్టెంబరు 9:** బిజెపి సైద్ధాంతిక గురువు ఆర్ఎస్ఎస్ నిరంతరం మహిళలు ఇంట్లోనే ఉండాలని భావించే ఛాందసవాద సంస్థగా కొనసాగుతోందని, బిజెపికి కూడా అందుకు తీసిపోలేదని లోక్‌సభలో ఇండియా కూటమి నాయకుడు రాహుల్ గాంధీ సంచలన వాఖ్యలుచేసారు. అమెరికా పర్యటనలోభాగంగా డల్లాస్‌లో జరిగిన బహిరంగ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌తో పాటు విభిన్న అంశాలన్నింటిపైనా రాహుల్ తనప్రసంగంలో ప్రస్తావించారు. టెక్సాస్ యూనివర్సిటీలో భారత సంతతికి చెందిన ప్రజానీకంనుద్దేశించి ఆయన ప్రసంగించారు. తన ప్రసంగంలో రాహుల్ ఆర్ఎస్ఎస్‌పై ప్రత్యేకప్రస్తావన తెచ్చారు. ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ భారత్ ఒక ఆలో చనగా భావిస్తుందని, కాంగ్రెస్ బహుళ ఆలోచనల సమాహారంగా ఉంటుందని అందువల్లనే రెండింటిమధ్య భావసారూప్యత వీలుపడదని అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు వెలువడినతర్వాత బిజెపి అంటే భయం తొలగిపోయిందని ఫలితాల మరునిమిషంలోనే బిజెపి అంటే ఎవ్వరూ భయపడిన స్థితికి వచ్చారని ఆయన అన్నారు. బిజెపి అన్నా ప్రధానిమోడీ అన్నా ఎవ్వరూ భయపడే పరిస్థితి లేదని అన్నారు.ఇండియా కూటమి భారీ విజయం సాధించిందని, కేవలం రాహుల్ గాంధీనో లేక కాంగ్రెస్ పార్టీఓసాధించలేదని, భారత ప్రజలు రాజ్యాంగంపై దాడిచేయడాన్ని అంగీకరించలేదని అన్నారు. విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖీలోకూడా రాహుల్ తన అభిప్రాయాలు నిష్కర్షగా చెప్పారు.

## ప్రత్యేక బృందాలు

>> లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలోని ప్రభుత్వం ధీటుగా ఎదుర్కోంటోంద న్నారు. ఈ ఉపద్రవాన్ని ఎదుర్కోవడంలో వయసు, ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా బస్సులోనే ఉంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపిస్తున్న చొరవ, కృషి, పనితీరు భవిష్యత్ తరాలకు, నాలాంటి ప్రజాప్రతినిధులకు ఆదర్శమని కొనియాడారు. వరదల నేపథ్యంలో ఐఎఎస్ అధికారులు, ఉన్నతాధికారులు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు అధికార పార్టీ యంత్రాంగం, సచివాలయ సిబ్బంది ఇలా ప్రతి ఒక్కరూ నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్య పరిష్కారం దిశగా పాటుపడుతున్నారు.

## ముంపువాసులు

>>గొల్ల ప్రోలులోని జగనన్న కాలనీ స్థలాన్ని లోతట్టు ప్రాంతంలో కొనేశారు. రూ.30 లక్షలకు ఎకరా భూమి మార్కెట్ ధరను రూ.60 లక్షలు చెల్లించి కొన్నారని విమర్శించారు. ఏలేరు రిజర్వాయర్ వరద పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్షించి తగు సూచనలు ఇస్తున్నామని ప్రజల బాధలు వెతలు స్వయంగా పరిశీలించేందుకే ఈ రోజు ఆరోగ్యం సరిగా లేకపోయినా క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చానని పవన్ కల్యాణ్ తెలిపారు. గత ప్రభుత్వంలో పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి వచ్చిందని కష్టాల్లో ఉన్న పంచాయతీలను ఆదుకోవడం బాధ్యతగా తీసుకున్నానన్నారు. బుడమేరుకు సంబంధించిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా వంటి వ్యవస్థ కంటే ముందుగా ఆక్రమణలు చేసిన వారితో మాట్లాడాలని బుడమేరు ఆక్రమణలు చాలా మంది తెలిసో తెలియకో చేసిన వారు ఉన్నారు. ఆక్రమణ స్థలం అని తెలియక కొన్నవారు కూడా ఉన్నారు. ముందుగా ఆక్రమణలు గుర్తించి అందరితో కలిసి కూర్చుని మాట్లాడి చర్యలు తీసుకుంటే మంచిది అన్నది నా వ్యకిగత అభిప్రాయమన్నారు.

## బంధం బలోపేతం

>> టించారు. యుఎఇలో భారత సంతతికి చెందిన ప్రజలు కూడా 3.5 మిలియన్లమంది ఉన్నారు. జి20 భారత్ అధ్యక్షతన జరిగిన సద స్సుకు యుఎఇని విశిష్ట అతిథిగా ఆహ్వానించారు. 2023 ఫిబ్రవరిలో భారత్,యుఎఇ, ఫ్రాన్స్ (యుఎఫ్ఐ) త్రైపాక్షిక కూటమి లాంఛనంగా ప్రారంభించారు. భారత్ క్రియాశీలక మద్దతుతో యుఎఇ షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్‌లో చేరింది. అలాగే బ్రిక్స్ కూటమిలో కూడా సభ్య దేశంగా గత ఏడాదిజనవరిలో భారత్ మద్దతుతోనే చేరింది. గడచిన కొన్నేళ్లుగా రెండుదేశాలమధ్య రక్షణరంగ సహకారం కూడాభారీగా పెరిగింది. భారత్ యుఎఇల సైనిక కసరత్తులు రాజస్థాన్‌లో డిజర్ట్ సైక్లోన్‌పేరిట ఈ ఏడాది జనవరిలో నిర్వహించారు.

## భారీ వర్షసూచన

>> నగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురవొచ్చని హెచ్చరించారు. అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. సముద్రం మారిందని, గంటకు గరిష్టంగా 70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం ముఖ్య అధికారి కెవిఎస్ శ్రీనివాస్ తెలిపారు. గురువారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. కళింగపట్నం, విశాఖపట్నం, గంగవరం, కాకినాడ పోర్టుల్లోమూడో నంబరు హెచ్చరికలు, మచిలీపట్నం, నిజాంపట్నం, కృష్ణపట్నం పోర్టుల్లో ఒకటో నంబరు హెచ్చరికలు జారీ చేశారు.మరో పక్క ఎన్టీఆర్,కృష్ణాజిల్లాల్లో మున్నేరు.ఇతర వాగులు,వంకల వరద తగ్గుముఖం పట్టాయి.దీంతో ఇప్పుడిప్పుడే పంటల పొలాల్లో నీరు తీస్తుంది.వీధుల్లో బురదను శుభ్రం చేసుకుంటున్నారు.మాగాణితో సహా నీటి మునిగిపలు పైర్లు కుళ్లిపోయిన పరిస్థితులున్నాయి.చెరువులు నిండా నీటితో సిరంగా ఉన్నాయి.పలు రోడ్లపై గండ్లు,గతుకులు బయటపడుతున్నాయి,మరో పక్క ఇప్పటి వరకు భారీ వరదలకు 47 మంది మరణించినట్లు ప్రభుత్వ అధికార యంత్రాంగం ప్రకటించింది.వారిలో ఇద్దరు గల్లంతయ్యారు.ఒక్క ఆదివారమే మృతుల్లో 13మంది శవాలు లభ్యమయ్యాయి.ఒక్క విజయవాడలోను.నగర శివారుల్లో ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని ప్రాంతాల్లో 35 మంది మరణించారు.ఒక్కరు గల్లంతయ్యారు.పంట నష్టం ఇప్పటికే మాగాణి,ఇతర పైర్లు.,ఉద్యాన పంటలు కలిపి 3.25లక్షల హెకార్టులపై ఉందని అధికారులు చెబుతున్నారు.

**బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం కోస్తాంధ్రకు భారీ వర్ష సూచన**

వాయువ్య పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్రంగా బలపడిందని వాతావరణ శాఖ కేంద్రం అధికారులు తెలిపారు. ఇది ఉత్తర, వాయువ్య దిశగా గంటకు 6 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. ఒడిశాలోని పూరీకి 70 కిలోమీటర్లు, గోపాలపూర్‌కు 140 కిలోమీటర్లు కళింగపట్నం కు 240, దిఘాకు 290 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది వాయవ్య దిశగా ఈ మధ్యాహ్నానికి ఒడిశాలోని పూరీ సమీపంలో తీరం దాటే అవకాశముంది. రుతుపవన ద్రోణి బంగాళాఖాతంలో ఉన్న వాయుగుండం కేంద్రం వరకు కొనసాగుతోంది. ఈ ప్రభావంతో కోస్తాంధ్రలోని పలు జిల్లాల్లో నేడు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.


## వినాయక నిమజ్జనంలో అపశ్రుతి

### ఒకరు మృతి, మరొకరు గల్లంతు

**వాకాడు, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా వాకాడు మండలం తూపిలిపాలెం సముద్రంకి వినాయక నిమజ్జనానికి వచ్చిన నాయుడుపేట గ్రామానికిచెందిన ముగ్గురుయువకులు సముద్రంలో గల్లంతయ్యారు. పోలీసుల కథనం మేరకు సోమవారం నాయుడుపేట గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు వినాయక నిమజ్జనానికి వచ్చారు. ముగ్గురు కలిసి సముద్రంలో దిగడంతో ఫయాజ్ (22) అక్కడికక్కడే మృతి చెందాడు. మునిరాజ ఇప్పటివరకు కనిపించలేదు. మూడో యువకుడు గజ ఈతగాళ్ల సహాయంతో వెలికి తీశారు. వాకాడు ప్రభుత్వ ఆసుపత్రికి ఫయాజ్ మృతదేహాన్ని తరలిం చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగబాబు తెలిపారు.

## బుడమేరు ప్రాంతాల్లో రెడ్ అలర్ట్

>> విచారణ జరుగుతోంద. విజయవాడ కలెక్టరేట్లోనే ఉండి సీఎం సహాయక చర్యలు చేపడతుంటే విమర్శలు చేస్తున్నారు. ప్రజల కోసం ప్రతి నిమిషం కష్టపడుతున్నారు. ముంపు ప్రాంతాల్లో తాగునీరు, ఆహారం, పాలు మెడిసిన్స్ తదితర నిత్యావసరాలు సరఫరా జరుగుతున్నాయి. చంద్రబాబు తన ఇల్లు కాపాడుకోవడం కోసం ఇక్కడకు వచ్చారని విమర్శిస్తున్నారు. విజయవాడలో ప్రస్తుత పరిస్థితులకు గత ప్రభుత్వమే కారణం. బ్యారేజీని కూడా డ్యామేజీ చేయాలని చూశారు. దీని వెనుక ఎంతటి వారు ఉన్నా వదిలే ప్రసక్తి లేదన్నారు.


సోమవారం సిఎం చంద్రబాబుకు విరాళం చెక్కును అందిస్తున్న లలితా జ్యుయెలర్స్ అధినేత కిరణ్ కుమార్

## వరదబాధితులకు లలితా జ్యుయెలర్స్

# రూ. కోటి విరాళం

### సిఎం చంద్రబాబుకు చెక్‌ను అందించిన లలితా అధినేత కిరణ్ కుమార్

**విశాఖపట్నం, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో తీవ్రంగా నష్టపోయిన విజయవాడ ప్రజలకు అండగా నిలిచేందుకు లలితాజ్యుయెలర్స్ కోటి రూపాయలు చెక్కును సిఎం చంద్రబాబునాయుడికి సోమవారం అందజేసారు. ఈ మేరకు లలితా జ్యుయెలర్స్ అధినేత కిరణ్‌కుమార్ చంద్రబాబును సోమవారం విజయవాడ కలెక్టరేట్ వద్ద కలిసారు. ఈసందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రలో 24 షోరూమ్‌లు ఉన్నాయని తాను ఎప్పుడూ ఇటు వంటి వరదలు చూడలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఏపి సిఎం గత కొద్ది రోజులుగా కనీసం ఇంటికి వెళ్లకుండా కలెక్టర్ కార్యాలయంలోనే ఉండి సహాయ చర్యలలో పాల్గొనడం గొప్పవిషయ మని తెలిపారు. తొందరగా విజయవాడ కోలుకోవాలని ఆకాంక్షించారు.



సోమవారం వరద బాధితులకు కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బొండా ఉమా

## వరద బాధితులకు

# యుబిఐ ఆపన్నహస్తం

### పంపిణీ చేసిన ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బోండా ఉమా

**విజయవాడ, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** విజయవాడలో సంభవించిన వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆపన్నహస్తం అందించింది. విజయవాడ ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావుల చేతుల మీదుగా బాధితులకు కిట్లను పంపిణీ చేశారు. 5కెజీల బియ్యం, 2చీరెలు, రెండు పంచెలు, 1తువ్వాలు, 1 బెడ్‌షీట్, 1కెజీ పప్పు, 1కెజీ షుగర్, 1కెజీ ఉల్లి, 1కెజీ ఆయిల్, పసుపు, కారంలతో కూడిన 500 కిట్లను ఎంపి, ఎమ్మెల్యేలు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ హెడ్ సివిఎన్ భాస్కర్ రావు, ఇతర అధికారులు శారదా మూర్తి, ఎం.శ్రీధర్, హరీష్, ఐఎస్ఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## THE GOVERNMENT OF BODOLAND

Results of 09/09/2024
M.R.P. ₹.2/-

THE GOVERNMENT OF BODOLAND
Results of 09/09/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 253494
2nd Prize Rs.7000/- 14797
3rd Prize Rs.3500/-
21161 24829 34833 36265 41403
44109 50461 83479 84289 90974
4th Prize Rs.200/-
0125 0986 1080 3135 3704
4098 6186 6478 8498 9533
5th Prize Rs.100/-
0462 1418 2407 3017 4432
6043 6330 7552 7822 8298
6th Prize Rs.50/-
0111 1904 3944 5101 6721 8646
0249 2085 3974 5208 6984 8786
0409 2108 3979 5239 7137 8802
0475 2160 4043 5274 7189 8814
0519 2206 4047 5485 7201 8817
0534 2225 4176 5512 7303 8907
0555 2413 4184 5542 7324 9280
0615 2534 4200 5693 7358 9419
0639 2554 4397 5784 7438 9500
0889 2633 4708 6018 7522 9539
0994 2750 4754 6076 8008 9609
1205 2825 4759 6117 8051 9712
1208 2988 4782 6338 8252 9717
1226 3231 4868 6385 8323 9881
1591 3240 4873 6509 8379 9984
1818 3372 4908 6549 8452
1896 3742 5038 6586 8581

**SINGAM SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 574513
2nd Prize Rs.7000/- 66871
3rd Prize Rs.3500/-
16588 25171 36198 51504 52262
54855 80393 86109 86807 89648
4th Prize Rs.200/-
0465 1092 1277 1318 1691
2999 3851 4654 6881 7291
5th Prize Rs.100/-
0036 1307 1836 3102 3594
7323 7614 7937 8453 8996
6th Prize Rs.50/-
0074 2102 3376 5173 6708 8982
0356 2217 3420 5225 6716 9112
0557 2266 3482 5242 6797 9134
0678 2357 3534 5337 6855 9211
0764 2372 3566 5524 6883 9242
0842 2488 3758 5586 6901 9278
0886 2508 3882 5595 6973 9369
0970 2519 3994 5681 7014 9395
1029 2615 4143 5859 7025 9434
1055 2681 4181 5904 7453 9468
1071 2724 4193 6120 7676 9486
1131 2761 4291 6201 8112 9546
1312 2896 4439 6283 8323 9657
1359 3096 4560 6362 8384 9787
1851 3168 4566 6431 8462 9998
1956 3199 4573 6452 8584
1963 3319 4583 6587 8706

**ABBLE SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 645106
2nd Prize Rs.7000/- 55084
3rd Prize Rs.3500/-
00397 19927 33165 38504 41096
65314 67599 84905 96593 97079
4th Prize Rs.200/-
0155 0578 2289 4575 5768
6220 7240 8536 9406 9751
5th Prize Rs.100/-
0976 2347 2386 4450 4839
5338 7869 8687 8959 9378
6th Prize Rs.50/-
0015 1683 3670 4678 5885 7642
0178 1687 3701 4680 6069 7780
0246 1877 3720 4730 6303 8385
0256 1994 3745 4797 6725 8398
0319 2070 3755 4881 6803 8569
0738 2153 3825 5011 6806 8612
0765 2203 3858 5139 6851 8726
0853 2334 3985 5149 7024 8837
0921 2351 4048 5366 7108 9096
0978 2535 4115 5558 7146 9165
1259 2728 4196 5569 7215 9401
1312 2825 4463 5639 7320 9520
1431 3212 4482 5644 7328 9807
1547 3257 4554 5684 7430 9857
1573 3581 4588 5704 7584 9998
1619 3618 4634 5734 7627
1622 3624 4642 5859 7636

**NALLANERAM SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 844708
2nd Prize Rs.7000/- 90335
3rd Prize Rs.3500/-
01434 01523 10554 36745 52039
67906 70945 74542 90156 99316
4th Prize Rs.200/-
1814 2757 3154 3177 3189
3973 4155 5846 6918 9195
5th Prize Rs.100/-
1450 2095 5478 5553 6090
6828 7007 7485 8555 8838
6th Prize Rs.50/-
0177 1436 3060 5036 6501 7823
0517 1584 3097 5270 6605 7928
0528 1718 3178 5365 6705 8175
0586 1848 3545 5451 6805 8189
0705 1920 3550 5516 6825 8242
0765 2050 3622 5549 6831 8339
0787 2063 3648 5739 6959 8471
0831 2088 3851 5750 6964 8553
0993 2249 3891 5819 7073 8627
1065 2361 3947 5873 7106 8708
1073 2445 3986 5992 7125 8907
1231 2524 4077 6003 7208 8910
1244 2541 4511 6139 7269 9337
1313 2580 4824 6252 7313 9536
1339 2638 4880 6384 7404 9713
1348 2639 4919 6409 7606
1387 2958 4940 6493 7646

**KUIL SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 578052
2nd Prize Rs.7000/- 84222
3rd Prize Rs.3500/-
22311 31963 55022 64459 69567
74191 86820 86918 90807 94243
4th Prize Rs.200/-
0542 0939 1368 3783 4565
5248 6295 6659 7230 8013
5th Prize Rs.100/-
1279 2062 2661 3378 4786
5405 6828 7309 8321 8543
6th Prize Rs.50/-
0084 1543 3272 4751 6822 8227
0088 1573 3284 4929 6878 8348
0134 1609 3287 5060 6939 8367
0215 1746 3458 5282 7001 8394
0284 1884 3646 5512 7011 8462
0421 1903 3717 5567 7076 8569
0759 2064 3734 5592 7105 8584
0762 2084 3805 5665 7201 8765
0796 2090 3823 5938 7478 8882
0895 2254 3896 6032 7481 8950
0957 2264 4003 6078 7510 9022
1005 2506 4161 6249 7513 9526
1054 2920 4316 6377 7567 9596
1291 2953 4529 6544 7646 9775
1303 3037 4563 6591 7675 9926
1489 3072 4598 6613 7820
1542 3108 4666 6742 8205

**ROSA SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 573607
2nd Prize Rs.7000/- 18575
3rd Prize Rs.3500/-
06781 11871 16609 19580 22557
30226 50073 52631 66870 79888
4th Prize Rs.200/-
1506 2088 2494 3276 7906
8426 8525 9106 9373 9678
5th Prize Rs.100/-
0859 1861 2208 3181 6345
6612 7949 8168 8212 8885
6th Prize Rs.50/-
0116 2232 3589 5153 6922 8085
0221 2282 3778 5178 7012 8098
0248 2314 3883 5342 7070 8123
0314 2390 3908 5390 7148 8579
0361 2435 3969 5443 7226 8763
0684 2465 4063 5659 7245 8873
0945 2554 4256 5675 7273 9004
1019 2692 4379 5887 7275 9021
1188 2755 4430 6011 7305 9350
1205 2808 4570 6063 7332 9538
1390 2947 4615 6237 7480 9641
1415 3259 4730 6280 7640 9666
1747 3329 4829 6343 7775 9704
1751 3350 4920 6390 8016 9778
1917 3380 4942 6463 8026 9945
1935 3537 5014 6575 8028
2149 3564 5060 6920 8068

**KUMARAN SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 133440
2nd Prize Rs.7000/- 62861
3rd Prize Rs.3500/-
14521 17822 22542 27601 32678
40870 65817 89346 95979 97034
4th Prize Rs.200/-
0158 1018 4374 5533 5644
6170 6529 9134 9310 9476
5th Prize Rs.100/-
0962 2840 2878 2911 5616
6665 7070 7488 7960 9041
6th Prize Rs.50/-
0053 1951 3870 5493 7374 8646
0089 2222 3944 5555 7425 8719
0128 2310 3958 5574 7483 8816
0154 2489 4066 5601 7590 8943
0191 2583 4074 5606 7612 9067
0246 2621 4245 5716 7884 9201
0541 2642 4315 5966 7895 9212
0654 2644 4520 6304 7941 9325
0656 2907 4636 6504 7977 9379
0659 2986 4710 6656 8004 9381
0784 3239 4762 6850 8086 9459
0852 3372 5013 6861 8238 9698
1278 3397 5025 6868 8304 9772
1523 3461 5290 6953 8427 9955
1600 3473 5338 7058 8524 9962
1645 3731 5361 7202 8544
1945 3788 5452 7346 8605

**VISHNU SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 376591
2nd Prize Rs.7000/- 15483
3rd Prize Rs.3500/-
00878 02050 05536 21508 21630
28548 49119 68034 94544 97957
4th Prize Rs.200/-
0452 0700 1024 1437 2872
3156 3917 7059 7216 8674
5th Prize Rs.100/-
0699 1534 2692 3858 4062
7005 7921 8359 8616 8669
6th Prize Rs.50/-
0178 1638 3223 4971 6791 8377
0312 1758 3224 5000 6866 8391
0454 1813 3364 5116 7028 8412
0526 1974 3382 5151 7117 8716
0632 1986 3532 5241 7140 8778
0715 2003 3721 5518 7152 8906
0781 2026 3795 5678 7154 9062
1179 2103 4172 5709 7746 9132
1219 2320 4243 5774 7907 9298
1393 2421 4316 6060 7915 9345
1455 2438 4319 6084 8038 9368
1476 2726 4492 6095 8069 9485
1492 3028 4610 6335 8108 9715
1536 3040 4673 6364 8205 9728
1548 3069 4785 6453 8231 9824
1554 3082 4822 6584 8339
1577 3210 4872 6592 8366

**DEAR SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 294372
2nd Prize Rs.7000/- 65255
3rd Prize Rs.3500/-
17750 18712 30699 32692 35826
51231 77816 82271 84906 98864
4th Prize Rs.200/-
0732 1818 2195 2995 4502
4687 7739 8921 9226 9294
5th Prize Rs.100/-
0074 0304 3775 4340 4666
4829 5640 5646 7365 7574
6th Prize Rs.50/-
0237 1456 3195 5508 6678 8592
0348 1494 3202 5528 6810 8689
0364 1504 3213 5619 6850 8811
0532 1513 3570 5626 6889 8837
0537 1606 3720 5644 7304 8842
0543 1656 3828 5746 7612 8850
0647 1990 4218 5854 7622 8885
0746 2147 4292 5875 7698 9012
0758 2158 4345 5900 7706 9038
0768 2227 4769 5907 8081 9117
0793 2587 4923 6184 8180 9215
0861 2607 4929 6213 8236 9353
0969 2660 5054 6468 8255 9456
1106 2743 5303 6469 8293 9708
1273 2746 5325 6512 8344 9786
1301 2829 5343 6521 8409
1437 2877 5370 6535 8514

**THANGAM SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 991510
2nd Prize Rs.7000/- 85225
3rd Prize Rs.3500/-
16128 20522 27852 50873 61448
62432 75266 75594 78401 96374
4th Prize Rs.200/-
1021 1486 2274 4302 5095
6080 6838 7820 8444 9482
5th Prize Rs.100/-
0390 1024 1366 4553 5246
5557 8049 8389 8600 9501
6th Prize Rs.50/-
0260 2002 3892 5023 6755 8300
0462 2191 4004 5191 6926 8524
0711 2194 4058 5194 6966 8630
0761 2222 4074 5279 7053 8783
0801 2442 4104 5348 7183 8788
1040 2643 4204 5543 7306 9170
1094 2764 4412 5554 7326 9229
1192 2915 4572 5649 7360 9276
1230 3000 4587 5690 7423 9322
1292 3226 4607 5798 7602 9547
1515 3403 4647 5851 7627 9567
1525 3508 4699 5988 8100 9668
1551 3654 4754 6154 8110 9721
1576 3753 4886 6233 8181 9754
1647 3760 4914 6344 8236 9784
1828 3806 4929 6392 8287
1856 3838 4960 6721 8292

**SWARNALAXMI SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 417997
2nd Prize Rs.7000/- 85667
3rd Prize Rs.3500/-
17256 28158 28506 39119 41237
52438 63297 74365 85485 96706
4th Prize Rs.200/-
0294 1960 2170 3129 3593
3937 6653 8549 9055 9879
5th Prize Rs.100/-
0035 0432 4131 5137 6467
8393 8437 9155 9266 9441
6th Prize Rs.50/-
0000 1380 3701 5834 7283 8648
0014 1849 4066 5874 7303 8662
0136 1874 4145 6048 7405 8733
0157 1940 4172 6190 7425 8843
0335 2134 4307 6201 7427 8845
0383 2407 4668 6206 7813 8939
0411 2498 4974 6368 7847 9109
0459 2540 5009 6380 7937 9124
0513 2564 5058 6430 8018 9145
0587 2573 5061 6575 8074 9154
0597 2874 5097 6583 8124 9543
0798 2986 5142 6598 8225 9640
0981 3048 5224 6771 8250 9767
1021 3066 5380 6823 8304 9786
1035 3170 5491 7052 8366 9841
1188 3362 5517 7063 8425
1334 3562 5671 7248 8431

**LION SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 795591
2nd Prize Rs.7000/- 84445
3rd Prize Rs.3500/-
16110 16527 27302 27755 38463
49408 49852 51338 62205 73307
4th Prize Rs.200/-
0920 1337 1878 2097 2346
5091 5694 6815 8876 9362
5th Prize Rs.100/-
5500 5979 6566 7487 8613
8706 8732 8802 9171 9891
6th Prize Rs.50/-
0012 1918 3436 5009 6736 7879
0226 1973 3541 5015 6822 7917
0285 1974 3624 5037 6824 8222
0372 1976 3758 5517 6835 8252
0881 2179 3767 5536 6931 8460
0998 2291 3903 5561 7082 8501
1023 2544 3951 5576 7120 8599
1122 2569 3996 5595 7123 8819
1157 2630 4286 5604 7148 8981
1184 2631 4293 5606 7356 9005
1410 2783 4312 5809 7443 9154
1505 2791 4468 6045 7509 9255
1526 3045 4657 6173 7560 9566
1706 3087 4782 6230 7613 9818
1714 3147 4814 6415 7792 9959
1809 3262 4936 6533 7837
1874 3344 4979 6625 7840

## ఇద్దరి అరెస్టు

>>లకు బ్యారేజీ దెబ్బతినడంతో ప్రభుత్వం పునర్నిర్మాణం చేసి మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు పేరును పెట్టడం జరిగిందన్నారు. ఆపై 1957 నుంచి దాదాపు 13.8 లక్షల ఎకరాలకు సాగునీరు, లక్షలాది ప్రజలకు తాగునీరు ప్రకాశం బ్యారేజీ ద్వారా అందుతున్నాయి. ఈ బ్యారేజీ ఉమ్మడి కృష్ణా, గుంటూరు ప్రకాశం పశ్చిమగోదావరి జిల్లాలకు వరప్రదాయనిగా నిర్విరామంగా సేవలందిస్తోంది. ఆ విధంగా పాత ఆనకట్ట వంద సంవత్సరాలు, కొత్త ఆనకట్టకు దాదాపు 70 సంవత్సరాల చరిత్ర ఉంది. అంటే దాదాపు 170 సంవత్సరాల ఘన చరిత్ర ప్రకాశం బ్యారేజీకి ఉంది. 11,42,00 క్యూసెక్కుల వరద నీరు వచ్చిన కీలక పరిస్థితిలో ఐదు పడవలు ప్రకాశం బ్యారేజీని ఢీకొనడం వెనుక కుట్ర కోణం వుందనే అభిప్రాయం అందరిలోనూ ఉంది. ఘటనపై వాస్తవాలను వెలికి తీసేందుకు దర్యాప్తు సంస్థలు ముమ్మర విచారణ సాగిస్తున్నాయి.

# నేనున్నది ప్రజలకోసమే..

>>పారు. అంటువ్యాధులు ప్రబలకుండా పూర్తిస్థాయిలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని సిఎం ఆదేశించారు. మెడికల్ క్యాంపులు కొనసాగించాలని సూచించారు. భారీ వర్షాలు కురిసిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, కాకినాడ, ఏలూరు, తూర్పుగోదావరి కలెక్టర్లతో మాట్లాడి పలు సూచలనలు చేసిన సిఎం చంద్రబాబు ఎర్రకాల్వకు వరద వచ్చే ఇన్‌ఫ్లో అవుట్‌ఫ్లో బ్యాలెన్స్ చేసుకోవాలన్నారు. ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించవచ్చన్నారు.

**ఆక్రమణలు తొలగించేలా పటిష్ట చట్టం తెస్తాం**

పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంపై ఏర్పడిన తీవ్ర అల్పపీడం మరింత బలపడి వాయుగుండంగా మారిందని భారత వాతావరన సంస్థ అమరావతి విభాగం తెలిపింది. పశ్చిమ వాయవ్య దిశగా కదులుతోందని రాగల 24 గంటల్లో తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆక్రమణలు తొలగించేలా పటిష్ట చట్టం తెస్తామని అన్నారు. అంతేకాకుండా బుడమేరు ఆక్రమణలు తొలగిస్తామని చెప్పారు. కొంతమంది ఆక్రమణల కారణంగా లక్షల మంది ఇబ్బంది పడుతుంటే చూస్తూ ఊరుకోమని పేర్కొన్నారు. కొల్లేరులో ఆక్రమణలు వల్ల నీరు వెనక్కి తన్నే పరిస్థితి ఉంది. దీనిని పరిశీలించి ఆక్రమణలు కొట్టేస్తామన్నారు. రాజకీయ అండతో కొందరు విచ్చలవిడిగా చేశారు. ప్రజా భద్రత కంటే ఈ ప్రభుత్వానికి ఏదీ ముఖ్యం కాదు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజల్లో నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ఏం చేయాలో అన్నీ చేస్తున్నాం.. 5 ఏళ్లలో డ్రైన్లన్నీ నాశనం చేశారని దుయ్యబట్టారు. అన్నీ కూడా ఆధునీకరిస్తాం అని చంద్రబాబు చెప్పారు.

# ఎగువ ప్రాజెక్టులు

>> వదులు తున్నారు. ఛత్తీస్‌ఘడ్‌లోని సుకుమా, దంతెవాడ, బీజాపూర్, జగ్దల్‌పూర్‌తో పాటు మొత్తం 7జిల్లాలో గత 36గంటలుగా ఎడతెరిపిలేకుండా వర్షం కురుస్తుండటంతో అనేక రోడ్లు నీటమునిగి రహదారి సౌకర్యాలు దెబ్బతిన్నాయి.ఛత్తీస్‌ఘడ్,ఒరిస్సాల్లో కురిసే భారీ వర్షాల కారణంగా శబరి నదిలో వరద ఉధృతి కొనసాగుతుంది.భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం కేవలం 30అడుగులు మాత్రమే ఉండటంతో పెద్దగా ప్రమాదం లేదని భావిస్తు న్నారు. అయినా తుఫాను ప్రభావం మరో రెండు మూడు రోజులు కొనసాగితె పరిస్తితి ఆందోళన కరంగా మారే పరిస్థితి నెలకొంది. ఒరిస్సాలోని మల్కన్‌గిరిజిల్లాలో 18సెంటిమీటర్లు వర్షపాతం నమోదు అయ్యింది.ఛత్తీస్‌ఘడ్‌లోని సుకుమా జిల్లా 118మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. అల్లూరి జిల్లా జికె వీధి మండలం గాలిగొండ పంచాయితీ పరిధిలో చత్రాపల్లి గ్రామములో కొండచరియలు విరిగిపడి కొర్రా కుమారి (25) అనే యువతి మృతిచెందగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.మొత్తం ఆరుగృహాలు ధ్వంసం అయ్యాయి.చింతూరు మండలం తూలుగొండ,చట్టి గ్రామాల్లో వర్షం దాటికి రెండు ఇండ్లు కూలిపోయాయి.ఒకవైపు ఎడతెరిపలేని వర్షం,శబరి నది వరద ఉధృతితో చింతూరు, వి.ఆర్. పురం మండలాల మధ్య రహదారి నీటిమునిగిపోయి రవాణా సౌకర్యాలు నిలిచిపోయాయి. గోదావరి ప్రభావం లేకుండా శబరినది ఈస్థాయిలో ప్రవహిం చటంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతు న్నారు.చింతూరులోని లోతట్టు ప్రాంతాల ప్రజలు పిల్లా పాపలతో సురక్షిత ప్రాంతాలకు తరలి పోతున్నారు.మరో భయంకరమైన అంశం ఏమిటంటె ఇదే వేగంతో శబరినది లోతట్టు ప్రాంతాలపై విరుచుకోని పడితె లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇండ్లు మొత్తం కూలిపోయే ప్రమాదం ఉంది. ఎప్పుడు వరదలు వచ్చినా గోదావరి బ్యాక్ వాటర్ వస్తుంది తప్ప గతంకు భిన్నంగా కృష్ణానది పరివాహక ప్రాంతాలను బుడమేరు ముంచినట్లు శబరి పరివాహా ప్రాంతాలను సీలేరునది వరద ముంచేసేలా ఉంది పరిస్దితి.దాంతో సామాన్లతో తరలిపోతున్న ప్రజలు తమ ఇండ్లు ఉంటాయా లేదా అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 10-09-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
సప్తమి రా.11.12
అనూరాధ రా.8.03
వర్జ్యం రా.1.57-3.38
దు.ఉ.8.31-9.20, (2) రా.11.19-12.08
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.5.00-6.00
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఆరోగ్యం విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**వృషభం :** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి కొంతవరకు అనుకూలంగా వుంటుంది. ధనలాభం.

**మిథునం:** భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. దీర్ఘకాలిక సమస్యలనుండి బయటపడతారు.

**కర్కాటకం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. పట్టుదలతో ముందుకు సాగుతారు.

**సింహం:** సన్నిహితుల నుండి ముఖ్య సమాచారం అందుతుంది. రుణాలనుండి బయటపడతారు.

**కన్య :** మిత్రులనుండి సహాయ సహకారాలు అందుతాయి. కోపతాపాలకు దూరంగా వుండండి.

**తుల :** నూతన ప్రయత్నాలలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**వృశ్చికం:** రాజకీయ, కళారంగాల వారికి కొంత అనుకూలంగా వుండును. స్థిరాస్తి వివాదాలు తీరును.

**ధనుస్సు:** పనులు అనుకున్నవిధంగా పూర్తిచేస్తారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**మకరం:** పలుకుబడి కలిగిన వ్యక్తులు పరిచయమవుతారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది.

**కుంభం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**మీనం :** మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. నూతన వస్తు-వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



విజయవాడలో విలేకరులతో మాట్లాడుతున్న వైద్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్

## వరద ప్రభావిత ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వైద్యసేవలు అందిస్తున్నాం

### - వైద్య ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్

**సచివాలయం,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త :** ఇప్పటికే 32డివిజన్లలో 131కు పైగా మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేసి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.వీటికి అదనంగా డోర్ టు డోర్ డిసీజ్ సర్వేను 450మంది ఏఎన్ఎం,ఆషా కార్యకర్తలతో,నగర పాలక వైద్య సిబ్బందితో సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. దోమకాటు కారణంగా మలేరియా,డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది,ఒక్కొక్క వార్డు సెక్రటేరియట్ పరిధిలో ముగ్గురు మల్టి పర్పస్ హెల్త్ అసిస్టెంట్లను, మల్టిపర్పస్ హెల్త్ సూపర్‌వైజర్‌లను, శానిటేషన్ వర్కర్లను,వియంసీ వైద్య సిబ్బందిని సర్వేకి నియమించడం జరిగింది.సర్వే కోసం వచ్చే వైద్య సిబ్బందికి ప్రజలు సహకారం అందించాలి,ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకొని వ్యాధుల బారిన పడకుండా అని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి కోరారు. - ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ...విజయవాడ నగరంలో ప్రకృతి ఇబ్బంది పెట్టిన కారణంగా ప్రజలు వరదల్లో చిక్కుకొని చాలా ఇబ్బంది పడ్డారు.అయినా కూడా అపార అనుభవం గల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఉండడం వల్ల దాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నామన్నారు.మంత్రులు ఎమ్మెల్యేలు ఎంతో శ్రమించి వీరిని ఆదుకుంటున్నారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా వరద బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా ముందుందన్నారు.బిజేపి తరపున 8మంది ఎమ్మెల్యేలు,మంత్రి ఉన్నారని,నెల రోజుల వేతనాన్ని ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా అందిస్తామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు నుంచి మాకొచ్చే విరాళాలను కూడా సీఎం సహాయనిధికి ఒకేసారి అందిస్తామన్నారు.

## మద్యం మత్తులో మున్నేరులో దూకి యువకుని గల్లంతు

**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:**ఎన్టీఆర్ జిల్లా నందిగామలో మద్యం మత్తులో ఇద్దరు యువకులు మున్నేరులో వరదలో దూకారు.వారిద్దరిలో ఒకరు క్షేమంగా ఒడ్డుకు చేరుకున్నారు.మరొకరు యేట్లో గల్లంతయ్యారు.పట్టణంలోని మధిర రోడ్డు ప్రాంతం నివాశితులు మాదుగుల చంటి,అతని స్నేహితుడమున్నేటి వరదను చూసేందుకు మద్యం తాగిన స్థితిలో వెళ్ళారు.ు వరదలో దూకి ఎవ్వరు బయటకు ముందుకు వస్తారనే అంశంపై పందెం కాసుకున్నారు.ఈ ఘటనలో చంటి గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు.ఏసీపీ రవి కిరణ్ ఆదేశాల మేరకు బోటును రప్పించి గాలింపు చర్యలు చేపట్టారు.

## హృదయశ్వాసకోశ పునరుజ్జీవన చర్య పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలి

### - తిరుమలలో జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు

**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** వయసుతో సంబంధం లేకుండా గుండెపోటుకు గురై సకాలంలో ప్రథమచికిత్స అందుకోలేక భక్తులు ప్రాణాలు కోల్పోతున్నారని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి సందర్భాల్లో అత్యవసర ప్రక్రియ హృదయశ్వాసకోశ పునరుజ్జీవచర్య(సిపిఆర్)పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగివుండాలని ఆయన సూచించారు. ఒకవ్యక్తి యొక్క అనివార్యపరిస్థితుల్లో గుండె కొట్టుకోవడం స్తంభించినపుడు ,ఊపిరితిత్తులు శ్వాసతీసుకోలేని స్థితిలో ఉన్నపుడు వెంటనే పక్కన ఉండేవారు దాన్ని మళ్ళీ కొట్టుకునేలా చేసే సిపిఆర్‌పై అవగాహన కలిగి ఉండటం మంచిదన్నారు. సోమవారం సాయంత్రం తిరుమలలో సిపిఆర్‌పై తిరుమల పోలీసులు, టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది, శ్రీవారి సేవకులకు సిపిఆర్ చేసే విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అక్టోబర్‌లో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నందున, పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని ఏదేని అత్యవసర సమయాల్లో చికిత్స చేసేందుకు సిద్దంగా ఉండాలన్నారు. రెడ్‌క్రాస్ సంస్థ సహాయంతో సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో తిరుమలలో గుండెపోటు కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని, చిన్న,పెద్దతేడా లేకుండా ఎలాంటి జబ్బులు లేకుండా ఆరోగ్యంగా ఉన్న వాళ్ళ గుండెపోటు బారిన పడుతున్నారన్నారు. చికిత్స అందించడం ఆలస్యమైతే ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ సిపిఆర్ చేసేవిధానంపై అవగాహన కలిగించుకోవాలని ఎస్పీ సూచించారు.

## జగన్ కాలనీలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** ఏలేరు నది వరద పోటెత్తడంతో దిగువన ఉన్న గ్రామాలు వరద ముంపునకు గురయ్యాయి. గొల్లప్రోలు గొర్రిఖండికి గండి పడి వరద నీరు పంట పోలాల్లో వరద నీరు పోటెత్తింది. గొల్లప్రోలు స్థానిక జగన్ కాలనీకి వెళ్లే మార్గంలో వరద నీరు పోటెత్తి గత పది రోజులుగా బోటులోనే స్థానికులు ప్రయాణిస్తున్నారు. ఈ విషయం డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి రావడంతో ఆయన బోటులో ప్రయాణించి జగన్ కాలనీ వాసులను కలిశారు. మహిళలంతా పవన్ కళ్యాణ్ దగ్గరకు వచ్చి వారి సమస్యలను మొరపెట్టుకున్నారు. నీరు తగ్గిన వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని పవన్ కళ్యాణ్ తెలిపారు. గతంలో తక్కువ విలువ చేసే భూమిని అధిక ధరకి కొనుగోలు చేసి అవినీతికి పాల్పడ్డారని తెలిపారు. నివాసం యోగ్యం కాని స్థలాలు ఇవ్వడంపై కమిటీ వేసి నివేదిక రూపొందించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వివరించారు. కాలనీలో పర్యటించిన పవన్ కళ్యాణ్ మోకాలు లోతు బురదలో పర్యటించి కాలనీ వాసులు సమస్యలు అడిగి తెల్సుకున్నారు. తొందర్లోనే అన్ని సమస్యలుకూ పరిష్కారం చూపుతామని కాలనీ వాసులకు ఆయన హామీ ఇచ్చారు.

## వినాయక నిమజ్జనంలో అపశ్రుతి

### - వేంపల్లెకు చెందిన ఇరువురు మృతి - నాలుగు గంటల పాటు కొనసాగిన గాలింపు - ఎట్టకేలకు లభించిన మృతదేహాలు



**వీరపునాయునిపల్లె, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కడప జిల్లా వీరపునాయునిపల్లె మండలంలోని మొగమూరు నదిలో వినాయక నిమజ్జనంలో అపశృతి చోటు చేసుకుంది. వేంపల్లెకు చెందిన పలువురు వ్యక్తులు వినాయకుడి విగ్రహాన్ని తీసుకుని ఇక్కడకు నిమజ్జనం చేసేందుకు వచ్చారు. విగ్రహాన్ని నదిలో నిమజ్జనం చేస్తుండగా వేంపల్లెకు చెందిన వంశీ, రాజా అనే ఇరువురు వ్యక్తులు ప్రమాదవశాత్తు నదిలో పడిపోయి మృతిచెందారు. రాజా అనే వ్యక్తికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మొగమూరు నదిలో సోమవారం మధ్యాహ్నం వేంపల్లెకు చెందిన వంశీ, రాజాలు గల్లంతయ్యారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ సిబ్బంది పక్క గ్రామాల నుండి గజ ఈతగాళ్లను పిలిపించి దాదాపు నాలుగు గంటల పాటు గాలింపు చర్యలు నిర్వహించారు. అయినప్పటికీ ఫలితం లేదు. సమాచారం అందుకున్న పులివెందుల అగ్నిమాపక అధికారి రామకృష్ణ తన సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు. రెండు గంటల పాటు శ్రమించి ఎట్టకేలకు వంశీ, రాజా మృతదేహాలను బయటకు తీశారు. మృతదేహాలను చూడగానే కుటుంబ సభ్యులు రోధించిన తీరు అందరినీ కలచివేసింది. గాలింపు చర్యలు చేపడుతున్న విషయం తెలుసుకుని చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు తమ సహాయ, సహకారాలు అందించేందుకు తరలివచ్చారు. గాలింపు చర్యలు చేపట్టిన సిబ్బందిని ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో వెంకటేశులు, వీఎన్‌పల్లె ఎస్సై మంజునాథ్, తహసీల్దారు లక్ష్మిదేవి, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రణాళిక విభాగం సహాయ కార్యదర్శి పెండ్యాల శ్రీనివాస్‌పై సస్పెన్షన్ ఎత్తివేత

**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రణాళిక విభాగం సహాయ కార్యదర్శి పెండ్యాల శ్రీనివాస్‌పై సస్పెన్షన్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎత్తివేసింది.ఆ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసారు.ఆయన సస్పెన్షన్ కాలాన్ని ఆన్ డ్యూటీగా పరిగణిస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వుల్లో జారీ చేసారు.2023 సెప్టెంబరులో పెండ్యాల శ్రీనివాస్‌పై అప్పటి ప్రభుత్వం పలు ఆరోపణలు చేసింది.ఆయా అభియోగాలపై సస్పెండ్ చేసింది. ఈ అభియోగాలపై శాఖాపరమైన విచారణ చేపట్టినట్లు ప్రభుత్వం పేర్కొంద.వీటికిఇ సంబంధించిన ఆధారాలు శాఖ పరమైన విచారణలో లేకపోవడంతో ఆయన సస్పెన్షన్‌ను ఎత్తివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.ఇదే సందర్భంలో సర్వీసు నిబంధనలను ఉల్లంఘించే రీతిలో ప్రవర్తించవద్దని ప్రభుత్వం ఈ ఉత్తర్వుల్లో స్పష్టంగా హెచ్చరించింది.

## వరద సహాయక చర్యల్లో విస్తృతంగా పర్యటిస్తున్న అచ్చెన్నాయుడు



**విజయవాడ సెప్టెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:**విజయవాడలో వరద సహాయక చర్యలో మంత్రి అచ్యెన్ననాయుడు విస్తృతంగా పాల్గొంటున్నారు.అందరికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరో ఇస్తున్నారు. 45 వ డివిజన్‌లో రామరాజు నగర్, కబేళా సెంటర్ పవర్ స్టేషన్ రోడ్డు, జొజి నగర్‌లో వరద నీటి నిల్వలు తొలగించేందుకు చేపట్టిన చర్యలపై అధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష నిర్వహించారు. జేసీబీలతో వరద నీరు తొలగించేందుకు చేపట్టిన చర్యలు పర్యవేక్షించారు. ముంపు ప్రాంతాల్లో మురుగు నీటిని తొలగించి తక్షణమే శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు.పలు ప్రాంతాల్లో గుర్తించని సమస్యలు మంత్రి దృష్టికి తీసుకుని వస్తే వెంటనే వాటిని పరిష్కరిస్తు న్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే విజయవాడలో ప్రస్తుత పరిస్థితులు, బ్యారేజీని డ్యామేజ్ చేయాలని చూశారు. దీనిపై సమగ్ర విచారణ జరుగుతోంద. విజయ వాడ కలెక్టరేట్లోనే ఉండి సీఎం సహాయక చర్యలు చేపడతుంటే విమర్శలు చేస్తున్నారు. ప్రజల కోసం ప్రతి నిమిషం కష్టపడుతున్నారు. ముంపు ప్రాంతాల్లో తాగునీరు, ఆహారం, పాలు మెడిసిన్స్,నిత్యావసరాలు సరఫరా జరుగుతున్నాయి.

## విజయవాడలో టిడిపి నాయకులతో కలిసి పర్యటించిన రాష్ట్ర బిసి సంక్షేమ మంత్రి సవిత

**విజయవాడ సెప్టెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** పంజా సెంటర్ మహబూబ్ సుభానీ స్ట్రీట్, గుల్లాం అబ్బాస్ స్ట్రీట్, వించిపేటలో వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన మంత్రి. ఇస్లాం పేట సెంటర్‌లో పారిశుద్ధ్య పనులు పరిశీలించిన మంత్రి సవిత. వించిపేట ఉర్దూ ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన మంత్రి. పాఠశాల శుభ్రం చేసి తరగతులు ప్రారంభించడంపై విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం.వరద సాయం, వైద్య శిబిరాల నిర్వహణ, తక్కువ ధరకే కూరగాయలు విక్రయం, ఫైర్ ఇంజిన్లతో ఇళ్లు, వీదులు శుభ్రం చేయడంపై బాధితులు సంతృప్తి. అన్ని విధాలా అందుకుం టున్నా రంటూ చంద్రబాబుకు ధన్య వాదాలు తెలిపిన వరద బాధితులు. థాంక్యూ చంద్ర బాబు అంటూ ఆనందం వ్యక్తం చేసిన వరద బాధితులు. సవిత గత వారం రోజులుగా నగరంలో వరద సహాయక చర్యల్లో విస్తృతంగా పాల్గొంటున్నారు.



వరద సహాయక చర్యల్లో మంత్రి సవిత

## ఆంధ్రా ఒడిశా సరిహద్దులో 25 కిలోల గంజాయి స్వాధీనం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి

**శ్రీకాకుళం ఎస్పి కె.వి.మహేశ్వరరెడ్డి**

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), సెప్టెంబర్ 9 ప్రభాతవార్త** ఆంధ్రా ఒరిస్సా సరిహద్దు శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం పురుషోత్తపురం చెక్‌పోస్టు వద్ద 25.56 కిలోల గంజాయిని సీజ్ చేసి ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి చెప్పారు. సోమవారం ఇచ్ఛాపురం సర్కిల్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పురుషోత్తపురం వద్ద లారీ డ్రైవర్లకు గంజాయిని విక్రయిస్తున్న అదే గ్రామానికి చెందిన బుగ్గ చిరంజీవి, బుగ్గ సావిత్రి, వికెపేటకు చెందిన తెలుకల కృష్ణసాహు ఒడిశా గంజాం జిల్లా పాత్రపురం బ్లాక్ కిన్‌పురియా గ్రామానికి చెందిన రవీంద్రసేఠి, సింహాచలం సేఠి తమిళనాడు తిరునవెల్లి జిల్లా వెట్టూరు గ్రామానికి చెందిన రమేష్ వేలయత్తంలను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీరి వద్ద నుంచి ఒక ద్విచక్ర వాహనం, ఏడు మొబైల్ ఫోన్‌లను 25.56 కిలోల గంజాయిని సీజ్ చేసినట్లు చెప్పారు. గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నట్లు చెప్పారు. కాలేజీలలో విద్యార్థులు మాదక ద్రవ్యాల పట్ల బానిసలు కాకుండా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తాను ఎస్పీగా బాధ్యతలు చేపట్టాక జిల్లాలో ఇది మూడో కేసు అని చెప్పారు. గంజాయి ఎక్కడైనా అక్రమ రవాణా జరిగినట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని, గంజాయి సేవించిన వారిపైకూడా కేసులు నమోదు చేస్తామని అన్నారు. కీలకంగా వ్యవహరించిన స్పెషల్ బ్రాంచ్ సీఐ ఇమ్మాన్యూయెల్ రాజును అభినందించారు. విలేకర్ల సమావేశంలో కాశీబుగ్గ డిఎస్పీ, ఇన్‌చార్జ్ క్రైమ్ ఎఎస్పీ పాత్రుని శ్రీనివాసరావు, సీఐ ఎం.చిన్నంనాయుడు, టౌన్ ఎస్సై వి.చిన్నంనాయుడు, రూరల్ ఎస్సై శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## బుడమేరు ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త** విజయవాడ నగరంలో వరద భీభత్సంతో ముంపుకు గురైన 30వ డివిజన్‌లోని బుడమేరు వాగు, మధ్య కట్ట ఈస్ట్ ప్రాంతాల్లో సోమవారం తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పర్యటించారు. ఈసందర్భంగా ముంపుకు గురైన ప్రాంతాలు, నేలమట్టమైన ఇళ్లను ఆయన ఐఎఎస్ అధికారి లక్ష్మీషాతో కలసి పరిశీలించారు. ఈసందర్భంగా జరిగిన నష్టం గురించి అధికారులతో అంచనాలు వేసి నోట్ సిద్ధం చేశారు. ఈ నివేదికను సిఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళి వరద బాధితులకు ప్రభుత్వం తరపున తగు సాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. వరదల్లో సర్వం కోల్పోయిన ప్రజలకు ఎన్డీయే ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రజలు అధైర్యపడవద్దని వారికి ధైర్యం చెప్పారు. సాధ్యమైనంత త్వరగా ప్రభుత్వం నుంచి తగు సాయం అందేలా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. ఇళ్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం తప్పక ఇళ్లు నిర్మించి ఇస్తుందని ఎవరూ భయపడవద్దని పేర్కొన్నారు.



# తిరుమల సమాచారం

## భగవంతుడి సేవే పరమావధిగా తిరుమలనంబి కైంకర్యం

### - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్త ప్రతినిధి:** భగవంతుడి సేవే పరమావధిగా భావించి తిరుమలనంబి జీవితం మొత్తాన్ని శ్రీవేంకటేశ్వర స్వామి కైంకర్యానికి అంకితం చేశారని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామికి తీర్థ కైంకర్యం చేసిన తిరుమల ప్రథమ పౌరుడు తిరుమలనంబి అన్నారు. తిరుమలేశుని వైభవాన్ని నలుదిశలా చాటడానికి కృషి చేసిన పరమభక్తుల జన్మదినాల సందర్భంగా ప్రతిసంత్సరం వాళ్లపేరున ఉన్న ఉప ఆలయాల్లో వార్షికోత్సవాలు టిటిడి నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ప్రముఖ వైష్ణవాచార్యులు తిరుమలనంబి 1051వ అవతార మహోత్సవం సోమవారం తిరుమలలోని ఆలయ దక్షిణమాఢవీధిలోని తిరుమలనంబి ఆలయంలో శాస్త్రోక్తంగా జరిగింది. శ్రీమాన్ శ్రీవణ్ శఠగోప రంగనాథ యతీంద్ర మహాదేశికన్‌స్వామి అనుగ్రహభాషణం చేస్తూ తిరుమలనంబి తాతగారైన యమునాచార్యుల ఆజ్ఞతో తిరుమలకు వచ్చి పాపవినాశనం తీర్థం నుండి ప్రతిరోజూ జలాన్ని తీసుకువచ్చి స్వామివారిని అభిషేకించేవారన్నారు. వృద్ధాప్యంలో కూడా పాపవినాశనం నుండి తీసుకువస్తున్నపుడు స్వామివారు జాలిపడి అంజనాద్రిలో ఉద్భవించజేసిన ఆకాశగంగ తీర్థంతో అభిషేకం చేయాలని ఆజ్ఞాపించినట్లు పురాణాల కథనం, సాక్షాత్తు భగవంతుడు ఉపదేశించిన భగవద్గీతలోని 700శ్లోకాలను సంగ్రహించి ,యమునాచార్యులు 32శ్లోకాలతో గీతార్థ సంగ్రహం పేరుతో గ్రంథం రచించారని చెప్పారు. ఈ శ్లోకాలు బ్రహ్మవిద్యతో సమానమైనవని చెప్పారు. ఈ సందర్భంగా తిరుమలనంబి ఆలయంలో ఆంధ్ర,తెలంగాణా, కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుండి వచ్చిన 16మంది ప్రముఖ పండితులు శరగాణతి తత్వాన్ని గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ధార్మికప్రాజెక్టుల ప్రోగ్రాం అధికారి రాజగోపాల్, ఆళ్వార్‌దివ్యప్రబంధ ప్రాజెక్టు ప్రోగ్రాం అధికారి పురుషోత్తం, తిరుమలనంబి వంశీకులు తాతాచార్య కృష్ణమూర్తి, సి.రగంనాథన్, ఇతర అధికారులు,అర్చకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ భక్తులకు ఇక రోజూ తిరుమలేశుని లడ్డూలు

### -నూతన విధానం అమలుచేస్తున్న టిటిడి

**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం రాజధాని నగరం హైదరాబాద్ పరిసరాల్లో నివాసముంటున్న శ్రీవారి భక్తులు ఇప్పుడు ప్రతిరోజూ స్వామివారి లడ్డూప్రసాదాలను అందుకునే వీలుకల్పించింది. ఇందుకోసం రోజువారీగా 20వేల లడ్డూల వరకు హైదరాబాద్‌కు పంపిస్తున్నారు. ఇదివరకు హైదరాబాద్ పరిసరాల్లోని శ్రీవారి భక్తులకు శనివారం, ఆదివారాల్లో రెండురోజులు మాత్రమే హిమాయత్‌నగర్, జూబ్లీహిల్స్ లో లడ్డూ ప్రసాదాలు విక్రయించేవారు. అయితే భక్తుల నుండి అందిన సూచనలు, సలహాలు, వినతులతో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ప్రతిరోజూ భాగ్యనగరవాసులకు తిరుమల వెంకన్న దేవుని లడ్డూలు అందుకునే వీలుకల్పించింది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్ లిబర్టీ, జూబ్లీహిల్స్ లోని శ్రీవేంకటేశ్వరస్వామిదేవస్థానంలో లడ్డూప్రసాదం విక్రయించేవారు. ఇకపై కూడా ఇక్కడ ప్రతిరోజూ భక్తులకు అందుబాటులో ఉంటాయి. ఇప్పటికే దేశంలోని పలు చోట్ల టిటిడి సమాచార కేంద్రాల్లోకూడా భక్తులకు ప్రతిరోజూ లడ్డూలు విక్రయించేలా చూస్తున్నారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు తెలంగాణా రాష్ట్రప్రజలేగాక ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో రోజూ వస్తున్నారు. ఇక్కడ లడ్డూలకోసం భక్తులు తంటాలుపడతున్నారు. అంతేగాక స్వామివారి దర్శనం కోసం తిరుమలకు రాలేకపోయినా స్వామివారి లడ్డూప్రసాదాన్ని పవిత్రంగా, భక్తితో స్వీకరించే భక్తులు ఉన్నారు. వారికోసం ఇప్పుడు భాగ్యనగరంలోనే లడ్డూలు విక్రయించేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకున్నారు.

## రేపు అనంతపద్మనాభవ్రతం - శాస్త్రోక్తంగా చక్రస్నానం



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో బుధవారం అనంతపద్మనాభవ్రతం వైభవంగా జరగనుంది. ఇందులో భాగంగా ఆరోజు ఉదయం 6గంటలకు శ్రీవారి సుదర్శనచక్రత్తాళ్వార్‌ను ఆలయం నుండి ఊరేగింపుగా స్వామివారి పుష్కరిణి వద్దకు తీసుకొస్తారు. అక్కడ అర్చకులు శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో స్నపనతిరుమంజనం అభిషేకం నిర్వహిస్తారు. ఈ వ్రతంలో భూభారాన్ని మోస్తున్న అనంతుడిని, ఆదిశేషుడిని శయ్యగా చేసుకుని పవళించి వున్న శ్రీమహావిష్ణువును పూజించడం ప్రత్యేకత.

## నేను పార్టీ మారడం లేదు..

### - రాష్ట్ర ప్రజల కోసం సిఎం చంద్రబాబు శ్రమిస్తున్నారు బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** నేను పార్టీ మారడం లేదు...సమయం వచ్చినపుడు నేనే చెబుతాను అంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ట్విస్ట్‌తో వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్‌లోనే కొనసాగుతారా?లేక పార్టీమారుతారా అనేది చర్చనీయాంశంగా మారింది. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత మల్లారెడ్డికూడా బిఆర్ఎస్‌ను వీడుతారని పలు రకాలుగా అపోహలు వచ్చినా ఆయన తాజాగా సోమవారం తిరుమల శ్రీవారి ఆలయం ముందు పార్టీ మార్పుపై స్పష్టత నిచ్చారు. తెలంగాణాలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. అంతేగాక ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు,వరదల సమయంలో విజయవాడను అతలాకుతలంచేశాయన్నారు. అయినా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 74ఏళ్ల వయసులో ప్రజల కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారని ప్రశంసలు కురిపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇబ్బందులు,కష్టాలు కలగకుండా ప్రభుత్వయంత్రాంగం ప్రణాళికబద్దంగా పనిచేస్తుందని తెలంగాణా ఎమ్మెల్యే మల్లారెడ్డి కితాబిచ్చారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో పలువురు బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతో కలసి ఆలయంలోనికి చేరుకున్న మల్లారెడ్డి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయ కొత్త ఇఒ భాగ్యం ఎవరికి దక్కేనో?

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 9 ప్రభాతవార్త** ప్రభుత్వం చేపట్టిన బదిలీల ప్రక్రియ మధ్యలోనే విజయవాడను ప్రకృతి వైపరీత్యం ముంచేసింది. ఎవరూ ఊహించని రీతిలో కష్టాలు నష్టాలు తెచ్చిపెట్టింది. బదిలీలు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. పుణ్యక్షేత్రంలోని దేవస్థానంకు రెగ్యూలర్ ఇఒ లేదు. అలాగే మున్సిపాలిటికి రెగ్యూలర్ కమిషనర్ లేదు. దాంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. శ్రీకాళహస్తీశ్వరాలయ ఫుల్ అడిషనల్ ఇన్‌చార్జిగా దేవాదాయశాఖకు చెందిన ఎన్‌వియస్ఎన్ మూర్తి రెండు నెలలుగా బాధ్యతలు నిర్వర్తిసున్నారు.ఆయన రెండు నెలల పాలన సాఫీగా సాగింది.మొదటి నెల పలు సంస్కరణలను అమలు చేసి హుండీల ఆదాయాలు పెంచారు. అలాగే పరిపాలన సజావుగా సాగింది.కొత్తగా ఆలయ ఇఓ ఎవరు? అనేది ప్రశ్నార్థకంగా మారింది.అయితే శాసనసభ్యుడు ఇద్దరి పేర్లను ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిసింది.ఇద్దరిలో ఏ ఒక్కరిరైనా తనకు అభ్యంతరం లేదన్నారు.అయితే ఆ ఇద్దరు ఎవరు అన్నది చర్చనీయాంశంగా మారింది.వీరిలో గతంలో ఇక్కడ తిరుపతి రూరల్ ఎంపిడిఓగా పని చేసారు. తరువాత ఆమె టిటిడి శ్వేత డైరెక్టర్‌గా పని చేసి మంచిపేరు తెచ్చుకున్నారు.ఇక మరో ఇఓగా రెవెన్యూశాఖలో స్పెషల్ గ్రేడ్ డెప్యూటీ కమిషనర్‌గా పని చేస్తున్న బాబుల్‌రెడ్డి పేర్లు ఎంపిక చేసినట్లు సమాచారం.అయితే శివయ్య సేవా భాగ్యం ఎవరికి దక్కుతుందో అని చర్చనీయాంశంగా మారింది. శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలన అస్తవ్యస్తంగా మారింది.ఏటా రూ.200కోట్లు పెరిగిన ఆదాయాలకు సంబంధించి సంస్కరణలతో పాటు అభివృద్ధి దిశగా యోచించే అధికారి కావాలని కోరుకుంటున్నారు.ఈ నేపథ్యంలో దేవాదాయశాఖలో అర్హులైన ఇఓలు లేనందువల్ల రెవెన్యూశాఖ నుంచి దిగుమతి చేసుకుం టున్నారు. అయితే ప్రస్తుత శాసన సభ్యుడు చెప్పారు.

వార్త

అసంభవమైన గొప్ప వాగ్దానం కంటే
చిన్న చిన్న మంచి పనులు మెరుగైనవి.

-మెకాలే

# పర్యావరణ పరిరక్షణే పరిష్కారం

వాతావరణంలో తలెత్తుతున్న అనూహ్యమైన మార్పులు ప్రకృతివైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ప్రధానంగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సిందే మానవుడినే. మానవుని పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మానవుడి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేకుండాపోతున్నాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. దీనికి ప్రతీకగా ప్రకృతి రెట్టింపు స్థాయిలో విరుచుకుపడుతున్నది. తాజాగా గత శనివారం తెలంగాణలోని ములుగుజిల్లా తాడ్వాయి, పసర అటవీ ప్రాంతంలో ప్రకృతి సృష్టించిన బీభత్సానికి కారణాలు ఏమిటో ఇప్పటికీ అంతుబట్టడంలేదు. ఆగస్టు 31న సాయంత్రం ఆరు, ఏడు గంటల ప్రాంతంలో అత్యంత బలమైన గాలులతో కుండపోత వర్షం కురిసింది. మూడు కిలోమీటర్ల పొడవున అర కిలోమీటర్ వెడల్పుతో వీచిన ఈదురు గాలులతో దాదాపు రెండువందల హెక్టార్లలో ఉన్న యాభైవేలకుపైగా చిన్నాపెద్ద భారీ వృక్షాలు సైతం కూకటివేళ్లతో కూలిపోయాయి. ఎందుకు జరిగాయి? కారణాలు ఏమిటి? తదితర అంశాలపై అటవీశాఖ అధికారులు, ఇటు వాతావరణశాఖ అధికారులు చేస్తున్న అధ్యయనాలు ఇంకా ఒకకొలిక్కి రాలేదని చెప్పొచ్చు. ఇక కుంభవృష్టి వర్షాల గురించి చెప్పక్కర్లేదు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ప్రకృతి చేస్తున్న బీభత్సం అంతా ఇంతా కాదు. లక్షలాది ఎకరాల్లోని పంట గంగపాలైంది. లక్షల సంఖ్యలో ఇళ్లల్లోకి నీరు రావడంతో కట్టుబట్టలతో మిగిలిపోయి సహాయం కోసం ఎదురుచూసే అన్నార్తుల ఆవేదనలకు అంతే లేకుండాపోతున్నది. వీటన్నింటికి కారణం ప్రకృతిని కాపాడులేకపోవడమనేది పర్యావరణ ప్రేమికుల వాదన. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటుతెస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలుపెడితే కొండలను తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంట పొలాలను జనావాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్ని మార్గాల్లో చేసేందుకు నిత్యం అన్వేషణ కొనసాగుతోంది. ఐక్యరాజ్యసమితి నివేదికప్రకారం మరో పదేళ్లలోఇండియా జనాభా 145కోట్ల చేరుకుంటుందని, అందుకు తగినట్టుగా దేశంలోని సహజ వనరులపై ఒత్తిడి పెరుగుతున్నదని ముఖ్యంగా అటవీ సంపద వేగంగా హరించుకుపోతున్నదని స్పష్టం చేసింది. భారత్‌లో రోజుకు దాదాపు మూడు వందల ముప్పైఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతున్నట్లు ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది.

బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు నదీలోయ ప్రాజెక్టుల కోసం యథేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ వాడకం నియంత్రించలేకపోతున్నారు. ఇందువల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టం అంతాఇంతా కాదు. ఒక ప్లాస్టిక్ సంచి మట్టిలో కలిసిపోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవి కాగితాలకే పరిమితమైపోతున్నాయి. ఇక పెట్రోల్, డీజిల్ లాంటి ఇంధనాల వాడకం పర్యావరణానికి చేటు తెస్తున్నాయి. పెరుగుతున్న వాహనాల సంఖ్యకు రెట్టింపు స్థాయిలో వాహన కాలుష్యంతోపాటు పరిశ్రమలు వదులుతున్నపొగ అన్నీకలిపి వాయు కాలుష్యాన్ని పెంచుతున్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో భూమి ఉష్ణోగ్రత పెరిగిపోక తప్పదు. ఇదే పరిస్థితి కొనసాగితే ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీర ప్రాంతాలు దీవులతోసహాఅనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఎప్పటి నుంచో పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతీకగా ప్రకృతి కూడా తీవ్రంగానే స్పందిస్తున్నది. పర్యావరణం సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురవకపోవడం, కురిస్తే ఒకే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. ఉభయ రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకంగా యాభై సెంటీమీటర్లకుపైగా వర్షం కొన్ని గంటల్లో కురిసిందంటే అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి వర్షాల కారణంగా వరదలుకూడా పెద్దఎత్తునే సంభవిస్తున్నాయి. వరదలు, తుఫాన్లతోపాటు భూకంపం లాంటి ఉపద్రవాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. యేటా ప్రపంచవ్యాప్తంగా మూడువందల ఎనభైకి పైగా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. వీటి కారణంగా లక్షలాది మంది ప్రాణాలు వదులుతుంటే కోట్ల సంఖ్యలో బాధితులుగా మారుతున్నారు. మరెందరో రోగపీడితులు అవుతున్నారు. అయితే పాలకులు తీసుకుంటున్న ముందు జాగ్రత్త చర్యల వల్ల ప్రాణ, ఆస్తుల నష్టం కొంతవరకు నియంత్రించగలుగుతున్నారు. కానీ పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్నకారణంగా ప్రకృతి విజృంభణకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. దీనికితోడు భారత్‌లో నగరాల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. చిన్నాచితక వానలకే దేశంలోని అనేక నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతున్నది. ముంబయి నగరానికి ప్రతి వర్షాకాలంలో వరద ముంపు తప్పడం లేదు. దేశంలోని అనేక నగరాల్లో ఈ వరదలతో వర్షాలతో రోజుల తరబడి జీవనం స్తంభించిపోతున్నది. ఏదిఏమైనా ఈ ఉపద్రవాలను నియంత్రించేందుకు పర్యావరణాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ప్రకృతి బీభత్సాలు తప్పవు. భారీ మూల్యం చెల్లించక తప్పదు.

జ్ఞానం మేధావిని వినయవంతునిగా
చేస్తే సామాన్యుని ఆశ్చర్యపరుస్తుంది.
అవివేకుడ్ని గర్వితుణ్ని చేస్తుంది.



స్వామి వివేకానంద

డబ్బు తప్ప మరేమీ లేనివాడే
ప్రపంచంలో అందరికంటే
నిరుపేద.



గోల్డ్‌స్మిత్

# ప్రజావాక్కు



### రైతులపై జరిగిన దమనకాండపై చర్యలేవి?

రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యాలయం, చంద్రబాబు ఇంటి పై వైకాపా నేతల దాడిపై ఎట్టకేలకు పోలీసులు చర్యలు ప్రారంభించారు. అయితే గత వైకాపా పాలనలో అయిదు సంవత్సరాలపాటు అమరావతి రాజధాని రైతులపై పాలకుల, పోలీసుల దమనకాండ కొనసాగింది. మహిళా రైతులనుపాశవికంగా హింసించారు. వారి కట్టుబట్టలపై సైతం హేళనగా నిత్యం వ్యాఖ్యలుచేశారు. వారిపై జరిగిన దమకాండను అప్పటి జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రేఖాశర్మ స్వయంగా వచ్చి చూసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కానీఎటువంటి చర్యలు తీసుకోలేదు. పాలకుల నిరంకుశ, పాశవిక విధానాలతో మనోవేదనకు గురై, రెండువందల మందికిపైగా రైతులు ప్రాణాలు కోల్పోయారు. అక్కడ మానవ హక్కులకు, పౌరుల స్వేచ్ఛకు భంగం కలిగింది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పారాలింపిక్స్‌లో కొత్త చరిత్ర

పారిస్ వేదికగా జరిగిన పారాలింపిక్స్‌లో భారత పారావీరులు కొత్త చరిత్రసృష్టించారు. అంతులేని ఆత్మవిశ్వాసంతో వైకల్యాలను బట్టి సంకల్పబలంతో ఈ విశ్వక్రీడలు చరిత్రలోనే అత్యుత్తమ ప్రదర్శనచేశారు. ఏడుస్వర్ణాలు, 9రజతాలు, 13కాంస్యాలతో మొత్తం 29పతకాలు తమ ఖతాలో వేసుకున్నారు. ఏడాదిగా అనారోగ్యంతో బాధపడుతున్నా అవనీ తుపాకీ గురితప్పి స్వర్ణంగెలుచుకుంది. వెన్నునొప్పితో బాధపడుతూనే సుమిత్ అంటిల్ జావెలెన్ త్రోలో అగ్రస్థానంలో నిలిచాడు. తెలుగమ్మాయి జీవాంజి దీప్తి కాంస్యం గెలుచుకుంది. ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే విజయాలు సాధించడం సాధ్యమే.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### విలవిల్లాడిన బెజవాడ నగరం

కృష్ణానదికి గతంలో ఎన్నడూ ఇంతటి భారీ స్థాయిలో సంభవించని విధంగా వరదనీరు పోటెత్తడంతో విజయవాడ నగరం ఒక్కసారిగా హృదయ విదారకంగా మారిపోయింది. అసలు ఈఆందోళనకరమైన పరిస్థితి తలెత్తడానికి మానవ తప్పిదంకూడా ఒక కారణమే. ఏదిఏమైనా ఇప్పుడు బెజవాడ వాసులకు కావలసింది ఏసానుభూతో, ఓదార్పోకాదు. వారినిఆపదలో ఆదుకునే ఆపన్నహస్తం కావాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

### ప్రతిపక్షాల వైఖరి సరికాదు

ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాలలో కనీవినీ ఎరుగని రీతిలో వర్షాలు కురిశాయి. వరదలకు రెండు రాష్ట్రాల ప్రజలు విలవిల్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి కూటమి నేతలూ రాత్రింబవళ్లు వరద బాధితుల కోసం కష్టపడుతున్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వయోభారాన్నికూడా లెక్క చేయకుండా అలుపెరగక పనిచేస్తున్నారు. ఇక్కడ తెలంగాణలో ఖమ్మంలో కూడా రేవంత్‌రెడ్డి తనదైన శైలిలో సేవలను చేస్తున్నారు. ఇక రెండు రాష్ట్రాల ప్రతిపక్షాలు ప్రభుత్వాలని తీవ్రంగా విమర్శించే పనిలో పడ్డాయి. ఇది ముమ్మాటికి మంచి పద్ధతి కాదు. ఎక్కడ రాజకీయం చేయాలోఎక్కడ కూడదో వారు తెలుసుకోవాలి. వీలైతేప్రజలకూ ప్రభుత్వానికి సహకరించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద

### క్రీడా ప్రాంగణాలు నిర్మించాలి

ఇటీవల పారిస్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన మహిళా క్రీడారత్నాలు తెచ్చిన పథకాలు తెలుగు జాతికి గర్వకారణం. ప్రభుత్వం వారిని ఆర్థికంగా, ఉన్నతంగా నజరానాలు ఇవ్వడం భవిష్యత్తులో క్రీడాకారులకు ఒకపిలుపు. అదే మన రాష్ట్రంలో పతకాలు లేకపోయినా ఆస్థాయిలో క్రీడాకారులు పోటీలకు వెళ్లేటట్లు తయారు చేయడం ముఖ్యం. జిల్లా, రాష్ట్ర స్థాయిలో క్రీడాకారులకు సదుపాయాలు, ఉత్తమ శిక్షణ, ఆర్థికప్రోత్సాహం, తగినరీతిలో పెంచితేచాలు. క్రీడా ప్రాంగణాలు ఆటగాళ్లతో అన్నిఅంశాల్లో చూపరులను తిలకించే విధంగా కనిపించాలి. అది అందరి కృషితో సాధ్యం.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### విఘ్నేశ్వరుడికే జరిమానాలా?

మనది లౌకికదేశం. రాజ్యం దృష్టిలో అన్ని మతాలుసమానమే అనేభావన మన రాజ్యాంగంలోనే ఉంది. అలాంటిది ఏ మతాల పండుగలకు లేని ఆంక్షలు ఒక్క హిందూమతం పండుగలకే ఎందుకుఈ ప్రభుత్వాలు వర్తింపచేస్తున్నాయి. ఈ ప్రభుత్వాలు మైనారిటీ మతాలకి ఇచ్చే ప్రాధాన్యత ఈ దేశంలో మెజారిటీ వర్గమైన హిందూ మతం ఆచార వ్యవహారాలని ఎందుకు నొక్కిపెడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హిందువులపై వివక్ష చూపుతూ వినాయక చవితి మండపాలకు వినాయక విగ్రహాల ఎత్తును బట్టి, అలాగే మైకు వాడినందుకు రుసుములు వసూలు చేసేప్రకటన జిజియాపన్నును తలపిస్తోంది. వెంటనే మంత్రి గారు ఈ ప్రకటనను ఉపసంహరించుకోవాలి.

-గణేష్, కర్నూలు

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఫలితం లేని పోరాటం ఎందుకు?

***ట్రైబల్ హక్కుల కోసం పోరాడుతున్న యాక్టివిస్టు కూడా ఘర్షణలలో ప్రాణాలు కోల్పోతుం డటంతో సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్స్ ప్రభుత్వానికి సమస్య పరిష్కారంలో 'యాక్టివిస్ట్స్ ప్రాణాలు కోల్పోతున్నారు మేము సహించం' అనికూడా హెచ్చరిస్తున్నారు. మావోయిస్టులు కూడా ఒక విషయాన్ని గుర్తించి వారి పోరాటాలు వృథా అవుతున్నాయని, వారనుకున్న లక్ష్యం నెరవేరటంలేదని తెలుసుకొని ఈ ఫలితంలేని పోరాటాన్ని ఆపుటే శ్రేయస్కరం! తుపాకి గొట్టం ద్వారా సామాజిక మార్పురావటం దాదాపుఅసాధ్యం అని ఇప్పటికైనా వారికి అర్థం అయ్యేవుంటుంది! అమాయకులు ముఖ్యంగా అడవుల్లో నివసించేవారు, పోలీసులకు మావోయిస్టులకు మధ్యజరిగే యుద్ధంలో అనవసరంగా బలవుతున్నారు. కాలానికి ఎదురీదటం అనవసరం! కళ్ల ముందు ఆవిష్కరించబడుతున్న మార్పులను, నిజాలను మావోయిస్టులు చూడక తప్పదు! ఈ సమస్యకు పరిష్కారం వారే!.***



రావులపాటి సీతారాంరావు

మావోయిస్టుల సమస్య యీనాటిది కాదు! ఇవ్వాల ప్రభుత్వాలు అనుకుంటే అంతరించి పోవడానికి! ఒకప్పుడు- వారు నక్సలైట్ల పేరుతో పిలవబడుతున్నప్పుడు పల్లెసీమలలో, అడవి ప్రాంతాలలో, కోయ, ట్రైబల్ ఏరియాలలో ముఖ్యంగా దట్టంగా విస్తరించిన కొండల్లో, కోనల్లో 'అన్నలు'గా పిలవబడుతూ - పల్లె జనానికి భూస్వాముల, దొరల బారి నుండి కాపాడేవారిగా వుండేవారు. అందువల్లే వారి మధ్యవున్నా, నక్సలైట్ల ఆనుపానులు ఆ ప్రాంతం వారు పోలీసులకు యివ్వకపోయేవారు! కానీ ఇప్పటి పరిస్థితులు వేరు! కాలగమనంలో మావోయిస్టులుగా పిలవబడే వారి ప్రాభవం తగ్గిపోయింది! తగ్గటానికి కారణాలు కూడా వున్నాయి! నక్సలైట్లలో సిద్ధాంత దృక్పథంతో చేరే వారి సంఖ్య తగ్గిపోయింది. నిరుద్యోగ సమస్యకు కారణం ప్రభుత్వాలే అన్న ప్రచారంతో అప్పట్లో నక్సలైట్లు తెలివిగా విద్యావంతులను ముఖ్యంగా విద్యార్థులను బాగా ఆకర్షించేవారు. హీరోయిజం వున్నవారిగా లెఫ్టిస్టు భావాలు కలిగిన వారందరూ, వారిని నమ్మేవారు. పేదల కోసం జీవితాలు ధారపోస్తున్న త్యాగధనులుగా వారిని చాలామంది కొలిచేవారు. ఇప్పుడు వారి ఆకర్షణ బదులు విద్యాధికులకు ముఖ్యంగా అమెరికా ఆకర్షణ ఎక్కువయింది. అక్కడ సంపాదించుకున్న ఉద్యోగాలతో ఇక్కడి తల్లిదండ్రులు - పేదవారైన వారు పల్లెల్లో వుండేవారు. కలో-గంజో అనుకొని జీవనం సాగించటానికి బదులు - వారి పిల్లలు పంపుతున్న డబ్బులతో సుఖజీవనం ఎక్కువమంది సాగించటంతో అన్నలపై మోజు పోయింది! పోలీసులు కూడా వారి పంథా మార్చుకొని ఎన్‌కౌంటర్‌ను తక్కువగా తలపెడ్తూ వారికి అనేక జీవన విధానాలు చూపించి జనజీవన స్రవంతిలో కలపటానికి చేసిన ప్రయత్నాలు ఫలించాయి. తుపాకి ద్వారా సమాజంలో సమానత్వం తెద్దామనుకొని ఉద్యమాలు, గెరిల్లా యుద్ధాలు తలపెట్టిన మావోయిస్టులకు ఎదురుదెబ్బలు ఎదురయ్యాయి! కొన్నాళ్లు అడవుల్లో గడిపి ఇక్కడ జనజీవన స్రవంతిలో కలవటానికే ఎక్కువమంది అన్నలుమొగ్గు చూపసాగారు. దానితో కొన్ని సంవత్సరాలు ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో మావోయిస్టుల ప్రభావం తగ్గసాగింది! అంతే గాదు ఆ ప్రదేశంలో దాదాపు 159 మావోయిస్టులు, సెక్యూరిటీ బలగాలు తలపెట్టిన యాంటీ నక్సలైట్ల ఆపరేషన్లలో 2023 సంవత్సరంలోనే ప్రాణాలు కోల్పోవటం వారి ఉద్యమానికి కోలుకోలేని దెబ్బగా మారింది! లెఫ్ట్‌వింగ్ ఎక్స్‌ట్రీమిస్ట్ మూవ్‌మెంటుకు ఇదిపెద్ద 'సెట్‌బాక్' గానే భావించక తప్పదు. అయితే 2021, 2023 ఏప్రిల్ మాసాలలో పారామిలటరీ, పోలీసు బలగాలు మావోయిస్టుల 'యాంబుష్'ల్లో చాలామందిని కోల్పోయిన మాటవాస్తవం! అటు తర్వాత బలమైన వ్యూహాలతో మిలిటెంట్స్‌ను దారికి తెచ్చుకొని వారి సహకారంతో దెబ్బ మీద దెబ్బ మావోయిస్టుల మీదపోలీసు బలగాలు కొట్టడంతో పోలీసులది - అంటే ప్రభుత్వానిది పైచేయి అయింది. ఒక్క దక్షిణ ఛత్తీస్‌ఘడ్ ప్రాంతంలోనే మావోయిస్టులకు గణనీయమైన బలం వుంది. జార్ఖండ్,




బీహార్, ఒరిస్సా, మహారాష్ట్రలో మావోయిస్టులు యింకా ఉనికిని కాపాడుకుంటూనే వున్నారు. మావోయిస్టుల బేస్‌ను బలహీనపర్చటంలో ఇంటలిజెన్స్ విభాగాలు బాగా పని చేస్తున్న దాఖలాలు కనపడుతున్నాయి. మిలిటెంట్ల మధ్య చొచ్చుకొనిపోయి అత్యంత కీలకమైన మావోయిస్టుల సమాచారం సంపాదించటం వల్లనే ఈ విజయాలు పోలీసులు సాధించగలిగారు! అడవి ప్రాంతాలలో వుండే ట్రైబల్స్‌కు సరియైన రీతిలో ప్రభుత్వ సహాయం అందటం లేదన్నది ఎంతోకాలం నుంచి ప్రచారంలో వున్నమాట! కానీ ఇప్పుడు కొంతవరకు వారి విషయాలలో ప్రభుత్వాలు శ్రద్ధ వహిస్తూనే వున్నాయి. ముఖ్యంగా వారికి విద్య, వైద్యం, ఆహారం సమకూర్చటంలో కొంత సమర్థనీయంగానే ప్రభుత్వాలు పని చేస్తున్నాయి! అయినప్పటికిని కొన్ని వెసులుబాట్లు కల్పించటం లేదు అని ట్రైబల్ ఏరియాల్లోని ప్రజలు భావిస్తున్నారు. వారి నివాస ప్రాంతాలకు వెళ్లటానికి ప్రభుత్వ సంస్థలు వెనుకాడటానికి కారణం, మావోయిస్టుల దాడులే కాకుండా, సరియైన రహదార్లు, రవాణా సౌకర్యాలు లేకపోవటం వల్ల ట్రైబల్స్‌కు ప్రభుత్వపరంగా అందాల్సిన సహాయాలు అందటం లేదని అధికారులు అంటున్నారు! ఆ మధ్య ప్రభుత్వాధికారులతో పాటు పోలీసు బలగాలను కూడా తోడుగా పంపిన సంఘటనలు వున్నాయి. కానీ పోలీసులు ఉద్యోగస్తుల వెంబడి వుండటంతో ట్రైబల్స్ ఆ సహాయాలు అందుకోవటానికి వెనుకాడారు. అదీగాకుండా, మావోయిస్టులు, ఎవరైతే ఇలాంటి సహాయాలను కోరుతున్నారో వారిపై పగబట్టి హత మార్చటంతో ట్రైబల్స్ భయపడుతున్నారు. రోడ్లు వేసే విషయంలో కూడా మావోయిస్టులు కాంట్రాక్టర్లను బెదిరించి, అడ్డగించి నిర్మాణ పనులుజరుగకుండా చేసిన ఘటనలున్నాయి. అయితే ప్రస్తుతం పరిస్థితులు క్రమేపీ మారుతున్నాయి. నిత్యం మావోయిస్టుల వల్ల వారి ప్రాంతాలలో సంఘర్షణలు జరుగుతుండటం - ఆ ఏరియా వారు ఇష్టపడటం లేదు. రావలసిన బెనిఫిట్స్ కూడా రాకుండాపోతున్నాయని మావోయిస్టుల మీద కినుక వహిస్తున్నారని గూడా తెలుస్తున్నది. ఈ ఘర్షణల్లో ట్రైబల్ ప్రాంతవాసులే ప్రాణాలు పోగొట్టుకోవటం కూడా పల్లెల్లోని వారికి నచ్చటం లేదు. ఒక విధంగా అన్నలే దీనికి కారణం అన్న భావన కూడా క్రమేపీ పెరుగుతున్నది. ప్రభుత్వ బలగాలు, మావోయిస్టుల మధ్యవారి పరిస్థితి ముందు గొయ్యి వెనుక నుయ్యి అవటంతో వారు మావోయిస్టులకు దూరమవుతున్నారు. వారిలో కూడా విద్యావంతులు పెరుగుతుండటంతో ఈ సుదీర్ఘ పోరాటాలు అనవసరం అని వారి ద్వారా పరిస్థితులు అర్థం చేసుకొని మార్పు వైపు చూస్తున్నారు! మావోయిస్టు కేడర్లలో ఎక్కువమంది ట్రైబల్ యువకులే చనిపోవటంవారు భరించలేకపోతున్నారు! ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం తలపెట్టిన 'ఆపరేషన్ ప్రహార్' వల్ల ఎక్కువమంది మావోయిస్టులు చనిపోవటం, సరెండర్ కావటం జరిగింది! అయితే ట్రైబల్ హక్కుల కోసం పోరాడుతున్న యాక్టివిస్టు కూడా ఘర్షణలలో ప్రాణాలు కోల్పోతుండటంతో సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్స్ ప్రభుత్వానికి సమస్య పరిష్కారంలో 'యాక్టివిస్ట్స్ ప్రాణాలు కోల్పోతున్నారు మేము సహించం' అనికూడా హెచ్చరిస్తున్నారు. మావోయిస్టులుకూడా ఒక విషయాన్ని గుర్తించి వారి పోరాటాలు వృథా అవుతున్నాయని, వారనుకున్న లక్ష్యం నెరవేరటంలేదని తెలుసుకొని ఈ ఫలితంలేని పోరాటాన్ని ఆపుటే శ్రేయస్కరం! తుపాకి గొట్టం ద్వారా సామాజిక మార్పురావటం దాదాపుఅసాధ్యం అని ఇప్పటికైనా వారికి అర్థం అయ్యేవుంటుంది! అమాయకులు ముఖ్యంగా అడవుల్లో నివసించేవారు, పోలీసులకు మావోయిస్టులకు మధ్యజరిగే యుద్ధంలో అనవసరంగా బలవుతున్నారు. కాలానికి ఎదురీదటం అనవసరం! కళ్ల ముందు ఆవిష్కరించబడుతున్న మార్పులను, నిజాలను మావోయిస్టులు చూడక తప్పదు! ఈసమస్యకు పరిష్కారం వారే!. ●

# ప్రశ్నార్థకమవుతున్న పార్టీల ఉనికి!

జోస్యుల వేణుగోపాల్

ప్రజాస్వామ్య పునాదులపై నిర్మించబడని పార్టీల ఉనికి కొన్ని సందర్భాల్లో ప్రశ్నార్థకమవుతుంది. మన దేశాన్ని బ్రిటిష్ వారు పరిపాలించినంతకాలం వారి పరిపాలనా పైశాచికత్వాన్ని భరించలేని భారతదేశ ప్రజల్లో ఎక్కువశాతం నాడు నిస్వార్థంగా స్వాతంత్ర్యం కోసం పోరాడిన నాయకులతో కూడిన జాతీయ కాంగ్రెస్‌పై అభిమానాన్ని నరనరాన నింపుకుని ఆ పార్టీ అంటేనే ఒక వైబ్రేషన్‌గా పార్టీని అభిమానించే ప్రజలు నేటికీ చాలామంది ఉన్నారు. నాడు ఎప్పుడూనిస్వార్థంగా ప్రజాసమస్యలపైన పోరాటాలు చేసేకమ్యూనిస్టు పార్టీ, ఇంకా కొన్ని చిన్న పార్టీలు ఉన్నా, కాంగ్రెస్ ప్రాభవం ఎక్కువగా ఉండేది. పాలనాపరంగా కొన్ని అసంబద్ధ నిర్ణయాలు చోటుచేసుకున్నా దేశ సార్వభౌమాధికారం పట్ల రాజీ లేకుండా పనిచేయడం వల్ల ఇందిరాగాంధీ గారి కాలం వరకు ప్రజల్లో ఆ పార్టీపై అభిమానం తగ్గలేదు. తర్వాత తరంలో అన్ని పార్టీల్లో కొత్త నాయకత్వం వచ్చి ఆలోచనల్లో మార్పు కారణంగా ఏకాభిప్రాయం కుదరక అధికార కుమ్ములాటలో అనేక రాష్ట్రాల్లో ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో నాయకులే కొత్త పార్టీల పేరుతో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి అధికారంలోకి రావడం జరిగింది. తర్వాత అధికార జనతా పార్టీలో భాగమైన బి.జె.పి. జాతీయ పార్టీగా కొంతకాలానికి అధికారంలోకి వచ్చింది. కాలక్రమేణా జాతీయ భావం కొరవడిన కారణంగా జాతీయ పార్టీలు తమతానులో ముక్కలైన ప్రాంతీయ పార్టీలతో తామే అధికారం కోసం పోరాడాల్సి వస్తోంది. ఇక రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలు ప్రాంతీయ రాజకీయంతో తామే అధికారంలో ఉండాలనే కాన్సెప్ట్‌తో ప్రజలతో పనిలేకుండా కార్పొరేట్ సంస్థల్లోని ఉత్పత్తుల్లా ప్రభుత్వాలను ప్రమోట్ చేసుకుంటూ, ఎదుటి పార్టీవాళ్ళ ఉనికిని ఊడలతో సహా పెకలించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలకు చేసే మేలు తగ్గడంతో ప్రజల మనసుల్లో పార్టీలకు సుస్థిర స్థానంలేక 'ఎప్పటికెయ్యది ప్రస్తుతమో' అన్నట్లుగా గెలిపిస్తున్నారు. జాతీయస్థాయిలోనే ఫిరాయింపులను ప్రోత్సహించి వాటికి సరికొత్త భాష్యం చెప్పి ప్రభుత్వాలను కూల్చేయడం, ప్రశ్నించే వారి పెదవులను పదవులతో నొక్కేయడం, లేదా జైల్లో కుక్కేయడం లాంటి




పనులతో రాష్ట్రంలోనో, దేశంలోనో తామునాయకత్వం వహించకపోతే ప్రజలకు భవిష్యత్తే ఉండదనే భ్రమల్లో ఉంచాలనుకోవడంతో తాత్కాలికంగా గెలిచినా, ప్రజల మనస్సుల్లో శాశ్వతంగా ఏ పార్టీ నిలిచి ఉండడం లేదు. అనేక రాష్ట్రాల్లో అధికారమే పరమావధిగా పార్టీపరంగా శత్రువర్గంతో కూడా జతకట్టే జాతీయ పార్టీలు పైకి తిట్టుకుంటూ లోపల అధికారాన్ని పంచుకునే ప్రాంతీయ పార్టీలు, ప్రజా సమస్యలను సాంతం మరచిపోయి ఉచితాలఎరలో జనాన్ని ఉతికి ఆరేసి, ఎలక్షన్ల సమయంలో అంతకుమించి అంటూ ఆఫర్లు ప్రకటిస్తూ, ప్రతి నియోజకవర్గంలో నాయకులు కాకుండా పార్టీ వ్యూహకర్తలను మోహరిస్తూ, విజయంకోసం తపిస్తున్న కారణంగా ప్రజలలో ఏహ్య భావం ఏర్పడి అధికారంలో ఉన్నా, లేకున్నా నాయకులను ప్రజలు పట్టించుకోవడం మానేశారు. ఒకసారి నెత్తినబెట్టుకున్న ప్రజలు మరోసారి అధః పాతాళానికి విసురుతున్నారు. విశాలమైన దేశాన్ని లేదా రాష్ట్రాన్ని పరిపాలించేవారికి విస్తృతమైన ఆలోచనా పరిధి లేకుండా రాచరికపు పోకడలతో వందిమాగధ తనంతో తనచుట్టూ కోటగోడలాంటి కోటరీ నిర్మించుకుని నలుగురు సలహా సూచనదార్లు, నలుగురు కన్సల్టెంట్లు, మరో పది మంది కార్పొరేట్ వ్యాపారస్థుల దన్నుతోపార్టీని నడపాలను కోవడం, పరిపాలనా పరిధిని కుదించి పాత ప్రభుత్వాలపై, వ్యక్తులపై వ్యక్తిగత అసంబద్ధ విమర్శలతో తమ క్రియా శూన్యతను దాటవేస్తూ ఐదేళ్ళు నెట్టేయాలనుకోవడం, మళ్ళీ అధికారం పట్టేయాలనుకోవడంతో తెలివి మీరిన ప్రజలు తమ ఓటుతో లెక్కలు సరిచేసి చుక్కలు చూపిస్తున్నారు. పరిమితంగా ముగ్గురు, నలుగురుచేతుల్లో అధికారం మూట గట్టి అధికారులను, ప్రజా ప్రతినిధులను మూలనబెట్టి, ప్రజల కళ్ళకు పరదాలు అడ్డుపెట్టి, ఉచితాలు మూటగట్టి ఇంటికి పంపినంత మాత్రాన ప్రజల మనసు గెలవలేరనేది అనేక సందర్భాల్లో ఋజువైన సత్యం. అభిమానాన్ని కూడా మనసులో పెట్టుకొని మగ్గిపోవాల్సిన పరిస్థితులు కల్పిస్తున్న నేటి నాయకత్వాల్లో విభిన్న సమాహారమైన అనేక పార్టీ లలో ఇంకా మిగిలి ఉన్న పాతతరం నాయకులు విలువల తో కూడిన రాజకీయానికి ప్రాధాన్యతనిచ్చితద్వారా ప్రజా భిమానం చూరగొనే విధంగా మార్పు తీసుకురావాలి. పార్టీలతో పనిలేకుండా ప్రజలందరినీ తమవారుగా భావించే పాలకులు ఓడినా, గెలిచినా ప్రజల మనసుల్లో నిలిచే ఉంటారనేది మాత్రం సత్యం. ●

# పరిష్కారం లేని సమస్యలుండవు!

రుద్రరాజు

ప్రతి ఒక్కరి జీవితంలో మరణం అనేది తథ్యం అయితే ఆ మరణం అనేది సహజం అయితేనే ఆ జీవితానికి సార్థకత. అయితే నేటి సమాజంలో జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కోలేక, మారుతున్న జీవన పరిస్థితులలో మనిషి మనోధైర్యాన్ని కోల్పోతున్నాడు. చిన్న అపజయాన్ని కూడా తట్టుకోలేకపోతున్నాడు. చిన్న చిన్న సమస్యలను సైతం భూతద్దంలో చూస్తూ భయపడిపోయి ఆత్మహత్యలకు పాల్పడేవారు ప్రస్తుత పరిస్థితుల్లో అధికమవుతున్నారు. ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిలో ఎక్కువ మంది క్షణికావేశంలో తీసుకుంటున్న నిర్ణయాలే ఎక్కువగా ఉంటున్నాయి. ఈ సృష్టిలో విచక్షణా శక్తి ఉన్న ఏకైక జీవి మనిషి మాత్రమే. ఇతర ఏ జీవులకు మేధస్సు లేదు. మేధస్సు కలిగిన మనిషి మాత్రం అవివేకంగా బలవంతంగా నిండు ప్రాణాన్ని తనకు తానుగా బలిపెట్టుకుంటున్నాడు. చిత్రం ఏమిటంటే సృష్టిలో ఏ ఒక్క ఇతర జీవి కూడా ఆత్మహత్యకు పాల్పడడం లేదు. ఓ కష్టం, ఓ నష్టం, ఓ ఆవేదన, ఓ ఆవేశం, ఆక్రోశం, అనిశ్చితి, అభద్రత, ఇలా ఏదో ఒక కారణంతో ఒత్తిడి పెంచుకుని ఒక్క క్షణంలో విలువైన ప్రాణాలను తీసుకుంటున్నాడు మేధస్సు కలిగిన మనిషి. కారణం పరిష్కారం ఉన్న సమస్యలను కూడా ఎదుర్కోలేని మానసిక బలహీనత. దాని కారణంగానే జీవన యానంలో నిండు ప్రాణాన్ని నిలువునా తీసుకుంటున్నాడు. ఏళ్ల తరబడి ఎంతో అపురూపంగా తీర్చిదిద్దుకున్న ఒక నిండు ప్రాణాన్ని ఎలా తీసుకోవాలనిపిస్తున్నది. చావడానికి ఎంత ధైర్యం కాదు కాదు ఎంత బలహీనత. మేధస్సు కలిగిన మనిషి ఎందుకు ఇలా పిరికివాడైపోతున్నాడు. కాలక్రమేణా కాలంతోపాటు జీవనశైలిలో చాలా మార్పులు వచ్చాయి. పూర్వం ఉండే ప్రేమలు అప్యాయతలు బంధాలు క్రమేపీ పలుచనైపోయాయి. వ్యక్తిగత కుటుంబాల ప్రాబల్యం పెరిగిపోయాయి. అందమైన జీవితంలో ఆనంద క్షణాలు కనుమరుగవుతున్నాయి. ఆర్థిక సమస్యలతో ఒకరు, కుటుంబ కలహాలతో మరొకరు, భర్త వేధిస్తున్నాడని తల్లిదండ్రులు మందలించారని ప్రేమ విఫలమైందని, ఆకతాయిలు వేధించారని, సెల్‌ఫోన్ కొనివ్వలేదని కారణమేదైనా కావచ్చు క్షణికావేశంతో ఎందరో మృత్యుఒడిని ఆశ్రయిస్తున్నారు. కుటుంబంలో ఎవరికి ఎలాంటి బాధలు వచ్చినా, ఆపదలు ఎదురైనా మిగిలిన కుటుంబ సభ్యులంతా మద్దతుగా నిలిచి సదరు వ్యక్తిలో ఆత్మస్థైర్యాన్ని నింపేవారు. ఒకరికొకరు తోడు



గా ఉండేవారు. కానీ ప్రస్తుతం వ్యక్తిగత కుటుంబాల విస్తృతి వలన ఆ వ్యవస్థ కనుమరుగైపోయింది. క్రమంగా సమస్యలు అధికమవుతున్నాయి. ధైర్యం చెప్పేవారు కరువవడంతో సున్నిత మనస్తత్వం కలిగిన వారు చిన్న ఒత్తిడులకే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దాంపత్యంలో అభిప్రాయబేధాలు, గృహహింస, నయంకాని జబ్బులు, అవాంఛిత గర్భం, కుటుంబ యజమాని చనిపోవడం, సంతానం, ప్రేమ వివాహం చేసుకోవడం అనువంశిక జన్యులోపాలు కుటుంబంలో ఎవరి అండదండలు లేకపోవడం ఇలా కుటుంబ నేపథ్యంలో జరిగే సంఘటనలు ఆత్మహత్యలను ప్రేరేపిస్తున్నాయి. ప్రేమించిన వ్యక్తి నిరాకరించారని, ప్రేమించి మోసం చేశారని, వివాహానికి తల్లిదండ్రులు అంగీకరించలేదని ఆత్మహత్యలు చేసుకునే యువత ఎంతోమంది తనకు ఎంతో ప్రేమను పంచిన జన్మనిచ్చిన తల్లిదండ్రులు తోబుట్టువులు, బంధువులు ఎందరో ఉంటారు. వారందర్నీ శోకంలో ముంచి ఆత్మహత్యకు పాల్పడి సాధించేదేముంది. ఇది గ్రహించక ఎందరో బలవంతాన ప్రాణాలు తీసుకుంటున్నారు. కాలక్షేపం కోసం సరదా కోసం ఆడే ఆటలు కూడా ప్రాణాలు తీసేస్తున్నాయి. బ్లూవెల్ వంటి కిల్లర్ గేమ్ ఇప్పుడు ఆత్మహత్యలకు పురిగొల్పుతోంది. సామాజిక మాధ్యమాల అందుబాటులోకి వచ్చిన తరువాత ఒంటరిగా ఉండేయువత వాటి మాయలో పడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. పరీక్షలలో ఫెయిల్ అయ్యామని, మంచి మార్కులు రాలేదని, మంచి ర్యాంక్ రాలేదని తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న లక్ష్యాలు చేరుకోలేకపోయాఇ అని నిలువునా ప్రాణాలు తీసుకుంటున్నవారు అనేకులు. దీనికి ప్రధానంగా తల్లిదండ్రులది లోపం. పిల్లల సామర్థ్యాన్ని గుర్తించకుండా పొరుగు పిల్లతో పోల్చిపిల్లలకు లక్ష్యాలు ఇవ్వడం వలన ఇవి ఎక్కువగా జరుగుతున్నాయని మానసిక వైద్యులు చెబుతున్నారు. చిత్రం ఏమిటంటే నూటికి 98 శాతం మార్కులు వచ్చిన వాళ్ల కూడా 99 మార్కులు రాలేదని ఆత్మహత్యలు చేసుకున్నవాళ్లు లేకపోలేదు. నేటి విద్యావిధానంలో అవాంఛనీయ పోటీ నెలకొని ఉంది. మాదక ద్రవ్యాలు తీసుకునేవారు, మద్యం తాగేవారు క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకుంటున్న సందర్భాలు కోకొల్లలు. మద్యం, డ్రగ్స్ మనిషిలో విచక్షణ కోల్పోయేలా చేస్తాయి. క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడేలా పురిగొల్పుతాయి. ఈ మధ్యకాలంలో రైతు ఆత్మహత్యలు బాగా పెరిగిపోయాయి. పంట కోసం కుటుంబ పోషణ కోసం తీసుకున్న రుణాలు పెరిగి రుణగ్రస్తతకు గురైనప్పుడు అవి తీర్చలేం అనేభీతితో ప్రాణాలు తీసుకుంటున్న చిన్న రైతులు అనేక మంది. వరుసగా పంట నష్టపోతున్న రైతులు కూడా ఈ దురాఘాతానికి పాల్పడుతున్నారు. కుటుంబం మొత్తాన్ని అనాథులు చేస్తున్నారు. ప్రతి సమస్యకు కచ్చితంగా పరిష్కారం ఉంటుంది. పరిష్కారం లేకుండా ఏసమస్య ఉండదు అని గమనించాలి. ధైర్యాన్ని కోల్పోకుండా ప్రతి అడుగుని ఒక సవాల్‌గా తీసుకోవాలి. చావు దేనికీ సమాధానం కాదు. ●

# వైద్యుల నిరసనలతో 23 మంది రోగులు మృతి

## సుప్రీంకు నివేదిక ఇచ్చిన బెంగాల్ ప్రభుత్వం



**కోల్‌కత్తా, సెప్టెంబరు 9:** ట్రైనీడాక్టర్‌పై హత్యాచారం కేసుకుసంబంధించి సుప్రీం సోమవారం విచారణచేపట్టింది. సిబిఐ దర్యాప్తు నివేదికను అందచేసేందుకు మరో వారం రోజులు గడువు పొడిగించింది. అంటే 17వ తేదీలోపు నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. రాష్ట్రవైద్యుల నిరసనలతో ఇప్పటివరకూ 23 మంది ప్రాణాలు కోల్పోయారని బెంగాల్‌ప్రభుత్వం సుప్రీంకోర్టుకు నివేదించింది. సిబిఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ ఫోరెన్సిక్ నివేదిక కోసం నమూనాలను ఢిల్లీ ఎయిమ్స్‌కు పంపాలనుకుంటున్నట్లు చెప్పారు. మావద్ద ఫోరెన్సిక్ నివేదిక ఉందని, ఆ మృతదేహాన్ని ఉదయం 9.30 గంటలకు గుర్తించారని, ఆమెను అర్ధనగ్న స్థితిలో గుర్తించారని, అప్పుడు అక్కడ నమూనాలు సేకరించి బెంగాల్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారని అయితే ఇపుడు ఆ నమూనాలను ఎయిమ్స్‌కు పంపించాలని సిబిఐ నిర్ణయం తీసుకుందని తెలిపారు. దీనిపై కోర్టు స్పందిస్తూ మంగళవారానికి కేసు వాయిదా వేస్తున్నామని, కొత్తగా నివేదిక ఇవ్వాలని సిబిఐని ఆదేశిస్తున్నట్లు సుప్రీం న్యాయమూర్తులు వెల్లడించారు. దర్యాప్తులో ఎలా కొనసాగాలో మేం సిబిఐకి చెప్పదలుచుకోలేదని అన్నారు. బెంగాల్ తరపున వాదించిన సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ మాట్లాడుతూ ఘటన వెలుగుచూసిన రోజున మధ్యాహ్నం 1.47గంటలకు డెత్ సర్టిఫికేట్ ఇచ్చారని తెలిపారు. తర్వాత 2.55 గంటలకు అసహజమరణంగా కేసు నమోదయిందని చెప్పగా ఆ అసహజ మరణం నివేదికపై స్పష్టత రావాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు. ఆరోజు రికార్డయిన సిసిటివి ఫుటేజిని సిబిఐకి ఇచ్చారా అని రాష్ట్రాన్ని ప్రశ్నించారు. గత విచారణలో వైద్యుల నిరసనలపై సుప్రీం కీలక వ్యాఖ్యలుచేసింది. ఎలాంటి చర్యలు తీసుకోవద్దని బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆందోళన చేస్తున్న వైద్యులు వెంటనే విధుల్లో చేరాలని కోరింది. విధుల్లో చేరిన తర్వాత వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని అధికారులకు సూచించింది. ఈ అంశాన్ని మరోసారి ప్రస్తావించిన ధర్మాసనం వైద్యుల భద్రత కోసం ఎలాంటి చర్యలు తీసుకున్నారని బెంగాల్ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.

సుప్రీం ఆదేశాలతో ఆర్జీకర్ ఆసుపత్రివద్ద రక్షణ కల్పిస్తున్న సిఐఎస్‌ఎఫ్‌కు బెంగాల్ ప్రభుత్వం సహకరించడంలేదని కేంద్రం సుప్రీంకోర్టుకు వివరించింది. కనీస సదుపాయాలులేక మహిళా సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని తెలిపింది. బెంగాల్‌ప్రభుత్వం, సిఐఎస్‌ఎఫ్ వెంటనే ఆ సమస్యను పరిష్కరించుకోవాలని ఈరోజు రాత్రిలోగా వారికి అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించింది. అన్ని సోషల్ మీడియాల్లోను మృతురాలికి సంబంధించిన దృశ్యాలను తక్షణమే తొలగించాలని కోర్టు ఆదేశించింది. అలాగే నిరసన చేస్తున్న వైద్యులు వెంటనే విధుల్లో చేరాలని చీఫ్‌జస్టిస్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రంలోపు వైద్యులు విధుల్లో చేరితే వారిపై ఎలాంటిచర్యలు తీసుకోవద్దని కోర్టు స్పష్టం చేసింది. విధుల్లోకి రాకపోతే వారిపై చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని వెల్లడించింది.



## తెలుగు కేవలం భాషకాదు.. ఒక సంస్కృతి, సంప్రదాయం భారత జాతీయగీతం అన్ని రాష్ట్రాలను ప్రతిబింబిస్తుంది: రాహుల్

**డల్లాస్, సెప్టెంబరు 9:** భారత దేశంభిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తున్నదని, భాషలు సంప్రదాయాలు పేరుతో ఎవరినీ వేరుచేసి చూడొద్దని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తెలుగుభాషగురించి ఆయన ప్రత్యేకించి ప్రస్తావించారు. భారత జాతీయ గీతం అన్ని రాష్ట్రాలను ప్రతిబింబిస్తుందని, సమానంగా చూపిస్తుందని, అంతేకానీ ఒక రాష్ట్రం బెస్ట్ మరో రాష్ట్ర సెకండ్ బెస్ట్ అని అందులో ఎక్కడా ఉండదన్నారు. ఈ గీతం మన దేశాన్ని రాష్ట్రాల సమాఖ్యగా చెపుతున్నది,. అప్పుడు ఒక రాష్ట్రం కంటే ఇంకోరాష్ట్రం ఎక్కువా కాదు. తక్కువా కాదు. అలాగేభాష సాంప్రదాయాలు కూడా అని తమిళం మాట్లాడేవారు మాకు నచ్చరని, హిందీ మాట్లాడేవారే ఇష్టమనం మనం చెప్పడంసరికాదని రాహుల్ అన్నారు. ఇపుడు తెలుగునే తీసుకోండి.

మనం తెలుగు అని చెపుతున్నపుడు అది కేవలం భాషకాదు. ఒక చరిత్ర, ఒక సంప్రదాయం, సంస్కృతి. హిందీతోపోలిస్తే తెలుగుభాష అంతముఖ్యం కాదని ఒకవేళ ఆ రాష్ట్రప్రజలకు మీరు చెప్పి నట్లయితే వారిని మీరు అవమానించినట్లే. అలా పోలుస్తూ తెలుగు చరిత్ర అక్కడి సంప్ర దాయం, సంస్కృతి పూర్వీకులు ముఖ్యంకాదని మీరు చెప్పినట్లేనని కాంగ్రెస్ ఎంపి అన్నారు. ఈ చిన్న తేడాను కొందరు అర్థం చేసుకోక పోవడం వల్లే భారత్‌లో దీనికోసం పోరాటం జరుగుతోందంటూ బిజెపిపై రాహుల్ విమర్శల దాడి చేసారు.

## ఇజ్రాయెల్, హమాస్ యుద్ధంలో జోక్యం చేసుకోలేం

### వెల్లడించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ఇజ్రాయెల్, హమాస్ మధ్య జరుగుతోన్న యుద్ధానికి సంబంధించిన అంశంపై దాఖలైన పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఇజ్రాయెల్‌కు భారత్ ఆయుధాలు, మిలిటరీ పరికరాల ఎగుమతిని నిలిపివేయాలని కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ కోర్టులో వ్యాజ్యం దాఖలైంది. దేశవిదేశాంగ విధానపరమైన నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకోలేమని వెల్లడించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది. ఈ విధంగా ఆదేశిస్తే ఆయుధాల ఎగుమతిలో భాగమైన సంస్థలు ఒప్పందాలు ఉల్లంఘించాయంటూ దావాలను ఎదుర్కొనే ప్రమాదం ఉంటుందని, అందుకే ఆ సంస్థలను నిలువరించలేమని కోర్టు పేర్కొంది. ఇలాంటి విషయాలు విదేశాంగ విధానంపై ప్రభావం చూపుతాయని వ్యాఖ్యానించింది. అశోక్‌కుమార్ శర్మ, మరికొందరు వ్యక్తుల తరఫున సీనియర్ న్యాయవాది ప్రశాంత్‌భూషణ్ ఈ పిల్ వేశారు. ఇజ్రాయెల్‌కు ఆయుధాలు సరఫరా చేసే భారతీయ సంస్థల లైసెన్స్ రద్దు చేసేలా కేంద్రాన్ని ఆదేశించాలని అందులో పేర్కొన్నారు. గత ఏడాది అక్టోబర్ 7న హమాస్ దాడి చేయడంతో ప్రతీకారంగా ఇజ్రాయెల్ మొదలుపెట్టిన పోరు అంతర్జాతీయంగా తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. గాజాలో రెండు వర్గాల మధ్య జరుగుతోన్న ఈ యుద్ధంలో 40 వేల మందికిపైగా పాలస్తీనావాసులు ప్రాణాలు కోల్పోయారని స్థానిక ఆరోగ్య విభాగం వెల్లడించింది. హమాస్ దాడిని ఖండించిన భారత్ చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని రెండు వర్గాలకు సూచిస్తోంది. అలాగే కాల్పుల విరమణ ఒప్పందం ఆలస్య మవుతుండటం, ఇటీవల ఆరుగురు బందీలు మృతి చెందడంపై తీవ్ర ఆందోళన వ్యక్తమవు తోంది. చర్చలు ఫలప్రదం కావడానికి తగిన ప్రయత్నాలను నెతన్యాహు చేయడం లేదన్న కోణంలో అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

## వైద్యురాలి తల్లిదండ్రులకు లంచం ఇవ్వలేదు..

### ఆరోపణలు తోసిపుచ్చిన బెంగాల్ సిఎం మమతా బెనర్జీ



**కోల్‌కతా, సెప్టెంబరు 9:** కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసు దర్యాప్తులో పోలీసులకు అక్రమాలకు పాల్పడ్డారంటూ బాధితురాలి తల్లిదండ్రులు చేసిన ఆరోపణలపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. వారు చేసిన ఆరోపణలను దీదీ కొట్టిపారేశారు. తమ ప్రభుత్వంపై అపనిందలు వేసే ప్రయత్నమంటూ మండిపడ్డారు. బెంగాల్ ప్రభుత్వాన్ని అపనిందల పాలుచేసే ప్రయత్నం జరుగుతోంది. బాధితురాలి తల్లిదండ్రులకు మేము ఎప్పుడూ డబ్బు ఇవ్వలేదు. ఒక నిండు జీవితాన్ని డబ్బు ఎప్పటికీ భర్తీ చేయలేదు. కానీ వారి కుమార్తె జ్ఞాపకార్థం ఏదైనా మంచి పనిచేయాలని భావిస్తే వారికి మా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చా. ఆ విషయంలో వారు నన్ను ఎప్పుడైనా సంప్రదించవచ్చు. ఎప్పుడే ఏం మాట్లాడాలో నాకు తెలుసు అని దీదీ పేర్కొన్నారు. ఇదంతా కేంద్రంలోని బిజెపి చేస్తున్న కుట్ర. ఇందులో వామపక్షాలు కూడా ఉన్నాయి. మా ప్రభుత్వంపై కుట్ర చేస్తున్నాయి. పొరుగు దేశంలోని పరిస్థితులను కూడా తమకు అనుకూలంగా మార్చుకుంటున్నాయి. భారత్, బంగ్లాదేశ్ రెండూ వేర్వేరు దేశాలు అనే విషయాన్ని కూడా మరిచిపోయారు అని మమతా బెనర్జీ ఆరోపించారు. నిరసనలు కొనసాగిస్తున్న వైద్యులు వెంటనే విధుల్లో చేరాలని సిఎం కోరారు. కాగా కేసులో దర్యాప్తులో పోలీసులు అక్రమాలకు పాల్పడ్డారంటూ బాధితురాలి తల్లిదండ్రులు సంచలన ఆరోపణలుచేసిన సంగతి తెలిసిందే. కేసును తప్పుదోవ పట్టించేందుకు పోలీసులు ప్రయత్నించారని హడావుడిగా తమ కుమార్తె దహన సంస్కారాలు పూర్తి చేయించారని తెలిపారు. తమకు లంచం కూడా ఇవ్వచూపారని ఆరోపించారు. ప్రజలకు వాస్తవాలు తెలియనీయకుండా కేసును అణగదొక్కేందుకు పోలీసులు మొదటి నుంచి ప్రయత్నిస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. దీనిపై తాజాగా స్పందించిన దీదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

## సిబిఐకి సవాల్‌గా మారిన బెంగాల్ హత్యాచార కేసు



**కోల్‌కతా, సెప్టెంబరు 9:** పశ్చిమబెంగాల్‌లో వెలుగు చూసిన ఘోర హత్యాచార ఘటన జరిగి సరిగ్గా నెల రోజులవుతోంది. తొలుత బెంగాల్ పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేయగా ఇప్పుడది సిబిఐ పరిధిలో ఉంది. కానీ ఇంతవరకు ఈ విచారణ ఒక కొలిక్కి రాలేదు. దర్యాప్తు సంస్థకు ఈ కేసు సవాల్‌గా మారిందని తెలుస్తోంది. దీనిపై సిబిఐ అధికారి ఒకరు మీడియాతో మాట్లాడారు. నేరం జరిగిన ప్రాంతంలో తగిన ఆధారాలు లభించకపోవడంతో, ఆ ప్రభావం దర్యాప్తుపై పడుతోందన్నారు. ఆ డాక్టర్ మృతదేహం దొరికిన మరుసటి రోజు సెమినార్ హాల్ సమీపంలో ఉన్న రెస్ట్‌రూం, టాయిలెట్‌ను కూల్చివేయాలని ఆర్జీకర్ వైద్య కళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ ఆదేశించినట్లు సిబిఐ గుర్తించింది. అప్పుడే కీలక ఆధారాలు మిస్ అయినట్లు తాము అనుమానిస్తున్నట్లు చెప్పారు. అలాగే మృతదేహాన్ని గుర్తించిన వెంటనే సెమినార్ హాల్ వద్ద భారీగా జనం గుమిగూడినట్లుగా ఉన్న ఒక వీడియో వైరల్ అయింది. ఈ ఘటనకు నిరసగా ఆగస్టు 14న అర్ధరాత్రి చేపట్టిన ఆందోళన ఆసుపత్రిలో విధ్వంసానికి దారితీసింది. ఈ రెండు సందర్భాల్లో ఆధారాలు ధ్వంసమయ్యాయా? అనే అనుమానాలు తలెత్తాయి. కానీ కోల్‌కతా పోలీసులు అలాంటిదేవీ లేదని వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా ఈ ఘటనపై బాధితురాలి తల్లిదండ్రులు హైకోర్టులో వేసిన పిటిషన్‌లో గ్యాంగ్ రేప్ జరిగి ఉండవచ్చని అనుమానాలు లెవనెత్తారు. ఆధారాలు మొత్తం తారుమారయ్యాయని ఆరోపించారు. ఈ పరిణామాలన్నింటిని ఉద్దేశించి సిబిఐ అధికారి మాట్లాడుతూ ఈ కేసులో తగిన ఆధారాలు లేవు. అందుకే మా అధికారులు తొందరగా ఓ కొలిక్కి రాలేకపోతున్నారు. డిఎన్‌ఎ ఫలితం, ఘటనాస్థలంలో లభించిన ఆధారాలు, పలువురిని ప్రశ్నించిన మీదట లభించిన వివరాల ప్రకారం ఆ డాక్టర్‌పై జరిగిన దాడిలో ఒకరికి మించి వ్యక్తుల ప్రమేయం లేదని వెల్లడయింది. ఘటనాస్థలంలో సేకరించిన నమూనాలు, రాయ్ నమూనాలతో మ్యాచ్ అయ్యాయి అని అన్నారు. ఇదిలా ఉండగా అసలైన నేరస్తుల కాపాడేందుకు సంజయ్‌ను ఇరికించారని అతడి తరఫు న్యాయవాది వాదిస్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు కేసు విచారణలో భాగంగా ఆసుపత్రిలో చోటుచేసుకున్న ఆర్థిక అవకతవకలు వెలుగులోకి వచ్చాయి. దాంతో మాజీ ప్రిన్సిపల్ ఘోష్‌తో సహా మరో ముగ్గురిని సిబిఐ అరెస్టు చేసింది. ఇడి కూడా ఈ అక్రమాలను విచారిస్తోంది. అర్జీకర్ ఆసుపత్రిలోని సెమినార్ రూమ్‌లో ఆగస్టు 9న పిజి విద్యార్థి విగత జీవిగా కనిపించి ఉండటాన్ని గుర్తించారు. తొలుత ఆత్మహత్య చేసుకుందని అధికారులు చెప్పినప్పటికీ హత్యాచారమని దర్యాప్తులో గుర్తించారు.

## వంతెనతోపాటు కొట్టుకుపోయిన ట్రక్కులు, కార్లు

### ఉత్తర వియత్నాంలో పెను వరద బీభత్సం



**హనోయ్, సెప్టెంబరు 9:** అత్యంత శక్తివంతమైన టైఫూన్ యాగి ప్రభావంతో వియత్నాం వణికిపోయింది. వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో మరణించిన వారి సంఖ్య 59 కి చేరింది. ఉత్తర వియత్నాంలో అనేక నదులు ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్నాయి. వరదల కారణంగా ఓ ఉక్కు వంతెన కూలిపోయిన ఘటనలో అనేక కార్లు, ట్రక్కులు కొట్టుకుపోయాయి. మరో ఘటనలో 20 మంది ప్రయాణికులతో కూడిన బస్సు కూడా వరద ప్రవాహంలో కొట్టుకుపోయింది. ఉత్తర వియత్నాంలోని ఫుతో ప్రావిన్స్‌లో రెడ్ నదిపై నిర్మించిన ఉక్కు వంతెన కూలిపోయింది. ఈ ఘటనలో 10 కార్లు, ట్రక్కులు, రెండు బైక్‌లు నీళ్లలో పడిపోయినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ముగ్గుర్ని బయటకు తీసుకురాగా.. మరో 13 మంది గల్లంతయ్యారు. మరో ప్రావిన్సు కావో బాంగ్‌లో వరదలకు కొండచరియలు విరిగిపడ్డాయి. ఆ జల ప్రవాహంలో 20 మంది ప్రయాణికులతో కూడిన ఓ బస్సు కొట్టుకుపోయింది. సహాయక బృందాలు రంగంలోకి దిగినప్పటికీ ఘటన ప్రదేశానికి చేరుకోలేక ఆగిపోయాయి. యాగి టైఫూన్ శనివారం వియత్నాం తీరం దాటగా ఆ సమయంలో అక్కడి ఉత్తర తీరప్రాంతాలు వణికి పోయాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో 30 లక్షల మందికిపైగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లక్షల హెక్టార్లలో పంట నష్టం వాటిల్లినట్లు అంచనా. ఈ ప్రాంతాన్ని తాకిన అత్యంత శక్తివంతమైన టైఫూన్‌లలో 'యాగి'ని ఒకటిగా పేర్కొంటున్నారు.



## న్యూఢిల్లీలో బాణాసంచాపై నిషేధం

### కాలుష్యం కట్టడికి చర్యలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** రాబోయే శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశ రాజధాని నగరంలో కాలుష్య నియంత్రణే లక్ష్యంగా బాణసంచా తయారీ, విక్రయాలపై నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిషేధం వచ్చే యేడాది జనవరి 1 వరకు అమలులో ఉంటుందని ఢిల్లీ పర్యావరణ శాఖమంత్రి గోపాల్‌రాయ్ వెల్లడించారు. బాణసంచా ఆన్‌లైన్‌లో విక్రయం, డెలివరీలకు సైతం ఈ నిషేధం వర్తిస్తుందని తెలిపారు. ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేసేందుకు ఢిల్లీ పోలీసు, ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ, రెవెన్యూ శాఖల సమన్వయంతో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఢిల్లీలో వాయు కాలుష్యాన్ని నియంత్రించడమే లక్ష్యంగా నిర్దేశించుకున్న 21 ఫోకస్ పాయింట్ల ఆధారంగా శీతాకాల కార్యాచరణ ప్రణాళికలో భాగంగానే తాజా నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

## భారత్‌తో పారదర్శక సత్సంబంధాలు అభిలషిస్తున్నాం

### బంగ్లా సారథి మహమ్మద్ యూనస్




**ఢాకా, సెప్టెంబరు 9:** భారత్‌తో సత్సం బంధాలను కోరుకుంటోందని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ పేర్కొన్నారు. ఈ సంబంధాలు సమాన హోదాతో పారదర్శకంగా ఉండాల న్నారు. ఈ విషయాన్ని అక్కడి ప్రభుత్వ న్యూస్ ఏజెన్సీ బిఎస్‌ఎస్ వెల్లడించింది. ఇటీవల ఉద్యమాల్లో పాల్గొన్న విద్యార్థులు, ఇతర వర్గాలతో మహమ్మద్ యూనస్ భేటీ అయ్యారు. దీనిపై అడిగిన ప్రశ్నకు ఆయన సహాయకుడు మహఫుజ్ ఆలం స్పందిస్తూ.. 'మేం భారత్‌తో మంచి సంబంధాలు నెరపాలని భావిస్తున్నాం. ఇవి కచ్చితంగా సమానత్వం, పారదర్శకంగా ఉండాల్సిన అవసరం ఉందని యూనస్ చెప్పారు' అని వెల్లడించారు. పొరుగు దేశాలతో సంబంధాల విషయంలో బంగ్లాదేశ్ పరస్పర గౌరవం ఇస్తుందని పేర్కొన్నారు. సార్క్ (సౌత్ ఏషియన్ అసోసియేషన్ రీజనల్ కోపరేషన్)ను పునరుద్ధరించాలని యూనస్ నొక్కి చెప్పినట్లు ఆలం తెలిపారు. భారత్‌తో కూర్చొని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా రాజకీయ వ్యాఖ్యలు చేస్తున్నారని మహమ్మద్ యూనస్ ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఆమెను అప్పగించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం కోరే వరకు ఆమె భారత్‌లో మౌనంగా ఉండాలన్నారు. లేకపోతే ఆమె వ్యాఖ్యలు ఇరుదేశాల సంబంధా లపై ప్రతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరించారు.

**రాజ్‌నాథ్ ప్రకటనపై ఆశ్చర్యం:** మరోవైపు మన కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ బంగ్లాదేశ్‌పై చేసిన వ్యాఖ్యలపై ఆ దేశ విదేశాంగ శాఖ సలహాదారు ఎండి తౌహిద్ హుస్సేనీ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 'ఆ వ్యాఖ్యలను చూసి నేను ఆందోళన చెందడం కంటే.. ఆశ్చర్యపోయాను. ఆయన అటువంటి వ్యాఖ్యలు ఎందుకు చేశారో నాకు తెలియదు. వాటి వెనక నాకు బలమైన కారణమేదీ కనిపించలేదు' అని అన్నారు. ఇటీవల లఖ్‌నవూలో జరిగిన కమాండర్ కాన్ఫరెన్స్‌లో రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ.. గాజా, ఉక్రెయిన్‌లో పరిస్థితితోపాటు భవిష్యత్తులో వచ్చే సవాళ్లను ఎదుర్కోవడానికి వీలుగా సైనికాధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. అనుకోని ఘటనలు చోటుచేసుకొంటే వెంటనే ఎదుర్కొనేలా ఉండాలని పేర్కొన్నారు.

## మంకీపాక్స్ అనుమానితులకు పరీక్షలు..

### రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని కేంద్రం సూచన



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** దేశంలో తొలిసారి మంకీపాక్స్ అనుమానితుడిని గుర్తించడంతో కేంద్రం అప్రమత్తమై రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కీలక అడ్వైజరీ జారి చేసింది. ఇప్పటికే ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ వ్యాధిని పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా జారీచేసిన హెల్త్ అడ్వైజరీ ప్రకారం భారత్‌లో ఇప్పటి వరకు ఒక్క మంకీపాక్స్ కేసు కూడా నిర్ధారణ కాలేదు. కానీ దీని విషయంలో రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ క్రమంలో ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచించిన వ్యూహాలను అమలు చేయాలని పేర్కొంది. దేశంలో మంకీపాక్స్ క్లస్టర్లను గుర్తించడానికి నేషనల్ ఇంటిగ్రేటెడ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ పని చేస్తోందని పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టుల్లో మంకీపాక్స్ స్క్రీనింగ్ మరింత వేగవంతం చేసినట్లు వెల్లడించింది. అనుమానిత కేసులను పరీక్షించేందుకు వీలుగా ఐసిఎంఆర్ ఆధీనంలోని పరిశోధనాశాలల నెట్‌వర్క్‌ను బలోపేతం చేస్తున్నట్లు హెల్త్ మినిస్ట్రీ పేర్కొంది. రాష్ట్రాలు చర్మ, ఎస్‌టిడి వ్యాధులకు చికిత్స చేసే క్లినిక్స్‌పై దృష్టి పెట్టాలని సూచించింది. వ్యాధి లక్షణాలు కనిపించిన పేషెంట్ల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. ఈ వ్యాధి, దాని వ్యాప్తిపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలిన తెలిపింది. ప్రజల్లో అనవసర భయాలు పొగొట్టేందుకు కృషి చేయాలని కేంద్ర ఆరోగ్యశాఖ తన అడ్వైజరీలో పేర్కొంది. ఈ వ్యాధిని 1958లో తొలిసారి గుర్తించారు. 1970లో మొదటిసారిగా ఓ మనిషికి ఇది సోకింది. ముఖ్యంగా ఉష్ణమండల ఆఫ్రికా దేశాల్లోని మారుమూల గ్రామాల్లో మాత్రమే ఎక్కువగా కనిపించేది. అయితే ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు, ఆరోగ్య విభాగాలు దీనిని నిర్లక్ష్యం చేశాయి. తొలిసారి 2022లో భారీ స్థాయిలో మంకీపాక్స్ వ్యాపించింది. దీంతో ఉలిక్కిపడిన ప్రపంచదేశాలు దీనిపై పరిశోధనలకు నిధులను పెంచాయి. మంకీపాక్స్‌లో రెండు వేరియంట్లు ఉన్నాయి. క్లాడ్ 1, క్లాడ్ 2గా వర్గీకరించారు. ప్రసుత్తం ప్రపంచవ్యాప్తంగా క్లాడ్ 1ఐబి వేరియంట్ వేగంగా వ్యాపించడమే ఆందోళనకు కారణం. లైంగిక సంబంధాల కారణంగా ఈ వేరియంట్ వేగంగా వ్యాపిస్తుంది.

### భారత్‌లో తొలి ఎంపాక్స్ కేసు నిర్ధారణ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** భారత్‌లో మంకీపాక్స్ కేసు నిర్ధారణ అయింది. విదేశాలనుంచి వచ్చిన ఒక యువకుడి నమూనాలను పరీక్షించగా అది పశ్చి ఆఫ్రికాలో వ్యాప్తిలో ఉన్న క్లేడ్-2రకంగా తేలింది. అత్యయక స్థితికి కారణమైన క్లేడ్‌వన్ కాదని,ప్రస్తుతానికి ఆందోళన చెందాల్సి న పనిలేదని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. బాధితుడి ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగానే ఉందని ఆ యువకుడిని ఐసోలేషన్‌లో ఉంచినట్లు తెలిపారు. సేకరించిన నమూ నాలను ప్రయోగశాలలకు పంపిస్తే మంకీపాక్స్ అని నిర్ధారణ అయింది. గతంలో భారత్‌లో వెలుగుచూసిన 30కేసుల తరహాలోనే ఈకేసు ఉందని కేంద్రం ప్రకటించింది. డబ్ల్యుహెచ్ఓ ఇటీవల ప్రకటించిన క్లేడ్‌వన్ ఆందోళనకర వైరస్ కాదని నిర్ధారించింది.



## రామమందిర ట్రస్టు అధ్యక్షుడు గోపాల్‌దాస్ ఆరోగ్యం విషమం

**లక్నో, సెప్టెంబరు 9:** శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు ప్రెసిడెంట్ మహంత్ నృత్యగోపాల్‌దాస్ ఆరోగ్యం క్షీణించింది. ప్రస్తుతం ఆయనను లక్నోలోని మేదాంత ఆసుపత్రిలో చేర్పించారు. ఐసియువార్డులో ఆయనచికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్యం విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఓ డాక్టర్ల బృందం ప్రస్తుతం ఆయన ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నది. మూత్రాశయ, ఉదర సంబంధిత రుగ్మతలతో ఆయన బాధపడుతున్నారు. ఆదివారం సాయంత్రమే ఆయన్ను మేదాంత ఆసుపత్రిలో చేర్చారు. కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొనేందుకు మధు వెళ్లిన సమయంలో ఆయన అస్వస్థతకు గురయ్యారు. తొలుత గ్వాలియర్‌లో ఆయనకు చికిత్స అందించారు. కోలుకోకపోవడంతో ఆయన్ను లక్నోకు తరలించారు.

## హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్‌తో ఆప్ కటీఫ్..

### అన్ని స్థానాల్లోను అభ్యర్థులు పోటీకి..

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 9:** హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీతో పొత్తులు లేనట్లేనని ఆప్ స్పష్టంచేస్తోంది. మొత్తం 90 స్థానాల్లోను తమ పార్టీ అభ్యర్థులను పోటీకి దించుతామని ప్రకటించింది. అంతేకాకుండా మొత్తం 20 మంది అభ్యర్థులతో మొదటి జాబి తాను విడుదలచేసింది. వీరిలో 11 స్థానాల కుగాను ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థుల జాబితాను వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆప్ హర్యానా మాజీ బాస్ సుశీల్‌గుప్తా మాట్లాడుతూ రెండో జాబితాను కూడా సత్వరమే విడుదల చేస్తామని ప్రకటించింది. ఇప్పటివరకూ వేచి చూసేధోరణిలో ఉన్న ఆప్ కాంగ్రెస్‌తో ఇక వీలు కాదని తెగతెంపులుచేసుకున్నట్లు స్పష్టం అవుతోంది. రెండుపార్టీలు కలిసి పోటీచేసి బిజెపిని కట్టడిచేయాలని అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని నిర్ణయించిన కొద్ది రోజులకే మళ్లీ బ్రేకులు పడ్డాయి. సీట్లపంపకాలవద్దనే క్లిష్టం అయింది. ఆప్ కనీసం పదిసీట్లు కావాలని కోరితే కాంగ్రెస్ పార్టీ ఏడుస్థానాలు మాత్రమే ఇవ్వగలమని చెపుతూ వచ్చింది. గత పార్లమెంటు ఎన్నికల్లో కురుక్షేత్ర స్థానం ఇస్తే పార్టీ తన అభ్యర్థిని గెలిపించుకోలేకపోయిందని ఆ తర్వాత ఈ స్థానం బిజెపికి చెందిన నవీన్‌జిందాల్ చేతిలో పెట్టిందని



కాంగ్రెస్ విమర్శిస్తోంది. మాజీ సీఎం భూపీందర్‌సింగ్ హుడా సొంతప్రాంతం అయిన స్థానాలు కూడా ఆప్ కోరింది. అయితే ఈస్థానాలన్నింటినీ హుడా తన విధేయులకు ఇవ్వాలని భావించారు. పొత్తులు రాష్ట్ర పరిధిలోకాదని జాతీయ స్థాయిలో అని అందువల్లనే వారితో మాట్లాడటం లేదని ఇపుడు యుద్ధం బిజెపి, కాంగ్రెస్ పార్టీల మధ్యనేనని తేల్చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన దీపక్ బబారియా మాట్లాడుతూ తమ పార్టీ కేవలం స్వల్పసంఖ్యలో మాత్రమే సీట్లు ఇవ్వగలదని, ఆప్ రాఘవ్‌చద్దా ఈ విష యమై మాట్లాడరని చెప్పారు. అయితే చివరకు డీల్ వీలుకాదని తేలిపోయింది. అందువల్లనే ఇపుడు ఆప్ అన్నిస్థానాలకు తన అభ్యర్థులను పోటీకి దించుతోంది. బిజెపిని కట్టడిచేసేందుకు ప్రతిపక్ష పార్టీలన్నీ మరోసారి సమైక్యం కావా లన్న భావనను రాహుల్ గాంధీ వ్యక్తంచేసారు. హిందీ బెల్ట్‌లో కాషాయ పార్టీని కట్టడిచేయా ల్సిందేనని, 2014 నుంచి పట్టుమీదున్న బిజెపిని ఈ సారి గద్దెదించాలన్న లక్ష్యంతో ఉన్నారు. అయితే ఆప్ లోక్‌సభ ఎన్నికల్లో విఫలం కావడంతో కాంగ్రెస్ పార్టీదే పైచేయి అయింది. ఇపుడు అదే అసెంబ్లీ ఎన్నికల పరంగా ప్రభావితంచేస్తోంది. కాంగ్రెస్ పార్టీపరిస్థితి ఇపుడు మరింత బలపడిందని, వినేశ్ ఫొగట్, బజ్‌రంగ్‌పూనియాలు పార్టీలో చేరడంతో మరింతగా మెరుగుపడినట్లు భావిస్తోంది.

వినేశ్‌ఫొగట్ జులానా స్థానంనుంచి పోటీ చేస్తుంటే పూనియా కాంగ్రెస్ పార్టీ రైతు విభాగాన్ని పర్యవేక్షిస్తారని తేలింది.

# మానవతకు ప్రతిరూపం సింగపూర్ తెలుగువారు

## - ఎమ్మెల్యే రాధాకృష్ణ ఆధ్వర్యంలో 17.5 లక్షలు చెక్కు అందజేత

## - అభినందించిన చంద్రబాబు

**తణుకు (ప్రభాత వార్త) :**
విజయవాడ వరద బాధితులకు అండగా నిలవడంలో సింగపూర్ లో నివసించే ప్రవాస తెలుగు భారతీయులు తమ మానవీయత చాటుకున్నారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఈ మేరకు బొబ్బా రాజా చౌదరి, సతీష్ పారేపల్లి, రాధిక ప్రసాద్ లు వరద బాదితుల సహాయార్థం విజయవాడ కలెక్టరేట్ లో సోమవారం తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు నాయుడును కలిసి 17.5 లక్షల రూపాయలు చెక్కును అందించారు. వారిని సిఎం చంద్రబాబు అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరిమిల్లీ మాట్లాడుతూ విజయవాడ నగరాన్ని వరదలు తీవ్రంగా ప్రభావితం చేశాయని ప్రకృతి విపత్తు అనేక కుటుంబాల జీవితాలను కుదిపేసిన ఈ క్లిష్ట సమయంలో, విజయవాడ ప్రజలకు అండగా నిలబడటంలో సింగపూర్‌లో నివసించే తెలుగు ప్రజలు ముందుండటం మనకు గర్వకారణని అన్నారు. ఈ ఆర్థిక సహాయంలో, తమ దాతృత్వంతో సహకరించిన ప్రతి ఒక్కరికీ రాజా చౌదరి, సతీష్ పారేపల్లి, రాధిక ప్రసాద్ లకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున ధన్యవాదాలు తెలిపారు. అంతకు ముందు విజయవాడ 32 వ డివిజన్ అయోధ్య నగర్ నందు వరద ప్రభావిత ప్రాంతాలలో జరుగుతున్న శానిటేషన్ పనులను శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ స్వయంగా పరిశీలించి అనంతరం వరద నష్టంపై జరుగుతున్న ఎన్యూమరేషన్ నమోదు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.




పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## ఇసుక ధరలు పెరగకుండా టిప్పర్ యజమానులు

### సహకరించాలి :కలెక్టర్ నాగరాణి



**భీమవరం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :**
ఉచిత ఇసుకను వినియోగదారునికి సరసమైన రవాణా చార్జీలతో అందించేందుకు టిప్పర్లు, లారీలు యజమానులు సహకరించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలోని టిప్పర్లు, లారీ ఓనర్స్ అసోసియేషన్స్ తో సమావేశమై ఉచిత ఇసుక రవాణా చార్జీలను సమీక్షించడమైనది. ప్రభుత్వం ప్రజలందరికీ ఉచిత ఇసుకను అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో నూతన ఇసుక పాలసీని ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిందన్నారు. ఉచిత ఇసుకకు ఏ ఒక్కరికి రవాణా చార్జీలు భారం కాకూడదని, అందుబాటులో ఉండే విధంగా తక్కువ ఛార్జీలతో వెసులుబాటు కల్పించాలనేది ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అన్నారు. జిల్లాలో ప్రస్తుతానికి ఇసుక అందుబాటులో లేదని, బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, తూర్పుగోదావరి జిల్లా నుండి అందుబాటులో ఉన్న ఇసుకను పొందుటకు అవకాశం ఉందన్నారు. ఈరోజు సమీక్ష ద్వారా కిలోమీటర్ ఒక్కంటికి రవాణా చార్జీలను నిర్ణయించడం జరిగిందన్నారు. జిల్లాలో టిప్పర్, లారీ ఓనర్స్ ఈరోజు సమావేశంలో అంగీకరించిన చార్జీల వివరాలను ప్రభుత్వానికి ఆమోదము నిమిత్తం పంపడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. 18 టన్నుల కెపాసిటీ కలిగిన 10 టైర్ల లారీకి 40 కిలోమీటర్ల వరకు రూ.10/- లు, 40 కిలోమీటర్లు కిలోమీటర్లు పైబడి ప్రతి కిలోమీటర్ కు రూ.8/- చొప్పున, పది టన్నుల ఆరు టైర్ల లారీకి 40 కిలోమీటర్ల వరకు రూ.11/- లు, 40 కిలోమీటర్ల పైబడి కిలోమీటర్ ఒక్కంటికి రూ.8/- లు, నాలుగున్నర టన్నుల కెపాసిటీ కలిగిన ట్రాక్టర్ ట్రాలీకి 40 కిలోమీటర్ల వరకు రూ.15/-లు, 40 కిలోమీటర్ల పైబడి ప్రతి కిలో మీటర్ ఒక్కంటికి రూ.6/- లు చొప్పున సూచనప్రాయంగా రవాణా చార్జీలను నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు, జిల్లా రవాణా అధికారి పి.ఉమామహేశ్వరరావు, జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి జి.జయ ప్రసాద్, పూర్వపు పశ్చిమగోదావరి జిల్లా టిప్పర్స్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రావోయి రాజా, పాలకొల్లు, భీమవరం, తదితర మండలాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పుటేరులో కిక్కిస తొలగింపు

## - పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేలు

## - ఇరిగేషన్ ఏ ఈ కృషికి అభినందన





**ఆకివీడు: ప్రభాత వార్త :**
ఉప్పుటేరు వద్ద కొల్లేరు వరద నీటి ఇబ్బంది లేని విధంగా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సరిహద్దులోని ఆకివీడు మండలం దుంపగడప వద్ద ఉప్పుటేరులో గుర్రపు డెక్క, కిక్కిస తొలగింపు పనులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ ఆస్మి, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు, కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు. కొల్లేరు నీరు ఉప్పుటేరు ద్వారా మాత్రమే సముద్రంలో కలుస్తుందన్నారు. కొల్లేరు ఉప్పుటేరు వద్ద కలిసే ప్రాంతంలో నీటి ప్రవాహానికి కిక్కిస అడ్డంకిగా ఏర్పడిందన్నారు. ఉప్పుటేరు రైల్వే బ్రిడ్జి, ఆర్ అండ్ బి బ్రిడ్జి దిగు భాగంలో జరుగుతున్న కిక్కిస తొలగింపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కొల్లేరులో నీటి మట్టం క్రమంగా పెరుగుతూ సరిహద్దు మండలం ఆకివీడులోని సిద్దాపురం, చిన్నమిల్లిపాడు గ్రామాల వద్ద పంట పొలాల్లోనికి చొచ్చుకు వస్తున్న వరద నీటిని వీరు పరిశీలించారు. కొల్లేరు తీర మండలం అయిన ఆకివీడు వద్ద ఉప్పుటేరు గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. అవసరమైన ప్రాంతాల్లో మట్టి బస్తాలతో అడ్డుకట్టలు వేయించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు, కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ లు ఉప్పుటేరును పరిశీలించిన సందర్భంలో మాట్లాడుతూ ఉప్పుటేరులో యుద్ధప్రాతిపదికన పొక్లెయిన్ తో గుర్రపుడెక్క మేటలు తొలగించడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. గత వారం రోజులుగా ఉప్పుటేరులో మేటల్ని తొలగించే చర్యలు చేపట్టారన్నారు. రైల్వే వంతెన వద్ద, ఆర్ అండ్ బీ వంతెన వద్ద గుర్రపుడెక్క మేటల్ని తొలగిస్తున్నారన్నారు. దీంతో నీటి ప్రవాహ వేగం పెరిగిందన్నారు. నివారణ చర్యలు సజావుగా సాగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరు భయపడవలసిన అవసరం లేదని, ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు.

**ఇరిగేషన్ సహా ఇంజనీర్ వెంకటేశ్వరరావుకు జిల్లా కలెక్టర్ అభినందనలు...**
ఉప్పుటేరును ఆనుకుని ఉన్న గ్రామాలు భారీ వరద ముంపుకు గురికాకుండా ముందస్తుగా మేల్కొని గత పది రోజులుగా ఉప్పుటేరులో కిక్కీస తొలగింపు పనులను ప్రారంభించి దబరాల ద్వారా తొలగింపు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ముందస్తు చర్యలు చేపట్టడంలో



శ్రద్ధ వహించిన ఇరిగేషన్ సహాయం ఇంజనీర్ వెంకటేశ్వరరావును జిల్లా కలెక్టర్ శాలువా కప్పి ప్రత్యేకంగా అభినందించారు. ఉప్పుటేరు పరిశీలన సందర్భంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీమ్ ఆస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా జలవనరుల శాఖ అధికారి పి.సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఏఇ వెంకటేశ్వరరావు, ఆకివీడు తాహసిల్దార్ ఎన్.వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

**చినమల్లిపాడు మెడికల్ క్యాంపును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి..**
ఉప్పుటేరు నీటి కారణంగా ముందస్తుగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గర్భిణీ స్త్రీలు, నవజాత శిశువుల తల్లులను అవసరమైతే ముందస్తుగా ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించాలని సూచించారు. అవసరమైన అన్ని మందులను నిల్వ ఉంచాలని, ముఖ్యంగా పాము కాటు మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మెడికల్ క్యాంపును సందర్శించిన సందర్భంలో డిఎంహెచ్వో డాక్టర్ డి.మహేశ్వరరావు, పెదకాపవరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్ ఏఎన్ఎంలు, ఆశాలు, ఆకివీడు తాసిల్దార్ ఎన్ వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## మానవత్వంతో దాతలు

### సహకారం: డీఆర్వో రామ్మోహన్



**భీమవరం సెప్టెంబర్ 9 ప్రభతవార్త :**
విజయవాడ వరద బాధితులకు మానవత్వంతో దాతలు సహకారం అందించడం గొప్ప విశేషమని డిఆర్వో రామ్మోహన్ రావు, డిఎల్ డివో కే అప్పారావు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు దాతల సహకారంతో 5 వేల బ్రెడ్ ప్యాకెట్స్ అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ వరద బాధితుల కోసం దాతలందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పాతపాటి మురళీ రామరాజు సౌజన్యంతో 5 వేల బ్రెడ్ ప్యాకెట్లలను కలక్టరేట్ లో అందించామని అన్నారు. కార్యక్రమంలో డిటీ సన్యాసి నాయుడు, గోపీశెట్టి మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



**నిడమర్రుప్రభాతవార్త :**
నిడమర్రు మండలం ఛానమిల్లి గ్రామంలో ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించిన ఉంగుటూరు ఎంమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు ఎడతెరిపి లేకుండా కురుస్తున్నభారీ వర్షాల కారణంగా నిడమర్రు మండలం ఛానమిల్లి గ్రామంలో ముంపునకు గురైన పంటపొలాలను సోమవారం తహసిల్దార్ నాగరాజు ఎంపీడీవో జి విజయ కుమారి ఎఫ్ డి ఓ ఈశ్వర్ సాగర్ స్థానికులతో కలిసి ఉంగుటూరు జనసేన పార్టీఎంమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పరిశీలించారు. ఈ సందర్బంగా కొల్లేరు వైపు నుండి ఉధృతంగా వస్తున్న వరద నీరు పంటపొలాల్లోకి వేళ్ళకుండారైతులు వేసిన అడ్డగట్టులను ఎమ్మెల్యధర్మరాజు పరిశీలించారు. ఈ మేరకు ఎంమ్మెల్యే ధర్మరాజు భవిష్యత్తులో సంభవించే వరదల వల్ల పంట పొలాలకు ఎటువంటి నష్టం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. అనంతరంఎంమ్మెల్యే ధర్మరాజు రైతులతో మాట్లాడుతూ రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా కూటమి ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి జనసేన, టీడీపీ నిడమర్రు మండల అధ్యక్షుడు ముత్యాల స్వామి.బీజేపీ నాయకులు, కార్యకర్తలు,వ్యవసాయ అధికారిని గీతా దేవి ఆర్డబ్ల్యూఎస్. సుబ్రహ్మణ్యం ఆర్ ఐ. ఆర్ సుబ్బారావు ఎస్సై వీర ప్రతాప్ బందోబస్తు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాస్త్ర వేత్తల పర్యటన.



**అత్తిలి - సెప్టెంబర్ 9 ( ప్రభాత వార్త ):**
అత్తిలి మండలం లో కంచుమర్రు, తిరుపతిపురం గ్రామములో మార్టేరు పరిశోధన స్థానం శాస్త్రవేత్తల బృందం మునిగిన వరిచేలు పరిశీలించారు. గ్రామంలోని రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం నీటి ముంపు నుంచి కొలుకున్న వరి పంటకు ఎకరానికి 15 కేజీ ల యూరియా, 20 కిలోల యమ్ ఒపీ వేసుకోవాలని సూచించారు. మొక్క నిలదొక్కుకున్న తరువాత 2 గ్రాముల కర్బెండిజమ్ మాంకొజెబ్ మిశ్రమము పై పాటుగా పిచికారీ చేసినచో తెగుళ్ళ బెడద తగ్గుతుందని తెలిపారు. పాము పొడ తెగులు ఆశించే అవకాశం ఉన్నందున హెక్సాకోనజోల్ 5 శాతం, ఈ సి 2 యమ్ ఎల్ చొప్పున పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోకృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ ఎన్ మల్లికార్జున రావు, ఏంటోమోలోజిస్ట్ ఏ. ఆనంద్ కుమార్ ,ప్రిన్సిపాల్ సైంటిస్ట్ జె. దయాల్ ప్రసాద్ బాబు ,మండల వ్యవసాయాధికారి టికె రాజేష్ ,వి ఏ ఏ కృష్ణ ,విఆర్ ఓ ఉష దేవి ,రైతులు పాల్గొన్నారు.

## వివిధ రకాలు పళ్ళుతో గణపతి అలంకరణ

**నిడమర్రుప్రభాతవార్త :**
నిడమర్రు గ్రామంలో వినాయక చవితి నవరాత్రులు సందర్భంగా నిడమర్రు సెంటర్లో వరసిద్ధి వినాయక స్వామివారి ఆలయంలో సోమవారం వివిధ రకరకాల పండ్లుతో స్వామివారికి అలంకరణ ఆలయ అర్చకులు దివి లక్ష్మీనరసింహ చార్యులు అర్చకత్వంలో వినాయకస్వామి అలంకరణ ఆకట్టుకున్నది వినాయక ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు జరిపారు గణపతి నవరాత్రి మహెూత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నవి స్వామివారికి విశేషంగా వివిధ రకాల పండ్లతో అలంకరించడం పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ అలంకారం కి ఆలయ కమిటీ వారు పూజా కర్తలు భక్తులు సహకరించినారు.

# 1617 ఎకరాలకు నష్టం- ఎకరాకు 6800 సాయం

## - నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటాం - ఎంఎల్ఏ నాయకర్





**నరసాపురం ప్రభాతవార్త**
బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం, అధిక వర్షాలతో నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటామని ఎంఎల్ఏ బొమ్మిడి నాయకర్ రైతులకు భరోసా ఇచ్చారు. సోమవారం రుస్తుంబాదా, మొగల్తూరులో నీట మునిగి దెబ్బతిన్న సార్వా చేలను ఆయన అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా నారు మడులు పోయిన రైతులకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలు అందించామన్నారు. గత వైసిపి పాలనలో పంట కాలువలు, మురుగు కాలువలు ప్రక్షాళన చేయకపోవడం వల్లే ఈ అధిక వర్షాలకు చేలు మునిగి పంట నష్టం వాటిల్లిందని ఆయన ఆరోపించారు. నియోజకవర్గంలో 3 వేల ఏకరాలు సార్వ సాగు చేపట్టగా 1617 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని ప్రతీ ఎకరాకు రూ.6800లు పరిహారం అందిస్తున్నట్టు ఎంఎల్ఏ వివరించారు. వచ్చే వేసవిలో నియోజకవర్గంలో పంట, మురుగు కాలువలు ప్రక్షాళన చేస్తామన్నారు. ఆయన వెంట ఏడి అనిల్ కుమార్ , తసిల్దర్ విద్యాపతి, నాయకులు కోటిపల్లి వెంకటేశ్వర రావు, ఆకన చంద్రశేఖర్ ,వలవల నాని, కొల్లాటి గోపికృష్ణ, నిప్పులేటీ తారక రామారావు, బందెల రవీంద్ర, లక్కు బాబీ, ఇంజేటి దానం, వట్టిప్రోలు సతీష్, పులి భుజంగరావు, ఒడుగు ఏసుబాబు,బొక్క చంటి, కొప్పాడ నాగరాజు, దాసరి కృష్ణాజి, దేశం శెట్టి శ్రీను, కొత్తపల్లి నాగరాజు, మండ శ్రీను,వాటాల దుర్గరాజు, వాటాల కృష్ణమూర్తి , ముక్కు పుల్లయ్య, దొంగ సత్యనారాయణ, గజ్జరపు మురళి, జనసేన, టిడిపి, బీజేపీ. నాయకులు, జన సైనికులు వీర మహిళలు రైతులు పాల్గొన్నారు



## బాలికల అమీనాపేట హాస్టల్ తనిఖీ



**ఏలూరు ప్రభాతవార్త :**
న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె రత్న ప్రసాద్ సోమవారం స్థానిక అమీనాపేటలోని బాలికల బీసీ సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ వసతి గృహంలో బాలికలకు అందుతున్న వసతుల పైన పరిశీలించడం జరిగిందని ఈ వసతి గృహమునందు పారిశుధ్యం, మురుగునీరు అస్తవ్యస్తంగా ఉన్నదని ఇదే పరిస్థితి కొనసాగితే విద్యార్థులకు విష జ్వరాలు ప్రభలే అవకాశం ఉందని సూచించారు, కావున అధికారులు పారిశుధ్యము పైన ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పెరల్ లాయర్లు ఎ.గంగాభవాని, కె. సునీతపాల్గొన్నారు.



## ముంపు ప్రాంతాలను సందర్శించిన జేసీ



అత్తిలి – సెప్టెంబర్ 9 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం లో కురుస్తున్న వర్షాలకు పొంగి ప్రవహిస్తున్న మురుగు డ్రైన్లను జిల్లా జాయింట్ కలెక్టర్టీ రాహుల్ కుమార్ రెడ్డి , ఆర్డీఓ బివిఎస్ ఎన్ రెడ్డి పరిశీలించారు. మండలం లో తిరుపతి పురం వద్ద గల ఆరుదల కోడు , ఈదురు వద్ద గల ఈర్ల కొడు ను పరిశీలించారు. ప్రస్తుతం ముంపునకు గురైన వరి చేల వివరాలు తెలుసుకున్నారు.ప్రస్తుతం నీటి ప్రవాహం సాధారణ స్థితిలో ఉన్నందున నీటి మట్టం పెరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జాయింట్ కలెక్టర్ సూచనలు చేసారు. తహసీల్దార్ దశిక వంశి , వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

## అధికంగా ఉన్న నీటిని బయటకు పంపండి

### - వ్యవసాయ అధికారి శివశంకర్

చాట్రాయి, సెప్టెంబర్9, ప్రభాతవార్త : ఇటీవల కురిసిన వర్షాల వల్ల వరి పొలాల్లో నీరు నిల్వ ఉంటే తొలగించాలని తద్వారా పంటను రక్షించుకోవచ్చు అని మండల వ్యవసాయ అధికారి శివశంకర్ చెప్పారు. సోమవారం చాట్రాయి మండలంలో ముంపు బారిన పడిన వరి పొలాలను మండల వ్యవసాయ శాఖ అధికారి శివశంకర్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. మండలంలో 1100 ఎకరాల వరి సాగు ఉందని కొన్ని గ్రామాలలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటం వల్ల వరి మడులలో నీరు అధికంగా నిల్వ ఉందని రైతులు వెంటనే తొలగించాలని ఆయన కోరారు. మండలంలో పత్తి 220 ఎకరాలు, మినుము 50 ఎకరాలువాగులో ఉందని ఆయన వివరించారు. వరి దుబ్బు చేసే సమయం కావడంవల్ల రైతులు తగు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అధిక వర్షాల వల్ల పంట తెగుళ్లు సోకి నష్టపోకుండా రైతులు ఒక లీటర్ నీటికి కార్బన్డిజం 10ఎం. ఎల్ మరియు మంకో జబ్ ఒక లీటర్ నీటికి మూడు గ్రాములు కలిపి పిచికారి చేయాలని దీనివల్ల తెగుళ్ల అరికట్టవచ్చని ఆయన సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వరి పంటకు ఎకరాకు 20 కేజీలు యూరియా మరియు 20 కేజీలు పొటాషచల్లాలని



చెప్పారు. దీనివల్ల పంట నష్టపోకుండా త్వరగా కోలుకునే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అదేవిధంగా పత్తి పంటకు పోతా పిండి దశలో ఉంటే 25 నుండి 30 కేజీలు యూరియా మరియు 10 కేజీలు పొటాషియం కలిపి బూస్టర్ పద్ధతుల్లో చల్లాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు ప్రకృతి వ్యవసాయ రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ కేవైసీ కి రైతులు సహకరించాలి

### - తణుకు వ్యవసాయాధికారి కుసుమ

తణుకు ( ప్రభాత వార్త): రైతులంతా తమ ఈ కేవైసీ ప్రక్రియను వెంటనే పూర్తి చేసుకోవాలని తణుకు మండల వ్యవసాయాధికారి కే కుసుమ పిలుపునిచ్చారు. ఈమేరకు మండలంలోని దువ్వ రైతు సేవ కేంద్రములో ఇ పంట ఇ కైవైసీ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. రైతులు అందరు త్వరితగతిన ఇ కేవైసీ నూరుశాతం పూర్తి కావడానికి సహకరించాలని కోరారు. మండలంలో ఇప్పటివరకు 54 % ఇ కేవైసీ, ఇ పంట 99.9% పూర్తయిందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సహాయకులు



మల్లికార్జున, పుష్ప, అరుణ్ కుమార్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాలను పరిశీలించిన చైర్పర్సన్

ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ పట్టణంలోని రెండవ వార్డు ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ముంపు ప్రాంతాల్లో నీటిని మోటార్ల ద్వారా తోడించాలని ఆదేశాలు ఇచ్చారు. పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వర్తించాలని మురుగు కా లవుల్లో ఆయిల్ బాల్స్ వేయాలని ఆమె తెలిపారు. అధికారులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు అరెస్ట్ చీకటి రోజు

### - టీడీపీ జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు.



భీమవరం సెప్టెంబర్ 9 ప్రభతవార్త : వైసిపి ప్రభుత్వ అరాచక పాలనలో టిడిపి అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి సంవత్సరం కాలం కావస్తున్నందున ఈరోజు చీకటి రోజుగా పరిగణిస్తున్నామని పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజు తెలిపారు.మాజీ సీఎం వైఎస్ జగన్ టెర్రరిస్టు పాలనలో ఎవరికి నిద్ర లేదని సీఎం చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా వ్యవహరించారన్నారు.అక్రమంగా చంద్రబాబును 53 రోజులు జైలులో పెట్టి రూ 3 వేల కోట్ల రూపాయల మోసం అంటూ 30 పైసలు కూడా బయట పెట్టలేకపోయారని ఏద్దేవ చేశారు.జగన్ తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఎవరి మానప్రాణాలైనా తీస్తారని ముఖ్యమంత్రిగా జగన్ పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని చట్టాన్ని చుట్టంగా వాడుకున్నారని విమర్శించారు.వరద బాధితులకు సరైన సమయంలో అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వంపై జగన్ సాయం చేయకపోగా పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని చంద్రబాబు ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై ప్రజలు కేంద్ర మంత్రులు ప్రశంసలు కురిపిస్తుండగా జగన్ ఓర్చుకోలేక పేటీఎం బ్యాచ్ తో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు.అబద్ధాలు నమ్ముకున్న జగన్ కి భవిష్యత్తు లేదని ఆక్షేపిస్తూ ప్రస్తుతం ఉన్న 11 సీట్లలో ఒక సీటుకే జగన్ పరిమితఅవటం ఖాయమన్నారు.

## ఈ రోడ్లకు ఇప్పటికైనా మోక్షం కల్గించండి మహాప్రభో

ప్రభాతవార్త చాట్రాయి : చాట్రాయి మండలంలో ఆర్ అండ్ బి రోడ్డులలో ప్రయాణం ప్రాణ సంకటంగా మారింది. ప్రభుత్వం మారిందని రోడ్లు రూపురేఖలు మారుతాయి అని ప్రజలు ఆశిస్తున్నప్పటికీ కనీసం ఆర్ అండ్ బి అధికారులు కనిపించకపోవడంపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆర్ అండ్ బి అధికారులు మండలం వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో రోడ్లన్నీ గోతులు మయంగా మారాయి. మండలంలో ఏ రోడ్డు వెళ్ళినా సాహసం చేసినట్టే ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ రోడ్డులో వెళితే ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. చాట్రాయి నుండి పోలవరం మీదుగా చింతలపూడి వెళ్లే రోడ్డులో మంకొల్లు వద్ద పెద్ద గొయ్యి పడటంతో కార్లు తిరిగేందుకు కూడా వీలులేని పరిస్థితి ఏర్పడింది. పోలవరం నుంచి సోమవరం వెళ్లే రోడ్డు, సోమవరం నుంచి కొత్తగూడెం వెళ్లే రోడ్డు, జనార్ధనవరం నుంచి తుమ్మగూడెం వెళ్లే రోడ్డు,చాట్రాయి నుండి జనార్ధనవరం వెళ్లే రోడ్డు చెప్పనలివి కాకుండా ఉంది. చాట్రాయి నుండి బూరుగు గూడెం వెళ్లే దారిలో నడి సెంటర్ నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు గోతులు మయంగా మారడంతో నీరు నిల్వ ఉండి పోవటంతో ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. ఈ విధంగా ఏ రోడ్డు చూసినా గోతులు మయంగానే మారాయి. ఇటీవల కాలంలో చాట్రాయి మండలంలోని రోడ్లు పై గోతుల్లో పడి పలువురికి గాయాలు



కూడా అయ్యాయి.ఈ విషయమై మండల పరిషత్ సమావేశంలో సభ్యులు ఎన్ని మార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాధుడే కరువయ్యారని ప్రజా ప్రతినిధులు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు మండల పరిషత్ సమావేశానికి ఆర్ అండ్ బి అధికారులు గైర్హాజరు కావడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మంత్రి పార్థసారథి ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకొని ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని కనీసం ప్యాచ్ వర్క్ అయిన చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## కొల్లేటి పొలాలను పరిశీలించిన నీటి సంఘం అధ్యక్షులు

నిడమర్రుప్రభాతవార్త : నిడమర్రుమండలం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కొల్లేరు ప్రాంతమైన అడవికొలను కొల్లేరు నీరు ఎగువకు రావడంతో ఉడ్చిన పొలాలు నిట మునిగిపోవడంతో అడవికొలను నీటి సంఘం అధ్యక్షుడు కోటిపల్లి రాధాకృష్ణ అడవికొలను గ్రామ విఆర్ఓ సాయి గోపాల్ ప్రస్తుత పరిస్థితుల్లో త గ్గు ముఖం పట్టే పరిస్థితి ఉన్నదని రైతులు ఆందోళన పడవలసిన పరిస్థితి లేదని నీటి సంఘం అధ్యక్షులు తెలియజేశారు వీఆర్వో సాయి మాట్లాడుతూ నిడమర్రు తాసిల్దార్ ఎన్ నాగరాజు ఆదేశాముల ప్రకారం కొల్లేరు ఏరియా ను పరిశీలన చేయడమైనది ఇది అడవికొలను కొల్లేరు దాల్వ పొలాలు ఐదో కాంటూరు పైన ఉన్న పొలాలు నీరు ఈరోజే వెన్నక్కు రావడం స్టార్ట్ అయ్యాయి. గ్రామానికి వీటికి సుమారు 4 కిలోమీటర్లు దూరం ఉంటుందని ప్రస్తుతం చెరువు లకు గాని పంట పొలాలకు గాని ఎటువంటి ఇబ్బంది లేదు. లేదన్నారు ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు హనుమంతు, రమేష్ సదరు పొలాలను పరిశీలన



చేయడం జరిగినది

# కష్టం నష్టం సర్కారుదే భారం

**- పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది...**

**-పంట నష్ట అంచనాలను త్వరితగతిన పూర్తిచేయాలి...**

**-పెదపాడు మండలంలో పంట నష్టాలను నమోదును పరిశీలించిన జాయింట్ కలెక్టర్ ...**



ఏలూరు, సెప్టెంబరు, 9... ప్రభాతవార్త : వరదలు, భారీ వర్షాలు మూలంగా నమోదు చేస్తున్న పంట నష్ట అంచనాల వివరాలను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి ఆదేశించారు. సోమవారం పెదపాడు మండలం సత్యవోలు, నాయుడుగూడెంలలో పంట నష్టం నమోదు వివరాల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి మాట్లాడుతూ పంటదెబ్బతిన్న రైతులు ఎవ్వరూ అధైర్యపడోద్దని ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. భారీ వర్షాలు, వరదలు మూలంగా సేకరిస్తున్న పంట నష్ట అంచనాల వివరాలను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. సంబంధిత వివరాలు రేపటి సాయంత్రంలోగా ప్రభుత్వానికి నివేదిక పంపడం జరుగుతుందన్నారు. పంట నష్టాలను ఏవిధంగా నమోదు చేస్తున్నారో జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఖరీఫ్ ఈ-పంట ఏమేర నమోదైయింది వ్యవసాయశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ బాషా మాట్లాడుతూ ఈ-పంట నమోదులో ఏలూరు జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉందని వివరించారు. జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయశాఖ



అధికారి హబీబ్ బాషా, అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్బారావు, తహశీల్దారు ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ తదితరులు ఉన్నారు.

## పంచాయతీలకు పవన్ నిధులు



ప్రభాతవార్త నర్సాపురం :ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 400 పంచాయితిలకు 1 లక్ష చొప్పున పంపిణి కార్యక్రమంలో బాగంగా ఈ రోజు పాలకొల్లు నియోజవర్గం యల్లమంచిలి మండలంలో ఉన్న 11 గ్రామ పంచాయతీలకు మరియు నర్సాపురం నియోజవర్గం పేరుపాలెం గ్రామపంచాయతీకి లక్ష రూపాయల చెప్పున చెక్కులను పంపిణీ చేశారు. నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ,మాజీ మంత్రివర్యులు కొత్తపల్లి సుబ్బారాయుడు,రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ బన్ని వాసు, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు, రాష్ట్ర పీఏసీ సభ్యులు కనకరాజు సూరి చనమలశక్తి చంద్రశేఖర్ . ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు

## కొత్త డీఎస్పీ ని కలిసిన దేశం నేతలు



ప్రభాతవార్త నరసాపురం :నర్సాపురం పట్టణ సబ్ డివిజన్ కార్యాలయం నందు డీఎస్పీ'ని మర్యాదపూర్వకంగా కలిసిన నర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు. రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ నర్సాపురం పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి కొల్లు పెద్దిరాజు నర్సాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు షేక్ హుస్సేన్ నాగిడి రాంబాబు మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, తేది: 05-09-2024

ఋణగ్రహీత చిరునామా: శ్రీ సీమకుర్తి రాజా, తండ్రి : వీర వెంకట హనుమంతరావు, డి.నెం. 1-129, దొరసానిపాడు గ్రామం, ద్వారకా తిరుమల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా - 534426. ఆస్తి చిరునామా: శ్రీ సీమకుర్తి రాజా, తండ్రి : వీర వెంకట హనుమంతరావు, ఎఫ్.నెం.303, ఎ-బ్లాక్, శ్రీ సన్నిధి అపార్ట్‌మెంట్స్, కుంకులమ్మ గుడి ఏరియా దగ్గర, కొమ్ముగూడెం గ్రామం, ద్వారకా తిరుమల మండలం - 534426.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.09-05-2022న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.09-05-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.20,50,483/- (అక్షరాల ఇరవై లక్షల యాభై వేల నాలుగు వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే) + తేది.10.05.2022 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.19.07.2022న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 20-07-2022న (ఈనాడు : పోలవరం జోన్ (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్: తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.09-05-2022న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

పశ్చిమ గోదావరి జిల్లా, భీమడోలు సబ్ రిజిస్ట్రీ, ద్వారకా తిరుమల మండలం, ద్వారకా తిరుమల గ్రామ పంచాయితీ, కొమ్ముగూడెం గ్రామ ఆర్.ఎస్.నెం.118/1 లోని 17093.08 చ।।మీ।।ల మొత్తం విస్తీర్ణంలో 9560 చ।।గ।।ల విస్తీర్ణం గల ఆస్తి శ్రీ సీమకుర్తి రాజా, తండ్రి: వీర వెంకట హనుమంతరావు గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : అమ్మ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ యొక్క స్థలం, దక్షిణం : మొగతడకల శ్రీనివాసరావు గారి స్థలం, పడమర : మాటూరి రంగనాథ్ గారి స్థలం, ఉత్తరం : అమ్మ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ వారు దారి కోసం వదిలిన స్థలం.

తేది: 09-09-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## కలకుర్రులో వరద బాధితులకు

### నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఏలూరు ఆర్డిఓ...

ఏలూరు, సెప్టెంబరు, 9.. ప్రభాతవార్త :.ఏలూరు రూరల్ మండలం కలకుర్రు గ్రామాన్ని సోమవారం ఏలూరు రెవిన్యూ డివిజనల్ అధికారి ఎన్ఎస్ కె ఖాజావలి సందర్శించారు. ఈ సందర్బంగా బాధితులకు బియ్యం, పంచదార, వంటనూనె, ఉల్లిపాయలు, కందిపప్పు, బంగాళదుంపలు పంపిణీ చేశారు. వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేయడంతోపాటు బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని చెప్పారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు సహాయ చర్యలు నిర్వహిస్తున్నామన్నారు. ఏలూరు డివిజన్ 7 పునరావాస కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.





ఉప్పొంగుతున్న వాగులు వంకలు.. చాట్రాయి జనార్దనవరం మధ్య వాగు ప్రభాతవార్త

## కుక్కునూరు వద్ద ప్రమాద స్థాయిలో వరద

### అప్రమత్తం చేసిన జిల్లా కలెక్టర్




ప్రభాతవార్త ఏలూరు :వేగంగా పెరుగుతున్న గోదావరి వరద ఉధృతి దృష్ట్యా ప్రత్యేక అధికారులు,ఇతర అధికారులను మరింత అప్రమత్తం చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి శబరి మూలంగా పెరుగుతున్న వరద దృష్ట్యా గోదావరి నదీ తీరప్రాంతంలో ఉన్న కుక్కునూరు, వేలేరుపాడు మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసిన జిల్లా కలెక్టర్

**కుక్కునూరుకు ఎస్డిఆర్ఎఫ్ బృందం తరలింపు**

గోదావరి ఉధృతి దృష్ట్యా ఆయా గ్రామాల ప్రజలు ఎవ్వరూ నదిలోనికి వెళ్ళవద్దు..గర్భిణీ స్త్రీల పరిస్థితి మరియు సహాయ శిబిరాల స్థితిని తనిఖీ చేయండి.అవసరమైన చోట పడవలను ఏర్పాటు చేయండి

## సిపిఎం పార్టీ రాము మృతి

### - తీవ్ర దిగ్భ్రాంతిలో కామ్రేడ్స్



ప్రభాతవార్త నరసాపురం : సుదీర్ఘకాలంగా సిపిఎం పార్టీకి విశేష సేవలు అందించిన పొన్నాడ రాము గుండెపోటుతో సోమవారం కన్నుమూశారు. ఈ హఠాత్ పరిణామానికి కామ్రేడ్స్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాము సి పిఎం పార్టీకి ఎన్నో సేవలు అందించారు. కార్మికపక్షపాతిగా పనిచేశారు. ప్రతి ఉద్యమంలోనూ ముందుండి సిపిఎం అనుబంధ సంస్థల్లో సమర్థవంతమైన సేవలు అందించారు. రాము మృతికి పలువురు కామ్రేడ్స్ జోహార్లు అర్పించారు. సిపిఎం నాయకులు కౌరు పెద్దిరాజు పి నారాయణ రావు ముచ్చర్ల త్రిమూర్తులు పి పూర్ణ మంచిలి నీలకంఠం తదితరులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

## కూరగాయల ధరలు పెరగకుండా చర్యలు : జె.సి.రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం సెప్టెంబర్ 9 ప్రభతవార్త :బహిరంగ మార్కెట్లో కూరగాయల ధరలు నియంత్రణలో ఉంచేందుకు తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు.సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు టి.రాహుల్ కుమార్ రెడ్డి మార్కెటింగ్, సివిల్ సప్లైస్, బియ్యం, కందిపప్పు హోల్ సేల్ అసోసియేషన్ తో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బహిరంగ మార్కెట్లో కూరగాయలు ధరలు స్థిరీకరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఉల్లిపాయలు, బంగాళదుంపలు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు దృష్టికి వచ్చినట్లు తెలిపారు. హోల్ సేల్ రేట్లకే అన్ని షాపుల్లో ఒకే విధమైన ధరకు అమ్మేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత నెల రోజులుగా జిల్లాలో కురుస్తున్న అధిక వర్షాల కారణంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని కూరగాయలు, ఉల్లిపాయలు, బంగాళదుంపలను అందుబాటు ధరల్లో విక్రయించేలా చూడాలన్నారు. రానున్న రెండు రోజుల్లో అమ్మకం ధరల్లో తప్పకుండా మార్పు రావాలని లేని పక్షంలో నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి కె. సునీల్ కుమార్, భీమవరం రైతు బజార్ ఎస్టేట్ అధికారి పి.కళ్యాణ్, డీఎస్ఓ ఎన్.సరోజ, సిపిఓ ఎం.మోహన్ రావు, జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి, జిల్లాలోని బియ్యం, కందిపప్పు హోల్



సేలర్స్ అసోసియేషన్స్, తదితరులు పాల్గొన్నారు.


**ప్రభాతవార్తకు విలేకరులు కావలెను**

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు, తాడేపల్లిగూడెం, ఆచంట , పెనుగొండ, పెదవేగి, భీమడోలు, గణపవరం , ఆకివీడు,పోలవరం, చింతలపూడి, లింగపాలెం, మొగల్తూరు, బుట్టాయిగూడెం , దెందులూరు, పెంటపాడు, కామవరపు కోట మండలాలుకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

# 'కాంత' షూటింగ్ షురూ

రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా, దుల్కర్ సల్మాన్ వేఫేరర్ ఫిల్మ్స్ కొలాబరేషన్లో మోస్ట్ ఎవైటెడ్ మల్టీ లింగ్వల్ ప్రాజెక్ట్ 'కాంత' హైదరాబాద్‌లోని రామనాయుడు స్టూడియోస్‌లో పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా ప్రారంభమైంది. విక్టరీ వెంకటేష్ ముహుర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. ఈ కొలాబరేషన్ గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించడానికి రెండు క్రియేటివ్ పవర్‌హౌస్‌లను ఒకచోట చేర్చింది. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్‌కు జోడిగా భాగ్యశ్రీ నటిస్తున్నారు. సముద్రఖని కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణకు కూడా ప్రారంభమైంది.1950 మద్రాస్ డ్రాప్‌లో హ్యూమన్ రిలేషన్స్, సోషల్ ఛైంజెస్‌ని ఎక్స్‌ప్లోర్ చేసే గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌గా ఈ సినిమా వుండబోతోంది. రానా దగ్గుబాటి మాట్లాడుతూ, కాంత కోసం వెఫేరర్ ఫిల్మ్‌తో భాగస్వామ్యం కావడం ఈ ప్రాజెక్ట్‌కి కొత్త డైమెన్షన్‌ని యాడ్ చేసింది. క్వాలిటీ సినిమా పట్ల మా విజన్ ఒకేలా వుంటుంది. సురేష్ ప్రొడక్షన్స్ 60వ యూనివర్సరీని పురస్కరించుకుని, స్పిరిట్ మీడియాతో కొత్తశకానికి నాంది పలికేందుకు పర్ఫెక్ట్ మూవీ 'కాంత'. అన్నారు. హీరో దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ, 'స్పిరిట్ మీడియాతో 'కాంతా'తో జర్నీ ప్రారంభించడం పట్ల ఉత్సాహంగా ఉన్నాను. ఇది మానవ భావోద్వేగాల లోతులను ఆవిష్కరించే అందమైన లేయర్డ్ కథ. ఒక నటుడికి పెర్ఫార్మెన్స్ చేయడానికి చాలా స్కోప్ ఇస్తుంది. ఈ సినిమాకి ప్రాణం పోసినందుకు నేను థ్రిల్ అయ్యాను' అన్నారు. డైరెక్టర్ సెల్వమణి సెల్వరాజ్ మాట్లాడుతూ, ఇటువంటి ప్రతిభావంతులైన నిర్మాతలు, క్రియేటివ్ టీంతో కలిసి పని చేయడం ఆనందంగా వుంది. కాంతతో, మేము ప్రేక్షకులను గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలని లక్ష్యంగా పని చేస్తున్నాం అన్నారు. ప్రశాంత్ పొట్లూరి, రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, జోమ్‌వర్గీస్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి టెక్నికల్‌గా టాప్ లెవల్‌లో వుండబోతోంది. డాని శాంచెజ్ లోపెజ్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. జాను సంగీతం సమకూరుస్తున్నారు. రామలింగం ఆర్ట్ డైరెక్టర్, రైటర్ తమిళ్ ప్రభ. లెవల్లిన్ ఆంథోనీ గొన్సాల్వేస్ ఎడిటర్. ఈ చిత్రం తెలుగు, మలయాళం, తమిళం, కన్నడ భాషలలో విడుదల కానుంది. త్వరలోనే ప్రాజెక్ట్‌కి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియ జేయనున్నారు మేకర్స్. తారాగణం: దుల్కర్ సల్మాన్, సముద్రఖని, భాగ్యశ్రీ బోర్సే.
సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: సెల్వమణి సెల్వరాజ్.



# మత్తువదలరా2" థియేట్రికల్ ట్రైలర్


బ్లాక్‌బస్టర్ మత్తువదలారాకు సీక్వెల్ 'మత్తువదలరా2' హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. శ్రీ సింహ కోడూరి, సత్య లీడ్ రోల్స్‌లో రితేష్ రానా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్, టీజర్, ప్రమోషనల్ సాంగ్ ప్రతి ప్రమోషన్ మెటీరియల్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు ఈ చిత్రానికి నిర్మించారు. ఈ రోజు రెబల్‌స్టార్ ప్రభాస్ థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. హెచ్‌ఈ టీమ్‌లో స్పెషల్ ఏజెంట్లుగా పనిచేస్తున్న శ్రీ సింహ, సత్య, వారు పట్టుకున్న కిడ్నాపర్‌ల నుండి డబ్బును గుంజుతుంటారు. అనుకోకుండా జరిగిన ఓ మర్డర్‌తో వారి జీవితం మలుపు తిరుగుతుంది. స్పెషల్‌టీం వారిని కోల్డ్ బ్లడెడ్ మర్డర్స్‌గా నమ్మి వెంటపడుతుంది. దర్శకుడు రితేష్ రానా సీక్వెల్‌కోసం మరొక అద్భుతమైన నేపథ్యాన్ని ఎంచుకున్నాడు. ప్రతి పాత్రకీ రోల్ ప్లే చేస్తుంది. నెరేటివ్ రేసీ అండ్ క్రేజీగా ఉంటుంది. స్లేవ్ డ్రగ్ కాన్సెప్ట్ యూనిక్ టర్న్‌ని యాడ్ చేస్తోంది. ముఖ్యంగా, టీవీ సీరియల్ ఎపిసోడ్‌లు హిలేరియస్‌గా అలరించింది. శ్రీ సింహ కోడూరి, సత్యపాత్రలు మోస్ట్ ఎంటర్‌టైనింగ్‌గా వున్నాయి. ఫరియా అబ్దుల్లా, సునీల్, అజయ్ ప్రజెన్స్ నెరేటివ్‌కి అదనంగా ఉత్సాహాన్ని, క్రేజీని తెస్తుంది. రోహిణి, ఝాన్సీ సీరియస్ రోల్స్‌లో కనిపించారు. సినిమాటోగ్రాఫర్ సురేష్ సారంగం, సంగీత దర్శకుడు కాలభైరవ ఎడిటర్ కార్తీక శ్రీనివాస్ ఆర్ కలిసి వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్ అందించారు. ఓవరాల్‌గా సెప్టెంబర్ 13న విడుదల కానున్న ఈ సినిమాపై ట్రైలర్ మరింతగా అంచనాలని పెంచింది.
తారాగణం: శ్రీ సింహకోడూరి, సత్య, ఫరియా అబ్దుల్లా, సునీల్, వెన్నెలకిషోర్, అజయ్, రోహిణి, రాజా చెంబోలు, ఝాన్సీ, శ్రీనివాస్‌రెడ్డి, గుండు సుదర్శన్.
సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రితేష్ రానా,



బ్యానర్లు: క్లాప్ ఎంటర్‌టైన్మెంట్ అండ్ మైత్రీ మూవీ మేకర్స్, నిర్మాతలు: చిరంజీవి (చెర్రీ) అండ్ హేమలత, సంగీతం: కాలభైరవ, డిఓపి: సురేష్ సారంగం, సహ రచయిత: తేజఆర్, అసిస్టెంట్ రైటర్: సాయి సోమయాజులు, ఎడిటర్: కార్తీక్ శ్రీనివాస్ ఆర్, ప్రొడక్షన్ డిజైనర్: నార్ని శ్రీనివాస్, యాక్షన్ కొరియోగ్రఫీ: వింగ్‌చున్ అంజి, లిరిసిస్ట్: ఫరియా అబ్దుల్లా, విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్: జూలూరి అనిల్‌కుమార్, మోషన్ గ్రాఫిక్స్/ విజువల్ ఎఫెక్ట్స్: ఎఆర్‌కె డబ్ల్యూ ఆర్ఎక్స్, స్టిల్స్: నిఖిల్ వైహెచ్ఎస్, పబ్లిసిటీ డిజైన్స్: శ్యామ్ పాలపర్తి, మేకప్ చీఫ్ కొండా రమేష్, మార్కెటింగ్: ఫస్ట్‌షో, పబ్లిసిటీ: బాబా సాయికుమార్ మామిడిపల్లి, పీఆర్వో: వంశీ-శేఖర్, కాస్ట్యూమ్ డిజైనర్: తేజ ఆర్.

# 'ప్రొడక్షన్ నం 58 పొల్లాచ్చి' షెడ్యూల్ కంప్లీట్

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి వెంకీఅనిల్03 ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌పై నిర్మిస్తున్న ఈ మూవీ పొల్లాచ్చి షెడ్యూల్ పూర్తయింది. 30 రోజుల లెన్తీ షెడ్యూల్‌లో, మేకర్స్ లీడ్ యాక్టర్స్‌పై, పాటలు, యాక్షన్ పార్ట్‌తో కూడిన కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సందర్భంగా సెట్‌లోని ఛీర్ ఫుల్ ఎట్మాస్ఫియర్ చూపించే గ్లింప్స్ ద్వారా అందరికీ వినాయక చతుర్థి శుభాకాంక్షలు తెలియచేశారు. మేకింగ్ విడియోలో వెంకటేష్ సంప్రదాయ దుస్తులలో కళ్లద్దాలతో కనిపిస్తుండగా, ఐశ్వర్య రాజేష్, అతని భార్య పాత్రలో, క్లాసిక్ చీరను ధరించింది. మీనాక్షి చౌదరి, ఎక్స్ లవ్ మీనాక్షి పాత్రలో మోడరన్ అవాతర్‌లో కనిపించింది. మున్నార్ దగ్గర ఇంటర్వెల్ సీక్వెన్స్ చిత్రీకరించారు దర్శకుడు అనిల్ రావిపూడి. ఈ విడియో అనేక ఆనందమైన క్షణాలను కలిగిఉంది. ఈ చిత్రం సంక్రాంతి సందర్భంగా విడుదల కానుందని టీం చెప్ప డంతో వీడియో ఎండ్ అవు తుంది. దిల్‌రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్న ఈ ట్రై యాంగిల్ క్రైమ్ డ్రామాకి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీ, ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్, తమ్మిరాజు ఎడిటింగ్ నిర్వహిస్తున్నారు. ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ కో-రైటర్స్ వి వెంకట్ యాక్షన్ డైరెక్టర్. నటీనటులు: వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, విటి గణేష్, మురళీధర్‌గౌడ్, పమ్మిసాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదీప్ కాబ్రా, చిట్టి.



# 'సారంగపాణి జాతకం' షూటింగ్ పూర్తి

జెంటిల్‌మన్, సమ్మోహనం వంటి విజయవంతమైన సినిమాల తర్వాత మోహనకృష్ణ ఇంద్రగంటి, శివలెంక కృష్ణప్రసాద్ కలయికలో రూపొందుతున్న చిత్రం 'సారంగపాణి జాతకం'. ప్రియదర్శి, రూప కొడువాయూర్ జంటగా నటించారు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తి అయ్యింది. చిత్రనిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, ఇటీవల ప్రియదర్శి బర్త్‌డే సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్, టైటిల్ పోస్టర్‌కు అద్భుతమైన స్పందన లభించింది. మనిషి భవిష్యత్తు అతని చేతి రేఖల్లో ఉంటుందా? లేదా అతను చేసే చేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు జవాబు ఇచ్చే ఓ పరిపూర్ణ హాస్యరస చిత్రం 'సారంగపాణి జాతకం'. హైదరాబాద్, రామోజీ ఫిల్మ్ సిటీ, విశాఖ పరిసర ప్రాంతాల్లో 5 షెడ్యూళ్లలో సినిమా పూర్తి చేశాం. ఈ నెల 12 నుంచి డబ్బింగ్ కార్యక్రమాలు ప్రారంభిస్తాం. నాకు ఎప్పటి నుంచో పూర్తి స్థాయి వినోదాత్మక సినిమా తీయాలని ఉండేది. మా సంస్థలో జంధ్యాల డైరెక్షన్‌లో ఓ



సినిమా చేయాలని అనుకున్నాను. కానీ కుదరలేదు. ఆయన మా సంస్థలో రెండు విజయవంతమైన చిత్రాలకు డైలాగ్స్ రాశారు అన్నారు. తారాగణం: ప్రియదర్శి, రూప కొడువాయూర్, నరేష్ విజయకృష్ణ, తనికెళ్ల భరణి, శ్రీనివాస్ అవసరాల, వెన్నెల కిశోర్, వైవా హర్ష, శివన్నారాయణ, అశోక్ కుమార్, రాజా చెంబోలు, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్ రెడ్డి, కల్పలత, రూప లక్ష్మి, హర్షిణి, కె.ఎల్.కె, మణి, ఐమ్యాక్స్ వెంకట్.


# 'గేమ్ ఛేంజర్' మూవీ నుంచి సెకండ్ సింగిల్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం గేమ్ ఛేంజర్ మీదున్న అంచనాలు రో జురోజుకీ పెరుగుతున్నాయి. అనిత సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ జీ స్టూడియోస్ బ్యానర్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా అద్వాని హీరోయిన్‌గా నటిస్తోన్న విషయం విదితమే. 2024 క్రిస్మస్ సందర్భంగా సినిమాను తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నారు. మూవీ నుం ఇప్పటికే వదిలిన పోస్టర్స్, జరగండి జరగండి సాంగ్ వస్తోన్న అప్ డేట్లతో గేమ్ ఛేంజర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో వినాయక చవితి సందర్భంగా ఈ మూవీ నుంచి మరో క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. ఈ సెప్టెంబర్ నెలలో సినిమా నుంచి మరో సాంగ్‌కి సంబంధించిన అప్‌డేట్ ఇవ్వబోతున్నట్లు మేకర్స్ తెలియచేశారు. ఇప్పటిగే గేమ్ ఛేంజర్ నుంచి తమన్ సంగీత సారథ్యంలో వచ్చిన జరగండి జరగండి సాట ఎంత సెన్సేషన్ అయ్యిందో అంద రికీ తెలిసిందే. తాజాగా వినాయక చవితికి ఇచ్చిన అప్‌డేట్ పోస్టర్, అందులోని న్యూస్ అభిమానులు అందరిలోనూ మరింత ఉత్సాహాన్ని నింపేలా ఉంది. పోస్టర్‌ను గమనిస్తే, తలకు ఎర్రటి టవల్ చుట్టుకుని స్టైలిష్ అవతార్‌లో కనిపిస్తున్నారు. రామ్ చరణ్, ఆయన బ్యాగ్రౌండ్‌లను గమనిస్తే, ఉత్సవంలో వేషధారణ చేసుకున్నట్లు ఉండేలా కొందరు ఉన్నారు. అందరూ సంతోషంగా డాన్స్ చేస్తూ కనిపిస్తున్నారు.



# '35 - చిన్న కథ కాదు' సక్సెస్ హ్యాపీ

సహా నివేదథామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన ఫీల్ గుడ్, హోల్సమ్ ఎంటర్‌టైనర్. '35- చిన్న కథ కాదు'.సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజి నల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మించిన ఈ చిత్రానికి ఈమని రైటర్ డైరెక్టర్. సెప్టెంబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా హార్ట్ టచ్చింగ్ ఎమోషన్స్, హల్సమ్ ఎంటర్‌టైన్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి బ్యూటీఫుల్ బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఈ సందర్భంగా మూవీ టీం థాంక్స్ మీట్‌ని నిర్వహించింది. ప్రెస్‌మీట్‌లో మూవీ ప్రజెంటర్ రానా దగ్గుబాటి మాట్లాడుతూ, '35 -చిన్న కథ కాదు' సక్సెస్ చాలా తృప్తిని ఇచ్చింది. నిదేదథామస్ అద్భుతంగా నటించింది. పెర్ఫారెన్స్‌తో ఆశ్చర్యపరిచి తన భుజాలపై సినిమాని ముందుకు తీసుకెళ్లింది. తనతో వర్క్ చేయడం హానర్‌గా వుంది. సురేష్ ప్రొడక్షన్ పిట్ట గొడ ద్వారానే విశ్వదేవ్ లాంచ్ అయ్యాడు. 35లో తన నటన సర్‌ప్రైజ్ చేసింది. మంచి కథలు చేయాలనే తపన ఇంకా ముందుకు తీసుకెళుతుంది. మీడియాకి థాంక్‌యూ అని అన్నారు. హీరోయిన్ నివేదథామస్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమాని అద్భుతంగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు, మీడియాకి, అందరికీ థాంక్‌యూ. మేము చాలా థియేటర్స్ విజిట్ చేశాం. అన్ని చోట్ల సినిమా ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని పంచుతోంది. అడియన్స్ అందిరికీ థాంక్. ఈ సక్సెస్ ఇక్కడినుంచి మొదలైంది. మేము పర్సనల్‌గా వచ్చి ఆడియెన్స్‌కిథాంక్స్ చెపుతాం. అందరికీ థాంక్‌యూ అని అన్నారు. విశ్వదేవ్ మాట్లాడుతూ, ఒక మంచి సినిమా వస్తే ఆడియన్స్, మీడియా ఎంతగొప్పగా సపోర్ట్ చేస్తారో '35 - చిన్న కథ కాదు'తో ప్రూఫ్ అయింది. థియేటర్స్ ఫుల్ అయిపోతున్నాయి. థియేటర్స్‌లో ఫెస్టివల్‌లా వుంది. యాక్టర్‌గా నాకు ఫస్ట్ సక్సెస్ వచ్చింది. నా ఫ్యామిలీ చాలా ఎమోషనల్ అయింది. నివేద, నందు, సృజన్, సిద్ధార్థ్ అందరికీ థాంక్ యూ మీ సపోర్ట్ ఇలానే ఉండాలని అన్నారు.





అషు రెడ్డి
నయా లుక్

# 'సుబ్రహ్మణ్య' ఫస్ట్‌లుక్

పాపులర్ యాక్టర్, డబ్బింగ్ ఆర్టిస్ట్ పి. రవిశంకర్ దర్శకత్వంలో 'సుబ్రహ్మణ్య' సినిమాతో తన కుమారుడు అద్వయ్‌ని హీరోగా పరిచయం చేస్తున్నారు. ఎస్‌జి మూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై తిరుమల్ రెడ్డి, అనిల్ కడియాల ఈ సోషియో ఫాంటసీ అడ్వెంచర్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. శ్రీమతి ప్రవీణ కడియాల, శ్రీమతి రామలక్ష్మి సమర్పణలో ఇటీవల విడుదల చేసిన ప్రీ లుక్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. వినాయక చతుర్థి సందర్భంగా సుబ్రహమణ్య నిర్మాతలు ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. కన్నడ సూపర్‌స్టార్ డా. శివరాజ్‌కుమార్ లాంచ్ చేసిన పోస్టర్‌లో అద్వాయ్‌ని టైటిల్ రోల్‌లో సుబ్రహ్మణ్యగా పరిచ యం చేశారు. పొడవాటి జుట్టు, గడ్డం, స్పెషల్ డిజైన్ చేసిన అవుట్ ఫిట్స్‌లో అద్వయ్ అద్భుతంగా కనిపించారు. తన లుక్స్‌లో ఇంటన్సిటీ కనిపిస్తోంది. విజువల్ ట్రీట్‌లా వున్న ఫస్ట్‌లుక్ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ చిత్రం ఇప్పటికే 60% నిర్మాణాన్ని పూర్తి చేసుకుంది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు ముంబయిలోని ప్రముఖ రెడ్ చిల్లీస్ స్టూడియోలో శరవేగంగా జరుగుతున్నాయి. ముంబై, హైదరా బాద్, బెంగళూరు, చెన్నై నుంచి ప్రముఖ స్టూడియోలలో విఎఫ్ఎక్స్ అండ్ సిజిఐ పనులు జరుగుతున్నాయి. సుబ్రహ్మణ్య సినిమా టెక్నికల్‌గా ఉన్నతంగా ఉండబోతుంది. దీనికి టాప్ నాచ్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. కెజిఎఫ్, సాలర్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తుండగా, విఘ్నేష్ రాజ్ సినిమాటో గ్రాఫర్. విజయ్‌కుమార్ ఎడిటర్. సప్తసాగరదాచే అండ్ చార్లీ 777 ఫేమ్ ఉల్లాస్ హైదూర్ ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనర్. పాన్ ఇండియా మూవీ సుబ్రహ్మణ్య తెలుగు, కన్నడ, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.



# 'ఎఆర్ఎమ్' అందరికీ కనెక్ట్ అయ్యే సినిమా

స్టార్ హీరో టోవినో థామస్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా పాంటసీ ప్రాజెక్ట్ 'ఎఆర్ఎమ్'తో ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేయడానికి సిద్ధంగా వున్నారు. టోవినో థామస్ 50మైల్‌స్టోన్ మూవీగా వస్తున్న ఈ చిత్రంలో కృతిశెట్టి, ఐశ్వర్య రాజేష్, సురభి లక్ష్మి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. డెబ్యుటెంట్ జితిన్ లాల్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డాక్టర్ జకారియా థామస్‌తో కలిసి మ్యాజిక్‌ఫేమ్స్, యుజిఎమ్ మోషన్ పిక్చర్స్ బ్యానర్లపై లిస్టిన్ స్టీఫెన్ నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని తెలుగులో మైత్రీ మూవీ మేకర్స్ డిస్ట్రిబ్యూటర్స్ గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. 'ఎఆర్ఎమ్' సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో టోవినో థామస్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**ఇది మీ 50 మైల్‌స్టోన్ మూవీ .. ఈ ప్రాజెక్ట్ ఎలా మొదలైంది?**
స్మాల్ యాక్టర్ కెరీర్ ప్రారంభించాను. సపోర్టింగ్, కామెడీ విలన్ రోల్స్ చేశాను. 2016 నుంచి లీడ్ రోల్స్ చేస్తున్నాను. యాక్టర్ కావాలనేది నా డ్రీం. ఇప్పుడా డ్రీంలో జీవిస్తున్నాను. ఇందులో మూడు పాత్రలు ఇష్టమై అయితే దొంగగా కనిపించే మణి పాత్ర కొంచెం ఎక్కువ ఇష్టం. చాలా పాషనేటింగ్ క్యారెక్టర్ అది తను చాలా కాన్ఫిడెన్స్‌గల దొంగ ఆడియన్స్ ఆ క్యారెక్టర్‌ని చాలా ఎంజాయ్ చేస్తారు.

**మీరు ఆరు నెలల్లో కళరి ఫైట్ నేర్చుకున్నారా?**
ఆరునెలల్లో కళరి నేర్చుకోవడం అనేది పెద్ద మాట. ఆరు నెలలు కళరి ఫైట్ ప్రాక్టీస్ చేశాను. కొన్ని బేసిక్స్‌పై అవగాహన వచ్చింది.

**ఇంత పెద్ద స్కేల్‌వున్న సినిమాకి డెబ్యూటెంట్ డైరెక్టర్‌పై నమ్మకం వుంచడం గురించి?**
జితిన్ లాల్‌తో నాకు ఎనిమిదేళ్ళుగా జర్నీ వుంది. తను చెప్పిన స్క్రిప్ట్ అద్భుతంగా వుంది. నా కెరీర్‌లో 80 శాతం సినిమాలు కొత్తదర్శకులతోనే చేశాను. పరస్పర నమ్మకంతోనే ఇది సాధ్యపడుతుంది.

**ఎఆర్ఎమ్‌లో ఎదురుకున్న ఛాలెంజింగ్ ఏమిటి?**
సినిమా చూసినప్పుడు మీకు అర్థమౌతుంది. ఇందులో చాలా ఫైట్స్ సీక్వెన్స్‌లు వున్నాయి. క్యారెక్టర్ స్విచస్ వుంటాయి. మేకప్‌కే చాలా సమయం పట్టేసేది. చాలా లోకేషన్స్‌లో షూట్ చేశాం. క్యారెక్టర్‌కోసంచాలాప్రిపేర్ అయ్యాను. నోట్స్ రాసుకున్నాను. అవన్నీ హెల్ప్ అయ్యాయి.

**కృతిశెట్టి క్యారెక్టర్ ఎలా వుండబోతోంది?**
ట్రైలర్‌లో మూడు డిఫరెంట్ లవ్‌స్టోరీస్ కనిపించాయి. ఈ ప్రేమకథల్లో కృతిశెట్టి, ఐశ్వర్య రాజేష్, సురభి లక్ష్మి అద్భుతంగా నటించారు.

**త్రీడీ రిలీజ్ చేయడం గురించి?**
ఈ సినిమాకి ఇమాజినరీ ఫిక్షనల్ వరల్డ్‌ని క్రియేట్ చేశాం. అందరినీ కకథలో లీనం చేయడం కోసం త్రీడీ చాలా హెల్ప్ అవుతుంది. ఇంగ్లీష్ స్పానిస్ భాషల్లోనకూడా విడుదల చేస్తున్నాం. దాదాపు ముప్ఫై భాషల్లో సబ్ టైటిల్స్ వేస్తున్నాం.

**యూనివర్శల్‌గా కనెక్ట్ అయ్యే సినిమా. ఎఆర్ఎమ్ టైటిల్ గురించి?**



హీరో
టోవినో థామస్

ఎఆర్ఎమ్ .. 'అజాయంతే రందం మోషణం'. అజయన్ రెండో దొంగతనం అని దీని అర్థం. మిగతాభాషల వారికి ఈ పేరు పలకడం కాస్తా కష్టం.

# ఇ-ఫాస్టింగ్ అవసరమే !

**డైటింగ్ కోసమో, భక్తి పేరుతోనో అప్పుడప్పుడూ ఓ పూట అయినా ఉపవాసం చేస్తుంటాం. అలానే మన మానసిక ఆరోగ్యం కోసం వారంలో ఓ రోజు ఈ-ఉపవాసమూ చేయమంటున్నారు నిపుణులు. అసలేమిటిది? ఎందుకో తెలుసుకుందామా!**



ఆ మధ్య మధ్యప్రదేశ్ బేగంగంజ్ ప్రాంతంలో కొందరు జైనులు.. పర్యూషణ్ పర్వ్ సందర్భాన్ని పురస్కరించుకుని ఆ రోజు డిజిటల్ ఫాస్టింగ్ చేశారు. ఆధ్మాత్మిక భావనలో గడిపేశారు. ఆత్మశుద్ధి చేసుకోగలగడం, ఆత్మ పరిశీలనకు అవకాశం కలగడంతోపాటు ఆధ్యాత్మికంగా తమను తాము మెరుగుపర్చుకోవడానికి అవకాశముంటుందని ఈ ప్రయోగం చేశారట.

**అసలేంటిది:** కొన్ని గంటలు లేదా ఓరోజు పూర్తిగా ఎలక్ట్రానిక్ వస్తువులు, గ్యాడ్జెట్లకు దూరంగా ఉండటమే ఈ-ఫాస్టింగ్! దీనివల్ల ఒత్తిడి అదుపులో ఉంటుంది. అశాంతి ఆమడ దూరం పారిపోతుంది. అందుకే, నెలలో కనీసం రెండు రోజులైనా దీన్నిపాటించాలంటున్నారు నిపుణులు.

**ఏం చేద్దాం ...** ఈ ఫాస్టింగ్‌కు అలవాటు పడటం అంత సులువేం కాదు. ముందు మీ రోజువారీ అవసరాలేంటి? ఎలక్టానిక్ వస్తువులైన ఫోన్, ల్యాప్‌టాప్, స్మార్ట్ వాచ్.. ఇలా ఏదీ లేకుండా ఉండగలమా లేదా? అన్నది గమనించుకోండి. దానికి కొన్ని రోజుల ముందు నుంచే చిన్నగా ఒక్కో అలవాటునీ తప్పించుకోండి. ఉదయం నిద్ర లేవడానికి గడియారంలోనే అలారం పెట్టండి. ఫోన్‌లో కాలక్షేపానికి వినియోగించే అనవసరమైన యాప్స్‌ను తొలగించండి. సామాజిక మాధ్యమ ఖాతాలను సైన్‌అవుట్ చేసేయండి.

**ప్రయోజనాలెన్నో..** నిద్రలేచిన వెంటనే ఫోన్ లేకుండా.. ఆరుబయట అందాలను ఆస్వాదించొచ్చు. నులివెచ్చని సూర్యోదయాన్ని చూస్తూ కాఫీ తాగుతూ ఉల్లాసంగా గడిపేయొచ్చు. చిన్న చిన్న స్ట్రెచ్‌లు, నడక, యోగాసనాలు ప్రయత్నిస్తూ శరీరాన్ని దృఢంగా ఉంచుకోవచ్చు.

- ఆపై రోజువారీ ప్రణాళిక చేసుకోవడం, సకాలంలో పనులు పూర్తిచేయడం వంటివన్నీ చకచకా పూర్తయిపోతాయి.
- పత్రికలు, మ్యాగజీన్‌లు చదవండి. చుట్టుపక్కల వారితో మాట్లాడండి. ఇవన్నీ మీకో కొత్త ప్రపంచాన్ని పరిచయం చేస్తాయి. అదీ లేదంటే ఆసక్తి ఉన్న మరో అంశంపై దృష్టిపెట్టండి.
- విరామమో, విశ్రాంతో అంటూ.. గ్యాడ్జెట్స్‌తో గడిపేసిన మీరు కుటుంబానికి తగిన సమయం కేటాయించి ఉండకపోవచ్చు. ఇందుకు ఈ టైమ్‌ని వాడండి. కలిసి భోజనం చేయండి. అంతా కలిసి ఆటలాడండి. ఇవన్నీ మీలో ఆందోళనల్ని దూరం చేస్తాయి. ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయి. నిద్రలేమి సమస్యను తగ్గించి మానసిక ప్రశాంతతను అందిస్తాయి. □

# పూల అమ్మకంతో రూ.80 కోట్లు !

**మల్లెపూలు దుబాయిలో ఎవరు కొంటారు?... వ్యాపారం మొదలు పెట్టినప్పుడు ఆమెకు వచ్చిన విమర్శ ఇది. ఆ మాటలు పట్టించుకుని ఉంటే ఆవిడ కూడా ఓ సాధారణ పూల వ్యాపారిలా మిగిలి ఉండేవారేమో! కానీ, సవాళ్లనే మెట్లు ఎక్కుతూ, అనుభవాల్నే ఊహతంగా మలుచుకున్నారామె. కాబట్టే, పూలతో రూ.80 కోట్లు టర్నోవర్ అందుకుంటున్నారు 'శ్రీ వెన్‌గార్డ్ ఎక్స్‌పోర్ట్స్' కంపెనీ వ్యవస్థాపకురాలు ఉమాశంకరి. ఆ అనుభవాలు మనతో పంచుకున్నారిలా..**

మాది కేరళలోని పాలక్కాడ్. 1997 వివాహమయ్యాక నా భర్త సేతుమాధవన్ ఊరైన దిండుక్కల్‌కు వచ్చేశాను. ఆయన ఎలక్ట్రికల్ వస్తువులు విక్రయించేవారు. కానీ కొన్ని కారణాల వల్ల దాన్ని కొనసాగించలేకపోయారు. అప్పుడు కోయంబత్తూరులో పూలవ్యాపారం జోరుగా సాగుతుండేది. దాంతో మేమూ అక్కడికి వెళ్లాలని నిర్ణయించుకున్నాం. పూల వ్యాపారం గురించిన ఓనమాలు అక్కడే నేర్చుకున్నాను. 2000వ సంవత్సరంలో రూ.5 లక్షల పెట్టుబడితో దిండుక్కల్‌లో పూల ఎగుమతి వ్యాపారాన్ని ప్రారంభించాను. అప్పట్లో పూలను తమిళనాడు నుంచి ఎగుమతి చేసేవారెవరూ లేరు. దుబాయిలో తెలిసిన వ్యాపారులు ఉండడంతో అక్కడికే వీటిని ఎగుమతి చేయాలనుకున్నాం. మొదాట్లో 30 కిలోల మల్లెపూలను మాలకట్టి వెదురుబుట్టల్లో పేర్చి దుబాయికి పంపించేవాళ్లం. దుబాయిలో మల్లెపూలు ఎవరు కొంటా'రని చాలామంది ఎగతాళిగా మాట్లాడారు. అవేమీ పట్టించుకోలేదు. ఒక్కో సవాలు దాటుకుంటూ అనుభవం పెంచుకోవడానికి రెండేళ్లు పట్టింది.

**ఐదు ప్యాకింగ్ హౌస్‌లతో...** మల్లెపువ్వు జీవిత కాలం చాలా తక్కువ. దాంతో అవి త్వరగా వాడిపోయేవి. అప్పుడే ఎలాగైనా తాజా పూలను గమ్యస్థానానికి చేర్చాలనుకున్నాం. దీనికోసం ముందు మల్లె మొగ్గలను సాధారణ నీటిలో నానబెడతాం. ఆ తరవాత ఐస్‌క్యూబ్‌లు వేసిన చల్లటి నీటిలో ఒకసారి వేసి తీస్తాం. దీని వల్ల మొగ్గలు త్వరగా వికసించకుండా ఉంటాయి. అంతేకాదు, సూర్యోదయానికి ముందు తెంపిన, నాణ్యమైన మొగ్గలను మాత్రమే స్థానిక రైతుల నుంచి కొంటాం. వీటన్నింటివల్లా మల్లెపూలను తాజాగా గమ్యస్థానానికి చేర్చడంలో విజయవంతమయ్యాం. దాంతో మిగిలిన రకాల పువ్వులూ పంపాలని ఆర్డర్లు వచ్చాయి. మల్లె, చామంతి, బొండుమల్లి, సంపంగి, తామర, గులాబీ.. వంటి పూలను సింగపూర్, మలేషియా, అమెరికా వంటి దేశాలకూ ఎగుమతి చేయడం ప్రారంభించాం. హోసూర్, ఊసిలంబట్టి, నిలకోట్టై, సత్యమంగలం, కర్ణాటకల్లో ప్యాకేజింగ్ హౌస్‌లు ఏర్పాటుచేసుకున్నాం. ఇక్కడి నుంచే విడిపూలు, మాలలుగా కట్టిన వాటిని దగ్గర్లో ఉన్న విమానాశ్రయానికి తీసుకెళ్లి వెంటనే ఎగుమతి చేసేస్తాం. దుబాయికి సాయంత్రం వేళల్లోనే పూలు పంపిస్తాం. అక్కడ తనిఖీలు ముగిసి తెల్లవారు జామునకు షార్జాకు చేరుకుంటాయి. అదే అమెరికాకు పంపాలంటే మాత్రం రెండు రోజులు పడుతుంది. దానికి తగ్గట్టుగా థర్మాకోల్ బాక్స్‌ల్లో మధ్యన, అడుగున ఐస్‌క్యూబ్స్ పెట్ట పువ్వులను ప్యాక్ చేస్తాం. దుబాయి, అమెరికాకు కలిపి వారానికి





20-24 టన్నులు చొప్పున పంపిస్తున్నాం. ప్రస్తుతం 10 ఎకరాల్లో మల్లెపూలను సాగు చేస్తున్నాం. మనదేశంలో అయితే, పెళ్లిళ్లకూ, ఆలయ వేడుకలకూ, ఆర్డర్లు ఎక్కువగా వస్తుంటాయి. ఏడాది మొత్తం వ్యాపారం జరుగుతూనే ఉంటుంది. రూ.80 కోట్ల టర్నోవర్‌కి చేరుకున్నాం. ప్యాకింగ్, డెలివరీ పనులు నేను చూసుకుంటే, పూల కొనుగోలు మావారు చూసుకుంటారు. పార్ట్‌టైమ్‌గా వందమందికిపైగా, ఫుల్‌టైమ్‌గా 30మంది దాకా ఉపాధి కల్పించగలుగుతున్నందుకు ఆనందంగానూ, గర్వంగానూ ఉంది. □



# టైమ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి..

మనం స్నేహితులను కలవడానికి వెళ్తున్నప్పుడు ట్రాఫిక్ జామ్ అయిదనుకోండి. అప్పుడు మీకు ఏమనిపి స్తుంది? అబ్బా ఈ ట్రాపిక్‌లో ఎంతసేపూ సమయం గడవదే అనే కదా! అదే మరి స్నేహితులతో సరదాగా ముచ్చట్లాడు తుంటే ఏమనిపిస్తుంది. అప్పుడు టైమ్ అయిపోయిందా! అని కదా. సమయం ఎప్పుడూ ఒకలానే ఉంటుంది. మరిమనికి ఎందుకు అలా అనిపిస్తుందో తెలుసా! 'సమయమే డబ్బు', 'సమయాన్ని ఆదా చేయడం, ఖర్చుచేయడం' లాంటి మాటలు ప్రస్తుత జీవనశైలిలో మనం సమయానికి ఇచ్చే ప్రాధాన్యతను తెలియజేస్తున్నాయి. ముఖ్యంగా ఇవి పట్టణ వాతావరణంలో నివసించే వారికి బాగాసరిపోతాయి. ఎందుకంటే వీళ్ల ప్రకృతి సూచనల కంటే ఇంట్లో గడియారాన్ని అనుసరించే రోజువారీ పనులు చేసుకుంటారు కాబట్టి. నిజానికి సమయంపై ఇంతలాధారపడడం, మన ఆరోగ్యంపైనా ప్రతికూల ప్రభావం చూపిస్తుందని టుర్కూ యూనివర్సిటీ చేసిన పరిశోధనల్లో వెల్లడైంది. సమయం సరిపోవట్లేదు అనే భావనా ఇందులో నుంచి వచ్చిందేనట. అందుకే నగారల్లో ఉండేవారు ఎక్కువగా ప్రకృతిలో ఎక్కువ సమయం గడిపేలా చూసుకోవాలి. అప్పుడే మనకు 'బ్యాలెన్స్‌డ్ సెన్స్ ఆఫ్ టైమ్ వస్తుంది. సహజసిద్ధ వాతావరణంలో ఉండేవారికీ, పట్టణ వాతావరణంలో ఉండేవారికీ సమయాన్ని గడపడంలో తేడా ఉంటుందట. అంతేకాదు కొంతమందిని గతంలో జరిగిన చేదు విషయాలూ, చెడు సంఘటనలూ వర్తమానంలో పదేపదే గుర్తుకు వస్తూ వేధిస్తుంటాయి. అటువంటి వారూ ప్రకృతిలో గడపడం వల్ల వాటినుంచి బయటపడ గలుగుతారట. □

# ఉలవలు తింటున్నారా ?

**ఉలవలు అనగానే.. వాటిని పశువులకు దాణాగా పెడతారనీ, కొన్ని ప్రాంతాల్లో ఉలవచారు తయారు చేస్తారనీ మాత్రమే అనుకుంటాం.** కానీ, పోషకాలు పుష్కలంగా ఉండే ఈ సూపర్‌ఫుడ్‌తో చాట్‌లు, వడలు.. వంటి మరెన్నో రకాల వంటకాలనూ చేసుకోవచ్చు. ఉలవల్లో సాల్యుబుల్ ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఈ గింజల్ని డైట్‌లో చేర్చుకోవడం వల్ల మలబద్ధకం, గ్యాస్‌వంటి జీర్ణ సంబంధిత సమస్యలూ ఎదురు కావు. ఆకలినీ పెంచుతాయి. అధికబరువునీ నియంత్రిస్తాయి. పైగా వీటిల్లో గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల రక్తపోటు, చక్కెర వ్యాధి అదుపులో ఉంటాయి.



- ఉలవల్ని, కొత్త బియ్యాన్ని సమానంగా తీసుకుని జావ చేసుకుని తాగితే కాల్షియం లభిస్తుంది. ఎముకలకు కండరాలకు తక్షణ శక్తి లభిస్తుంది. అలానే, వీటికి యాంటీ మైక్రోబియల్ లక్షణాలు ఉండటం వల్ల గాయాలు త్వరగా మానతాయి.
- ఈ గింజల్లోని ఫెనోలిక్ సమ్మేళనాలు కొలెస్ట్రాల్‌ని కరిగిస్తే, ఇవి యాంటీ లిథోజెనిక్‌గా పనిచేయడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలానే ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఐరన్, ఫాస్పరస్ వంటివాటితో పాటు బి1,బి2, బి6, సి విటమిన్లు సమృద్ధిగా లభిస్తాయి. దీనివల్ల మాంసాహారానికి సమానంగా ప్రొటీన్ కూడా దొరుకుతుంది. ఇక, రక్తహీనతతో, ఎముకల బలహీనతతో బాధపడే మహిళలు, చిన్నారులు రోజూ సుప్‌లా తాగితే సరి. సమస్యలు తగ్గుముఖం పడతాయి. వ్యాధినిరోధకశక్తి మెరుగ్గా పనిచేస్తుంది. □

# ఏ ఫేస్‌వాష్ వాడుతున్నారు?


స్కిన్‌కేర్ రొటీన్‌లో మొదట గుర్తొచ్చే ఉత్పత్తి ఏది? ఫేస్‌వాష్ కదూ! అత్యంత ప్రధానమైనది కూడా.కానీ దాన్ని ఎంచుకోవడంలోనే సమస్య. ఎవరినో గుడ్డిగా అనుసరించక.. మీకు అనువైనదేదో మీరే ఎంచుకోండిలా.. ముఖం శుభ్రం చేసుకోవడానికేగా..ఏదైతేనేం



చాలామంది ఇలాగే అనుకుని అశ్రద్ధ చేస్తారు. క్రీములపై పెట్టన శ్రద్ధ దీనిపై పెట్టరు. కానీ అదే తగదు. మీది జిడ్డుచర్మం, యాక్నే కూడా ఉంటే జెల్, క్లే రకాలను ఎంచుకోండి. ఇవి నూనెల విడుదలనుతగ్గించడమే కాదు..యాక్నేకి కారణ మయ్యే బ్యాక్టీ రియానూ దూరం చేస్తాయి. పొడి, సెన్సిటివ్ చర్మాల వాళ్లకి క్రీమ్ తరహావి నప్పుతాయి. ఫోమ్ క్లెన్సర్లు కాంబి నేషన్ చర్మం ఉన్నవారికి సరిపోతాయి. అదే మిసెల్లర్ రకాలనుకోండి.. ఏచర్మరకమైనా ఎంచుకోవచ్చు. ఇక యాక్నే, బ్లాక్, వైట్ హెడ్స్ ఇబ్బంది పెడుతోంటే సాల్సిలిక్ యాసిడ్, బెంజైల్ పెరాక్సైడ్ ఉండేలా చూసుకోవాలి. టీట్రీ ఆయిల్ రకాల్లోని యాంటీ మైక్రరోబియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలూ యాక్నేకి చెక్ పెడతాయి. చర్మం పొడిబారి ముడతలు, గీతలు వస్తోంటే హైలురోనిక్ యాసిడ్, సెరమైడ్ రకాలు కావాలి. ఇవైతే కావాల్సిన తేమను అందించి, స్కిన్ నిగనిగలాడేలా చేస్తాయి. చరనమం నునుపుగా కనిపించాలి. పిగ్మెంటేషన్ పోవాలంటే నియాసినమైడ్ చక్కని పరిష్కారం.. మీ ఫేస్‌వాష్‌లో దీనికి చోటివ్వాల్సిందే. చర్మం తీరేదైనా.. ఎంచుకున్నా క్లెన్సర్‌లో సల్ఫేట్స్, కృత్రిమ, సింథటిక్ సువాసనలు, ఆల్కహాల్, థాలేట్స్, పారాబెన్స్ వంటివి ఉండకుండా చూసుకోండి. ఇవి చర్మానికి హాని కలిగించడమే కాదు.. అప్పటికే ఉన్న సమస్యలనీ తీవ్రతరం చేయగలవు. కాబట్టి.. ఎంచుకునేప్పుడే సరిచూసుకోండి. మీకు తగినదే వాడండి. □

# ఇంట్లోనే పాప్‌కార్న్ !

సినిమాకి వెళ్లాలంటే ఇంటర్వెల్లో పాప్‌కార్న్ ఉండాల్సిందే లేదంటే.. ఏదో వెలితిగా, చక్కగా ఉంటుంది. ఈ పేలాలు థియేటరుకే పరిమితం కాదు. ఇంట్లోనూ ఇష్టంగా తినేస్తాం. అంత ఇష్టమైన పాప్‌కార్న్ బయట కొనుక్కుంటే. ప్యాకెట్ తెరిచాక వెంటనే తినేయాలి. లేదంటే క్రిస్పీనెస్ ఉండదు. సాగినట్లవుతాయి. అంతకంటే ముఖ్యంగా.. అవి నిలవుండేందుకు రసాయనాలు ఉపయోగిస్తారు. అలాంటి ఇబ్బందులు లేకుండా ఇంట్లోనే చేసుకుంటే బాగుంటుంది కదూ! ఎలాగంటారా.. ఎండు మొక్కజొన్న గింజలు కొన్నిటిని ఒక పాత్రలోకి తీసుకుని.. అందులో ఆలివ్ నూనె లేదా వెన్న, కొంచెం ఉప్పు వేసి కలియ తిప్పాలి. వీటిని అవెన్‌కు అనుకూలమైన



పేపర్ బ్యాగ్‌లో వేసి, చివర్లో మూసేయాలి. ఇప్పుడు అవెన్‌లో పెట్టి, నిమిషం పాటు ఉంచితే సరి. ఘుమఘుమలాడే వేడి వేడి పాప్‌కార్న్ సిద్ధం. ఇక తిని ఆనందించడమే తరువాయి. □

# భగవంతుడి దగ్గరకు..



మనసు మాట విన్నామంటే పిల్లవాడు చెప్పిన సలహా పండితుడు పాటించినట్లుంటుంది. 18 క్షణాల పాటు ఆలోచనా రహిత స్థితిని సాధిస్తే ఆత్మజ్ఞానం సిద్ధించినట్లే అన్నాడో ఆధ్యాత్మికవేత్త. అదంత సులభం కాదు మరి. అందుకెంతో సాధన అవసరం. కోపతాపాలు శరీరంతోపాటు మనసునూ ప్రభావితం చేస్తాయి. కోపం, కామం విశ్వామిత్రుణ్ణి సైతం సాధనలో ఆటంకపరిచాయి. వందల సంవత్సరాల కఠోర తపస్సు నిరుపయోగమైంది. తీవ్ర తపస్సు వల్ల లోకానికి ముప్పు వాటిల్లు తుందని వశిష్ఠుడు వచ్చి చెబితే అప్పుడు తపస్సు విరమించాడు. విజయ గర్వితుడయ్యాడు. తర్వాత నిజానిజాలు గ్రహించి తనకన్నా అతడే గప్పవాడని తెలుసుకున్నాడు. సాధనాలు సదా ప్రశాంతంగా ఉండేందుకు ప్రయత్నిస్తారు. ఇతరులు ఏమైనా ఇబ్బంది కలిగించినా సహనం చూపి ఔదార్యాన్నీ, ఔన్నత్యాన్నీ చాటు కుంటారు. ముఖ్యంగా ఈర్ష్య, ద్వేషాలు మనిషిని దిగజారుస్తాయి. ఉద్వేగస్థితిలో ఎదుటివారి సంపద, పదవి, గౌరవాలు చూస్తే ఈర్ష్య కలుగు తుంటుంది. రాజసూయ యాగంతో పాండవులకు లభించిన సంపదలు, గౌరవాలు చూసి అసూయ చెందిన దుర్యోధ నుడు వైరానికి దిగడంతో కురుక్షేత్ర సంగ్రామం సంభవించింది. వినాశనానికి దారితీసే అసూయను తృప్తితో, అశాంతి కలిగించే ద్వేషాన్ని ప్రేమతో జయించాలి. ప్రేమ శత్రువులను కూడా మిత్రులుగా మారుస్తుంది. సుఖాలకు ఆనందం, దుఃఖాలకు విచారం సాధకుడికి కూడదు. అవి అంటని ద్వంద్వాతీత స్థితి వస్తేనే సాధకుడి ప్రయాణం గాడిలో పడినట్లవుతుంది. అలాగే పుట్టుకను మరణం వెంటాడు తుందనే ఆలోచన భయాన్ని కలిగిస్తుంది. అది సహజమని అర్థంచేసుకుని ఆధ్యాత్మికంగా పురోగమిస్తే ప్రేమ, సహనం, కరుణ, శాంతి లభిస్తాయి. జీవుడు, దేవుడు ఒకరేనన్న భావన ఏర్పడాలి. ఆ అద్వైతం లోంచి సర్వవ్యాపకత్వం వస్తుంది. అక్కడే ఆత్మజ్ఞాన అంకురం మొల కెత్తు తుంది. అదే సాధనలో మహావృక్షమై భగవంతుడి దగ్గరకు చేరుస్తుంది. □

ఆధ్యాత్మికం

# పిల్లలకు తాజా పాలు

పిల్లల పోషణ.. పాలతో పరిపూర్ణమవుతుంది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో తాజా పాలు దొరకడం కొంచెం కష్టమే. దాంతో చాలా మంది.. ముఖ్యంగా పట్టణాలూ, నగరాల్లోని వాళ్లు ప్యాకెట్ పాలను వాడటానికే మొగ్గు చూపుతుంటారు. అయితే వీటి ఎంపికలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా అనారోగ్యాలు తప్పవని హెచ్చరిస్తున్నారు నిపుణులు. దీని మీద కార్నెల్ యూనివర్సిటీ చేసిన పరిశోధనలో ఎన్నో ఆశ్చర్యకర విషయాలు వెల్లడయ్యాయి. పేపర్‌బోర్డు లేదా టెట్రా ప్యాకింగుతో తయారైన పాల డబ్బాల్లో బ్యాక్టీరియా శాతం అధికంగా ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. కారణాలను అన్వేషిస్తే.. పాలను శుద్ధిచేసిన తరవాత వాటిని డబ్బాల్లో నింపడానికి వినియోగించే మెషిన్లే ఇందుకు కారణమని తేల్చిరు. ఇందులో భాగంగా మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్లలో పాల శాంపిళ్లను తీసుకుని పరీక్షించారు. వారం తరవాత వాటిల్లోని పాలు 30 శాతం పాడైతే, రెండు వారాలకల్లా 41 శాతం పాడైనట్లు గుర్తించారు. అంతే కాదు రుచిలోనూ తేడాను గమనించారట. మరో విషయం ఏంటంటే.. పెద్ద కంటైనర్లలోని పాలకంటే చిన్న కంటైనర్లలోని పాలు త్వరగా పాడవుతున్నాయనీ చెబుతున్నారు.యంత్రాల వాడకం పెరగడం, వాటిని శుభ్రం చేయడం క్లిష్టతరంగా ఉండటమే ఈ పరిస్థితికి దారితీస్తోంది. ఈ మెషిన్లను మరింతశ్రద్ధతో శుభ్రం చేయాలనీ, అవసరమైతే వాటి డిజైన్‌లోనూ మార్పులు చేయాలని ఆయా సంస్థకు సూచిస్తున్నారు పరిశోధకులు. వినియాఎగదారులు ఈ టెట్రా ప్యాకెట్లనూ, పేపర్‌బోర్డు కంటైనర్లనూ వినియోగించడంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. ముఖ్యంగాగర్భిణులూ, పిల్లలూ వీటిని వాడేటప్పుడు అప్రమత్తంగా ఉండాలట. □

# వర్షాల్లో కురులు పదిలమిలా !

**ఎన్నిసార్లు శుభ్రం చేసుకున్నా ముఖం జిడ్డుగా మారడం, ఎంత దువ్వుకున్నా జుట్టు పిచ్చుక గూడులా తయారవడం.. వర్షాకాలంలో అధిక హ్యుమిడిటీ వల్ల తలెత్తే సమస్యలివి! ఇలాంటి** వాతావరణాన్ని ఎదుర్కొని అందాన్ని సంరక్షించుకోవడమంటే సవాలనే చెప్పాలి. ముఖ్యంగా కుదుళ్ల జిడ్డుగా మారడం, జుట్టు రాలడం, గడ్డిలా తయారవడం.. వంటి కేశ సంబంధిత సమస్యలు ఈ కాలంలో అమ్మాయిలకు ఎక్కువగా ఎదురవు తుంటాయి. అయితే జుట్టు ఆరోగ్యాన్ని సంరక్షించుకునే క్రమంలో కొన్ని చిట్కాలు పాటిస్తే హ్యుమిడిటీలోనూ కేశాల పట్టులా మెరిపించచ్చని చెబుతున్నారు సౌందర్య నిపుణులు. మరి, ఆ చిట్కాలేంటో తెలుసుకుందాం..




**వానలో తడిశారా? ...** వానలో తడవడమంటే అందరికీ ఇష్టమే.. ముఖ్యంగా అమ్మాయిలైతే వర్షానినన మరింతగా ఎంజాయ్ చేస్తారు. అయితే ఇలా తడిసిన తర్వాత జుట్టును అలాగే ఆరబెట్టుకోవడం మనలో చాలామందికి అలవాటు. కానీ అలా చేయకుండా చల్లటి నీటితో ఓసారి తలస్నానంన చేసి జుట్టు ఆరబెట్టు కోమంటున్నారు నిపుణులు. ఎందుకంటే సాధారణంగానే వర్షపు నీటిలో కొన్ని ఆమ్ల గుణాలుంటాయట! అసలే ఈ కాలంలో హ్యుమిడిటీ వల్ల కుదుళ్ల జిడ్డుగా మారి వివిధ రకాల ఇన్ఫెక్షన్లకు కారణమవుతాయి. వీటికి ఈఆమ్ల గుణాలుతోడవడం వల్ల సమస్య మరింత పెరుగుతుందని, అందుకే వర్షంలో తడిసిన తర్వాత శుభ్రంగా తలస్నానం .చేసి జుట్టును పొడిగా ఆరబెట్టుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. తద్వారా వర్షంలో తడిసినా జుట్టు ఆరోగ్యం దెబ్బతినకుండా జాగ్రత్తపడచ్చు.



**స్టైలింగా..?ఐ వద్దే వద్దు....** జుట్టుతో రోజుకో రకమైన కొప్పు వేసుకోవడం లేదంటే వివిధ హెయిర్‌స్టైల్స్ ప్రయత్నించడం మనకు అలావాటే! అయితే ఈ క్రమంలో వేడి ఉత్పత్తి చేసే హెయిర్ స్టైలింగ్ టూల్స్ వాడక తప్పదు. అలాగని వాడితే జుట్టు ఆరోగ్యందెబ్బతినడం ఖాయం. అసలే హ్యుమిడిలీ కారణంగా జుట్టు గడ్డిలా తయారవుతుంది. దానిపై నుంచి హెయిర్‌స్టైలింగ్ చేశామంటే అది పిచ్చుక గూడులా మారిపోతుంది. కాబట్టి స్టైల్ అంటూ జుట్టును అలాగే వదిలేయడం, వివిధ రకాల హెయిర్ స్టైల్స్ ప్రయతిననంచడం, హెయిర్ స్టైలింగ్ టూల్స్ వాడడంకంటే.. చక్కగా పైకి ముడే సుకోవడం/బన్ వేసు కోవడం లేదంటే నీట్‌గా జడ వేసు కోవడం మంచిది.

**నూనె పెట్టుకోవద్దు !.....** జుట్టు, కుదుళ్ల ఆరోగ్యంగా ఉండానికి తరచే నూనె పెట్టుకోమని సూచిసుంటారు., నిపుణులు. అయితే వర్షాకాలంలో మాత్రం ఈ అలవాటును కాస్త తగ్గించుకోవడం మంచిదంటున్నారు. ఎందుకంటే నూనెకు వర్షాకాలంలో ఉండే హ్యుమిడిటీ కూడా తోడవడంతో జట్టు మరింత జిడ్డుగా మారుతుంది. దీనివల్ల కుదుళ్లలో చుండ్రు, ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఎక్కువ మరి, జుట్టుకు నూనె లేకపోతే ఎలా? అనుకోకడి. నూనెకు బదులు నీటి ఆధారిత సీరమ్స్ వాడవచ్చు. తద్వారా జిట్టుజిడుడ్డగా మారకుండా జాగ్రత్తపడచ్చు. అయితే మరీ అంతగా నూనె పెట్టుకోవాలనుకునే వర్షానిరాత్రి పడుకునే ముందు కుదుళ్ళజిట్టుకు నూనె పట్టించి.. ఉదయాన్నే గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేసేయాలి.



**ఇలాంటప్పుడు సీరమ్ మంచిదే !..** కొంతమంది జుట్టు ఎంత దువ్వినా కాసేపటికే చెదిరిపోతుంది. దీంతో పదే పదే దువ్వుకోవడం, ఎక్కడికక్కడ హెయిర్ పిన్స్/క్లిప్స్ పెట్టేయడం.. వంటివి చేస్తుంటారు. నిజానికి దీనివల్ల జుట్టు చెదిరిపోకుండా ఉండడమేమో గానీ.. పిన్స్/క్లిప్స్ పెట్టేయడం.. వంటివి చేస్తుంటాయి నిజినాకి దీనివల్ల జుట్టు చెదిరిపోకుండా ఉండడమేమో గానీ.. పిన్స్ తీసేశాక మరింత గడ్డిలాగా మారుతుంది. అందుకే అలాటి వారు జడ/హెయిర్‌స్టైల్ వేసుకోవడానికి ముందు కాస్త హెయిర్ సీరమ్‌ని అప్లై చేసుఎకుంటే ఫలితం ఉంటుందంట! అంతేకాదు.. ఈ కాలలలో జుట్టు, కుదుళ్లలో ఉన్న తేమ, జిడ్డును తొలిగించి జుట్టును మృదువుగా మార్చడంలోనూ ఇది సమాయపడుతుంది. □

# బంగ్లా తొలి టెస్టుకు భారత్ జట్టు ఖరారు



## రోహిత్ కెప్టెన్సీలో 16 మందిని ప్రకటించిన బిసిసిఐ

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్ టెస్టు సిరీస్‌లో తొలి మ్యాచ్ కోసం భారత్ టీమ్ ఖరారైంది. భారత్ వేదికగా ఈ నెల 19న తొలి టెస్టు ప్రారంభం కానుంది. ఈ పర్యటనలో భారత్, బంగ్లాదేశ్ మధ్య రెండు టెస్టులు, మూడు టీ20 మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఈ మేరకు దీనికి సంబంధించి రోహిత్ శర్మ కెప్టెన్సీలో 16 మందితో కూడిన జట్టును భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రకటించింది. ఇక రోడ్డు ప్రమాదం తర్వాత చాలా కాలం క్రికెట్‌కు దూరంగా ఉన్న రిషబ్ పంత్, ఈ సిరీస్‌తో దాదాపు 20 నెలల అనంతరం టీమిండియా టెస్టు టీమ్‌లో రీ ఎంట్రీ ఇవ్వనున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న దులీప్ ట్రోఫీలో ఇండియా-ఎ జట్టుపై రెండో ఇన్నింగ్స్‌లో టాపార్డర్ విఫలమైన సమయంలో హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. 47 బంతుల్లోనే 61 పరుగులతో సత్తా చాటాడు. అందులో 9 ఫోర్లు, 2 సిక్స్‌లుఉన్నాయి. పంత్‌తో పాటు, ధ్రువ్ జురెల్ వికెట్ కీపర్‌గా ఎంపికయ్యాడు. యంగ్ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్‌కు కూడా ఈ జట్టులో చోటు దక్కింది. ఇక దులీప్ ట్రోఫీ-2024 తొలి మ్యాచ్‌లో అదరగొట్టిన పేసర్ యశ్ దయాల్ తొలి సారి టీమ్ ఇండియాకు ఎంపికయ్యాడు. ఈ టోర్నీలో తన ప్రదర్శనలో సెలక్టర్ల దృష్టిని ఆకర్షించిన దయాల్ ఈ సిరీస్‌తోనే టెస్టు క్యాప్ అందుకునే ఛాన్స్ ఉంది. మరోవైపు ఆకాశ్ దీప్ కూడా జట్టులో తన స్థానం నిలిపుకున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న దులీప్ ట్రోఫీలో ఆకాశ్ తొలి మ్యాచ్‌లోనే వరుస ఇన్నింగ్స్‌ల్లో (4/60, 5/56) అదిరే ప్రదర్శన చేశాడు. కాగా బంగ్లాదేశ్ పర్యటన షెడ్యూల్ ప్రకారం తొలి టెస్టు చెన్నైలో ఈ నెల 19 నుండి 23 వరకూ, రెండో టెస్టు కాన్పూర్‌లో 27 నుండి అక్టోబరు 1వ తేదీవ వరకూ జరగనుంది. ఇక తొలి టీ20 అక్టోబరు 6న గ్వాలియర్‌లోను, రెండో టీ20 అక్టోబరు 9న ఢిల్లీలోనూ, మూడో టీ20 అక్టోబరు 12వ తేదీన హైదరాబాద్‌లో జరగనుంది. భారత్ జట్టు : రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషబ్ పంత్ ( వికెట్ కీపర్), ధృవ్ జురెల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్, జస్ప్రిత్ బుమ్రా, యశ్ దయాల్.




# ఇంగ్లండ్‌కు షాకిచ్చిన శ్రీలంక

## 8 వికెట్ల తేడాతో ఘన విజయం

**న్యూఢిల్లీ:** టెస్ట్ మ్యాచ్‌లో ఆతిథ్య ఇంగ్లండ్‌కు పర్యాటక శ్రీలంక ఊహించని షాకిచ్చింది. కెన్నింగ్‌స్టన్ ఓవల్ వేదికగా సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో శ్రీలంక 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఫలితంగా మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-2 తేడాతో ముగించింది. ఈ సిరీస్‌లోని తొలి టెస్ట్ మ్యాచ్‌ల్లో ఇంగ్లండ్ గెలిచింది. 219 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన శ్రీలంక పథుమ్ నిసాంక సూపర్ సెంచరీతో 127 పరుగులు, 13 ఫోర్లు, 2 సిక్సర్లతో నాటౌట్‌గా చెలరేగడంతో అద్భుత విజయం సాధించింది. నిసాంక 32 పరుగులు, 3 ఫోర్లతో నాటౌట్‌గా నిలిచిన ఏజెంలో మాథ్యూస్‌తో కలిసి శ్రీలంకు విజయతీరాలకు చేర్చాడు. లంక ఇన్నింగ్స్‌లో దిముల్ కరుణరత్నే 8 పరుగులు, కుసాల్ మెండీస్ 39 పరుగులకు ఔటయ్యారు. ఇంగ్లండ్ బౌలర్లలో క్రిస్ వోక్స్, అట్కిన్సన్ తలో వికెట్ పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 325 పరుగులు చేసింది. ఓలీ పోప్ భారీ శతకంతో 154 పరుగులు చేసి కదం తొక్కాడు. బెన్ డకెట్ 86 పరుగులు చేసి సెంచరీ అవకాశాన్ని చేజార్చుకున్నాడు. అనంతరం శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 263 పరుగులకు ఆలౌట్ అయింది. నిసాంక 64 పరుగులు, ధనంజయ డిసిల్వ 69 పరుగులు, కమిందు మెండీస్ 64 పరులతో అర్ధ సెంచరీలు చేసి రాణించారు. ఆ తర్వాత లంక బౌలర్లు చెలరేగిపోవడంతో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 156 పరుగులకే కుప్పకూలింది. లహీరు కుమార 4 వికెట్లు, విశ్వ పెర్నాండో 3 వికెట్లు, అశిత ఫెర్నాండో 2 వికెట్లు, మిలన్ రత్నాయకే ఒక వికెట్ పడగొట్టారు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్ జెమీ స్మిత్ 67 పరుగులతో ఒక్కడే అర్ధ సెంచరీ చేశాడు. 219 పరుగుల లక్ష్య ఛేదనలో శ్రీలంక 2 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది.

# ఒక్క బంతి పడకుండానే ముగిసిన మ్యాచ్

## వర్షంతో అఫ్ఘాన్, న్యూజిలాండ్ మధ్య తొలి మ్యాచ్ క్లోజ్

**న్యూఢిల్లీ:** అఫ్ఘాన్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ మ్యాచ్ మొదటి రోజే ఆటంకం కలిగింది. భారత్ వేదికగా ఇరు జట్ల మధ్య తొలి మ్యాచ్ వర్షం ప్రభావం కారణంగా ఒక్క బంతి కూడా పడకుముందే ఆట ముగిసిపోయింది. ఫలితంగా మ్యాచ్‌ను ఘనంగా ఆరంభించాలనుకున్న ఇరు జట్లుకు చేదు అనుభవమే మిగిలింది. కాగా తమ దేశంలో మ్యాచ్‌కు అనుకూల పరిస్థితులు లేని నేపథ్యంలో భారత్ వేదికగా కివీస్‌తో పోటీకి అన్ని రకాలుగా అఫ్ఘాన్ సిద్ధమైంది. భారత్‌లోని గ్రేటర్ నోయిడాలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ గ్రౌండ్‌లో సోమవారం ఈ మ్యాచ్ ప్రారంభం కావాల్సి ఉంది. అయితే గత రెండు వారాలుగా నోయిడాలో భారీ వర్షాలు కురుసున్నాయి. దీంతో అవుట్‌ఫీల్డ్ మొత్తం పూర్తిగా తడిచిపోయింది. సోమవారం కాస్త ఎండగానే ఉన్నా అవుట్ ఫీల్డ్ మాత్రం పూర్తిగా ఆరలేదు. ఇలాంటి పరిస్థితుల్లో మ్యాచ్ నిర్వహిస్తే ఫీల్డింగ్ సమయంలో ఆటగాళ్ల జారిపడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో ఆటగాళ్ల భద్రత దృష్ట్యా తొలి రోజు ఆట రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. మంగళవారం నుండి నాలుగు రోజుల పాటు మ్యాచ్‌ను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే అనూహ్య పరిస్థితుల్లో తొలి రోజు ఆట రద్దైన కారణంగా మిగిలిన నాలుగు రోజులు అరగంట ఎక్కువ సేపు ఆటను కొనసాగిస్తామని పేర్కొన్నారు.

## ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో..

# హాకీ ఇండియా రెండో గ్రాండ్ విక్టరీ



**న్యూఢిల్లీ:** ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో పురుషుల హాకీ ఇండియా వరుసగా రెండో విజయం నమోదు చేసింది. సోమవారం జపాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 5-1తో గ్రాండ్ విక్టరీ కొట్టింది. అభిషేక్ 2వ నిముషంలోను, సంజయ్ 17వ నిముషంలో, ఉత్తమ్ సింగ్ 54వ నిముషంలో, సుఖ్‌జిత్ 60వ నిముషంలో గోల్స్ సాధించారు. జపాన్ నుండి కజుమస 41వ నిముషంలో ఒక్కడే ఒక గోల్ చేశాడు. మ్యాచ్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించిన భారత్ భారీ విజయం ఒడు చేసింది. మ్యాచ్‌లో భారత్ తొలి నిముషంలోనే గోల్ చేసి ప్రత్యర్థిపై ఒత్తిడి తెచ్చింది. సుఖ్‌జీత్ 1వ నిముషంలో ఫస్ట్ గోల్ సాధించాడు. తర్వాత రెండో నిముషంలో అభిషేక్ మరో గోల్ చేసి భారత్‌ను 2-0తో ముందంజలో ఉంచాడు. దీంతో జపాన్‌పై ఒత్తిడి మరింత పెరిగింది. ఇక 17వ నిముషం వద్ద పెనాల్టీ కార్నర్‌లో సంజయ్ మరో గోల్ కొట్టడం వల్ల భారత్ ఫస్ట్ హాఫ్‌లో 3-0తో లీడ్‌లోకి వెళ్లింది. ఇక సెకండ్ హాఫ్‌లోనూ అదే ఊపుతో భారత్ మరో రెండు గోల్స్ సాధించి జపాన్‌ను చిత్తుగా ఓడించింది. ఇదే టోర్నమెంట్‌లో భారత్ ఆదివారం చైనాతో జరిగిన తొలి మ్యాచ్‌లో 3-0 తేడాతో భారత్ విజయం సాధించింది. కాగా ఈ నెల 11వ తేదీన మలేషియాతో భారత్ ఢీ తలపడనుంది. ఈ మ్యాచ్‌తో రాబిన్ రౌండ్ ముగుస్తుంది. మొత్తం ఆరు జట్లలో టాప్-4లో ఉన్న టీమ్స్ సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. టోర్నీలో భాగంగా ఈ నెల 16వ తేదీన సెమీస్, 17వ తేదీన ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇక ఈ టోర్నీలో భాగంగా హై ఓల్టేజీ మ్యాచ్ ఈ నెల 14వ తేదీన భారత్‌కు, పాకిస్థాన్‌కు మధ్య జరగనుంది.

# యుఎస్ ఓపెన్ ఛాంపియన్‌గా సిన్నర్



**న్యూఢిల్లీ:** యూఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్ విజేతగా ప్రపంచ నంబర్ వన్, ఇటలీ టెన్నిస్ స్టార్ జానిక్ సిన్నర్ నిలిచాడు. న్యూయార్క్‌లోని ఆర్థర్ ఆషే స్టేడియంలో జరిగిన ఫైనల్ పోరులో అమెరికాకు చెందిన టేలర్ ఫ్రిట్జ్‌పై 6-3, 6-4, 7-5 తేడాతో సిన్నర్ విజయం సాధించాడు. దాదాదాపు రెండు గంటల పాటు సాగిన తుది పోరులో ప్రత్యర్థిని సిన్నర్ చిత్తు చేశాడు. మూడు సెట్లలోనూ పూర్తి ఆధిపత్యం సాధించిన ఈ ఇటాలియన్ స్టార్ తొలి యూఎస్ ఓపెన్ టైటిల్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. 23 ఏళ్ల సిన్నర్‌కు ఈ ఏడాదిలో ఇది రెండవ గ్రాండ్ స్లామ్ టైటిల్ కావడం విశేషం. ఈ ఏడాది ఆరంభంలో ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్‌ను గెలుచుకోగా, తాజాగా ప్రతిష్టాత్మక యూఎస్ ఓపెన్‌ను కూడా సిన్నర్ సొంతం చేసుకున్నాడు. అదే విధంగా యూఎస్ ఓపెన్ ట్రోఫీని సొంతం చేసుకున్న మొట్టమొదటి ఇటాలియన్‌గా సిన్నర్ చరిత్రకెక్కాడు. ఇప్పటి వరకూ ఏ ఇటలీ టెన్నిస్ క్రీడాకారుడు కూడా యూఎస్ ఓపెన్ టైటిల్‌ను గెలువ లేదు. ఇక ఈ ట్రోఫీని టెన్నిస్ దిగ్గజం ఆండ్రీ అగస్సీ చేతుల మీదుగా సిన్నర్ అందుకున్నాడు.

# బంగ్లాదేశ్‌కు అదానీ గ్రూప్ వార్నింగ్

**ముంబై, సెప్టెంబర్ 9:** రాజకీయ అనిశ్చితితో సతమతమవుతోన్న పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో ఇంధన సంక్షోభం నానాటికీ తీవ్రమవుతోంది. ఇంధన కొరతను తీర్చుకునే క్రమంలో అప్పుల భారం తాత్కాలిక ప్రభుత్వం నెత్తిన నిప్పుల కుంపటిగా మారింది. భారత్‌కు చెందిన అదానీ గ్రూప్‌నకు ఆ దేశం దాదాపు 500 మిలియన్ డాలర్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది. దీనిపై తాజాగా ఆ సంస్థ బంగ్లా ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఝార్ఖండ్‌లో అదానీ పవర్‌కు చెందిన గొడ్డా ప్లాంట్ నుంచి మొత్తం విద్యుత్ ఉత్పత్తిని బంగ్లాదేశ్‌కు సరఫరా చేసేందుకు ఒప్పందం జరిగింది. 2017లో అప్పటి ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వం ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ పవర్ డెవలప్‌మెంట్ బోర్డుతో అదానీ గ్రూప్ 25యేళ్లకు అగ్రిమెంట్ చేసుకుంది. ఈ ఒప్పందం కింద ప్లాంట్‌లో ఉత్పత్తి అయ్యే 1496 మెగావాట్ల విద్యుత్‌ను బంగ్లాదేశ్‌కు సరఫరా చేస్తున్నారు. బంగ్లాదేశ్ విద్యుత్ డిమాండ్‌లో ఇది 10శాతానికి సమానం. 2023 జూన్‌లో ఈ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి మొదలవగా, అప్పటి నుంచి బంగ్లాదేశ్‌కు సరఫరా




చేస్తున్నాయి. ఖర్చులు, ఇతరత్రా కారణాలతో ఈ చెల్లింపులను బంగ్లాదేశ్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయింది. ఈ బకాయిలు ఇప్పుడు దాదాపు 500 మిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. దీంతో అదానీగ్రూప్ మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఈ పరిస్థితిని ఇలాగే కొనసాగించ లేమని పేర్కొంది. అయితే ప్రస్తుతానికి సరఫరాను నిలిపివేయడం లేదని స్పష్టం చేసింది. తాజా రాజకీయ పరిస్థితుల కారణంగా బంగ్లాదేశ్ ఆర్థికవ్యవస్థ కుదేలైంది. దీంతో ప్రపంచ బ్యాంకు వంటి ఆర్థిక సంస్థల నుంచి యూనస్ ప్రభుత్వం సాయం కోరుతోంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 9:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, తర్వాత కోలుకున్నాయి. ఐసిఐసిఐ, ఐటిసి, హెచ్‌డిఎఫ్‌సి, హిందుస్థాన్ యూనిలీవర్, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి అధిక వెయిటేజీ కలిగిన స్టాక్స్‌లో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. మరోవైపు అమెరికాలో ఆగస్టు నెలకు సంబందించి జాబ్ డేటా నిరుత్సాహంగా ఉండడం, చైనా వృద్ధిపై ఆందోళనలు ఆసియా మార్కెట్ల నష్టాలకు కారణమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 80,973.75 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఉదయం కాసేపటి వరకు నష్టాల్లో కొనసాగింది. తర్వాత లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 80,895.05-81,653.36 పాయింట్ల మధ్య కదలాడిన సూచి, చివరికి 375.61 పాయింట్ల లాభంతో 81,559.54 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 84.25 పాయిం ట్ల లాభంతో 24,936.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.95గా ఉంది. హిందుస్థాన్ యూనిలీవర్, ఐసిఐసిఐ బ్యాంకు, ఐటిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, టాటా మోటార్స్, పవర్ గ్రిడ్‌కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లోముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 71.74 డాలర్ల వద్ద కొనసాగింది.




# సెబీకి ఏథర్ ఎనర్జీ దరఖాస్తు..



**ముంబై, సెప్టెంబరు 9:** దేశీయంగా మరో ఎలక్ట్రిక్ వాహన సంస్థ పబ్లిక్ ఇష్యూకు రాబోతోంది. హీరో మోటోకార్ప్ మద్దతు కలిగిన ఎలక్ట్రిక్ టూవీలర్ సంస్థ ఏథర్ ఎనర్జీ ఐపిఒకు సిద్ధమైంది. ఈ మేరకు సెబీకి ఐపిఒ పత్రాలను సోమవారం సమర్పించింది. ఐపిఒలో భాగంగా రూ.3,100 కోట్ల విలువైన తాజా షేర్లతో పాటు ప్రమోటర్లు 2.2 ఈక్విటీ షేర్లను విక్రయించనున్నారు. ఆఫర్ ఫర్ సేల్‌లో భాగంగా ప్రమోటర్లయిన తరుణ్ సంజయ్ మెహతా, స్వప్నిల్ బబన్‌లాల్ జైన్ 10 లక్షల ఈక్విటీ షేర్లను విక్రయించనున్నారు. ప్రమోటర్లతో పాటు కలాడియం ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్, నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ 2, 2 స్టేట్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఐఐటిఎం ఇంక్యుబేషన్ సెల్ అండ్ ఐఐటిఎంఎస్ రూరల్ టెక్నాలజీ అండ్ బిజినెస్ ఇంక్యుబేటర్ సంస్థలూ వాటాలను విక్రయిస్తున్నాయి. ఓలా ఎలక్ట్రిక్ ఐపిఒకు వచ్చిన కొన్ని రోజులకే ఏథర్ కూడా ఐపిఒకు సిద్ధమవ్వడం విశేషం. ఇటీవల ఆ సంస్థ రూ.6415 కోట్లు మార్కెట్ నుంచి సమీకరించిన విషయం విదితమే. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను మూలధన వ్యయాలకు, మహారాష్ట్రలో కొత్త తయారీ కేంద్రం ఏర్పాటుకు, ఆర్‌అండ్‌డికి వెచ్చించనున్నారు. యాక్సిస్‌కేపిటల్, జెఎం ఫైనాన్షియల్ బుక్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరించనున్నాయి.

# హ్యుండాయ్ అల్కాజార్ నయా అవతార్..

**ముంబై, సెప్టెంబర్ 9:** కొత్త ఫీచర్లతో సరికొత్తగా అప్‌డేట్ చేసిన 7-సీటర్ ఎస్‌యువి హ్యుండాయ్ అల్కాజార్ నయా అవతార్‌ను హ్యుండాయ్ ఇండియా విడుదల చేసింది. 2024 హ్యుండాయ్ అల్కాజార్ ఫేస్‌లిఫ్ట్ పెట్రోల్ వేరియంట్‌ను రూ.14.99లక్షలు, డీజిల్ వేరియంట్‌ను రూ.15.99 లక్షల ప్రత్యేక ప్రారంభ ధరతో లాంచ్‌చేసింది. హ్యుండాయ్ అల్కాజార్ అమ్మకాలు గత కొనిన నెలలుగా నిస్తేజంగా ఉన్నాయి. ఇప్పుడొచ్చిన అప్‌డేట్‌తోనైనా ఈ ఎస్‌యువి నెలవారీ విక్రయాల సంఖ్య మరింత పెరుగుతుందని భావిస్తున్నారు. ఈ విభాగంలో టాటా సఫారి, మహీంద్రా ఎక్స్‌యువి నెలవారీ విక్రయాల సంఖ్య మరింత పెరుగుతుందని భావిస్తున్నారు. ఈ విభాగంలో టాటా సఫారి, మహీంద్రా ఎక్స్‌యువి700, ఎంజీ హెక్టర్, సిట్రోయెన్ సి3 ఎయిర్‌క్రాస్, కియా కారెన్స్ వంటివి దీనికి పోటీగా ఉన్నాయి. 2024 హ్యుండాయ్ అల్కాజార్ లుక్స్‌పరంగా క్రెటాను సాగదీసినట్లుగా ఉంటుంది. హెచ్-ఆకారంలో కనెక్ట్ చేసిన ఎల్‌ఇడి డిఆర్‌ఎల్‌లు, పెద్ద రేడియేటర్ గ్రిల్, విశాలమైన స్కఫ్ ప్లేట్‌తో బచ్-లుకింగ్ ఫ్రంట్ ఫేస్‌తో కూడిన బోల్డ్-లుకింగ్ డిజైన్ థీమ్ ఇందులో ఇచ్చారు. ఇక వాహనం ఇరువైపులా చేసిన పెద్ద మార్పులు ఏంటంటే, కొత్త 18 అంగుళాల డైమండ్-కట్ అల్లాయ్ వీల్స్, పెద్ద రియల్ క్వార్టర్ విండోస్, బ్లాక్-పెయింటెడ్ క్లాడింగ్, బ్రిడ్జ్-టైప్ రూఫ్ రెయిల్స్. అల్కాజర్ రియర్ ఫేస్ కూడా కొత్త స్పాయిలర్, రీవర్క్ చేసిన బంపర్, స్కిడ్ ప్లేట్ కోసం కొత్త డిజైన్‌తో భారీగా సర్దుబాట్లు చేశారు. సీక్వెన్షియల్ టర్న్ ఇండికేటర్‌లతో కనెక్ట్ చేసిన ఎల్‌ఇఇ టెయిల్‌ల్యాంప్‌లను కూడా దీనికి ఇచ్చారు. కొలతల విషయానికి వస్తే, అల్కాజర్ అవుట్‌గోయింగ్ మోడల్‌తో పోలిస్తే 2024 ఆల్కాజర్ 60 మిమిపొడవు, 10 మిమి వెడల్పు, 35 మిమీపొడవు అధికంగా ఉంటాయి. 2,760 ఎంఎం వీల్‌బేస్‌లో మాత్రం ఎటువంటి మార్పులేదు.



# గాలా ప్రెసిషన్ ఇంజినీరింగ్ లిస్టింగ్ భేష్

**ముంబై, సెప్టెంబర్ 9:** గాలా ప్రెసిషన్ ఇంజినీరింగ్ షేర్లు అస్థిర మార్కెట్లలో కూడా 41.78 శాతం ప్రీమియం ధర రూ.750 వద్ద బిఎస్ఇలో బలమైన ప్రవేశాన్ని నమోదు చేశాయి. ఇదే క్రమంలో ఎన్ఎస్ఇలో స్టాక్ 36.31శాతం ప్రీమియంతో రూ.721.10 రేటు వద్ద లిస్ట్ అయ్యాయి. వాస్తవానికి మెయిన్ కేటగిరీలో వచ్చిన ఐపిఒ ఇష్యూ సమయంలో ఒక్కో షేరును గరిష్టంగా రూ.529 ధరకు విక్రయించిన విషయం విదితమే. అయితే ఐపిఒ మార్కెట్లు ఊహించిన విధంగానే గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది. లిస్టింగ్ ముందు గ్రే మార్కెట్లలో కంపెనీ షేర్లు రూ.2456250 ప్రీమియం పలికాయి. అంటే దాదాపు 50 శాతం లిస్టింగ్ గెయిన్స్ ఊహించబడింది. కంపెనీ తన ఇష్యూను రిటైల్ ఇన్వెస్టర్ల కోసం సెప్టెంబర్ 2 నుంచి సెప్టెంబర్ 4 వరకు అందుబాటులో ఉంచింది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.503-529 వద్ద ఉంచింది. అలాగే లాట్ పరిమాణాన్ని 28 షేర్లుగా ప్రకటించింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి మొత్తం రూ.169.93 కోట్లను విజయవంతంగా సేకరించింది. ఇందులో రూ.135.34 కోట్ల వరకు తాజా ఆఫర్ ఉండగా, మిగిలిన మొత్తాన్ని 6,16,000 ఈక్విటీ షేర్లను కంపెనీ ఆఫర్ ఫర్‌సేల్ రూపంలో ఉంచింది.




# వాణిజ్యం

## బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒకు భారీ స్పందన

**ముంబై, సెప్టెంబర్ 9:** బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ మెగా ఐపిఒకు ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందన లభిస్తోంది. సోమవారం ఉదయం ప్రారంభమైన ఈ ఐపిఒకు భారీ డిమాండ్ కొనసాగింది. ఐపిఒ ప్రారంభమైన నాలుగు గంటల్లోనే సబ్‌స్క్రిప్షన్ దాదాపు పూర్తయింది. రూ.6,560 కోట్లను మార్కెట్ నుంచి సమీకరించాలనే లక్ష్యంతో ఈ ఐపిఒ ప్రారంభమైంది. మధ్యాహ్నం ఎన్ఐఐ కోటా దాదాపు 1.95 రెట్లు ఓవర్‌సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ కోటా కూడా దాదాపు 85శాతం సబ్‌స్క్రైబ్ అయింది. బజాజ్




హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒలో 68 కోట్ల షేర్లను విక్రయానికి ఉంచగా ఇప్పటికీ దాదాపు 59 కోట్లకుపైగా బిడ్లు దాఖలయ్యాయి. ఈ ఐపిఒలో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఒక్కో షేరు ధరను రూ.66-70 శ్రేణి మధ్యలో కంపెనీ నిర్ణయించింది. ఈ ఐపిఒలో భాగంగా ఇన్వెస్టర్లు కనీసం 214 షేర్లతో కూడా ఒక లాట్‌కు బిడ్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ ఐపిఒ సెప్టెంబర్ 11వ తేదీన ముగియబోతోంది. 12వ తేదీన ఇన్వెస్టర్లకు షేర్లను అలాట్ చేస్తారు. 13వ తేదీన డీమాట్ అకౌంట్‌లోకి షేర్లు ట్రాన్స్‌ఫర్ అవుతాయి. 16వ తేదీన స్టాక్ మార్కెట్లలో షేర్లు లిస్టింగ్ జరుగుతుంది. తాజాఐపిఒలో భాగంగా రూ.3,560 కోట్ల విలువైన తాజా షేర్లను జారీ చేశారు. అలాగే మాతృసంస్థ అయిన బజాజ్ ఫైనాన్స్ రూ.3వేల కోట్ల విలువైన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయిస్తోంది. కాగా బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 1731 కోట్ల రూపాయల నికర లాభాన్ని ఆర్జించింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.